ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 59 పేజీలు: 12 వెల: 6.50

అనర్హతవేటుతో పతుల స్థానంలో సతుల పోటీ 9లో

అవరసమైతే 'అగ్నిపథ్'ను మార్చేస్తాం: రాజ్‌నాథ్

## మంచి చేసిన ప్రభుత్వానికి రాఖీ కట్టండి

### నేను మీకోసం 130 సార్లు బటన్ నొక్కా..మీరు రెండు సార్లు నొక్కండి

### పొత్తుల పార్టీలకు గుణపాఠం చెప్పండి

### 175 అసెంబ్లీ, 25 ఎంపి సీట్లు టార్గెట్

### మళ్లీ సిఎంగా ఎమ్మిగనూరు వస్తా: 'మేమంతా సిద్ధం' సభలో సిఎం జగన్



శుక్రవారం ఎమ్మిగనూరులో జరిగిన 'సిద్ధం' సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

**ఎమ్మిగనూరు, మార్చి 29 ప్రభాతవార్త:** మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండి.పేదల సొంతింటి కలను నెరవేర్చాం. మహిళల రక్షణ కోసం దిశ యాప్ తీసుకొచ్చాం. ప్రతి నెలా ఒకటో తేదీన రూ.3వేల పెన్షన్ ఇస్తున్నాం. రూ.3వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపి ఒక్కటే. రూ.2లక్షల70వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం.ఇంత మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండని కోరుతున్నా. చంద్రబాబు హయంలో ఒక్క రూపాయి అయినా వేశారా..?ప్రతి పక్షాలు మోసాలను నమ్ముకున్నాయి. చేసిన మంచిని మాత్రమే మేం నమ్ముకున్నాం అని సీఎం జగన్ ఎమ్మిగనూరు నందు వీవర్స్ కాలనీ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి అధ్యక్షులు సిఎం జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సుయాత్ర మొదలు పెట్టారు. ఈరోజు ఒక మహా సముద్రంలా కనిపిస్తుంది అంటూ ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తన ఒక్కడిపై యుద్ధానికి ప్రతిపక్షాలన్నీ కలసి కట్టుగా వస్తున్నాయని పేర్కొన్నారు. మీ బిడ్డను ఆశీర్వదించడం కోసం మీరంతా రావడం పూర్వజన్మసుకృతం..అవ్వాతాతలందరికి శిరస్సువంచి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అదేవిధంగా మే 13న కురుక్షేత్ర యుద్ధం జరగబోతుంది. పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం జరగబోతుంది. ఈ పొత్తులను, జిత్తులను, మోసాలను, కుట్రలను వీటన్నింటిని ఎదుర్కొంటూ పేదల భవిష్యత్‌కు అండగా నిలిచేందుకు నేను సిద్ధం..మీరు సిద్ధమా..? జెండాలు జతకట్టిన వారిని ఓడించేందుకు నేను సిద్ధం..మీరు సిద్ధమా..? పెత్తందార్లను ఓడించేందుకు నేను సిద్ధం..మీరంతా సిద్ధమా..? సిద్ధమైతే అందరూ చేతులు ఎత్తి సమాధానం చెప్పాలని జగన్ చెప్పడంతో కార్యకర్తలు పెద్దఎత్తున చేతులు ఎత్తి మేము కూడ సిద్ధమే అంటూ నినాదాలు చేశారు. 58నెలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మనం చేసిన మంచి కొనసాగాలని ప్రతి గుండె కోరుకుంటోంది. పేదలంతా ఒక వైపు, పెత్తం దారులు మరో వైపు. పేదల వ్యతిరేకులకు ఓడించండి..మీ బిడ్డను గెలిపించండి అంటూ సిఎం జగన్ పిలుపునిచ్చారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. కార్పొరేషన్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాం. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియాన్ని తీసుకొచ్చాం. అమ్మఒడి, విద్యాదీవెన ద్వారా పిల్లలను ప్రోత్సహిస్తున్నాం.పిల్లల చదువు గురించి గతంలో ఏపాలకులు >>2

## టిడిపిది విజన్.. వైఎస్సార్సీది పాయిజన్


శుక్రవారం బనగానపల్లె 'ప్రజాగళం' సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

**బనగానపల్లె ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీది భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విజన్ అయితే వైఎస్సార్సీది మాత్రం పాయిజన్ అని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలో ప్రజాగళం పేరుతో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నారా చంద్రబాబు నాయుడు పాల్గొని మాట్లాడారు. ముందుగా నారా చంద్రబాబు నాయుడు బనగానపల్లె పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో గల కాట్రెడ్డి లేఔట్ నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకోగానే బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుల మల్లెల రాజశేఖర్ గౌడ్ తదితర టిడిపి ముఖ్యనాయకులు చంద్రబాబు నాయు డుకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక పెట్రోల్ కూడలికి చేరుకుని టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు అమరావతిని రాజధానిగా అంగీకరించిన సైకో జగన్ అధికారంలోకి వచ్చాక మూడురాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని విమర్శించారు.అలాగే కర్నూలు ను న్యాయ రాజధానిగా చేస్తానని చెప్పి చేశాడని ఆయన ప్రశ్నించారు. అలాగే ప్రజలపై జే ట్యాక్స్ పేరుతో వారి జేబులను కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా జే బ్రాండ్స్ పేరుతో కల్తీమద్యాన్ని అందించివారి ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అయితే నాడు దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేందుకు టిడిపిని స్థాపించడం జరిగిందన్నారు. పేదవారి జానెడు పొట్ట నింపేందుకు కిలో బియ్యం రూ.2లకు అందించిన ఘనత టిడిపికి దక్కుతుందన్నారు. పేద లకు సంక్షేమం, అభివృద్ధిని మొట్టమొదటిసారిగా పరిచయం చేసిందే టిడిపినేనని >>2


కర్నూలును న్యాయ రాజధాని చేశావా జగన్?

మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడిన సిఎం

జే టాక్స్ పేరుతో ప్రజల జేబులు కొల్లగొట్టారు

అధికారంలోకి వస్తే బనగానపల్లె పేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలం ఇస్తా

'ప్రజాగళం' బహిరంగసభలో విపక్షనేత చంద్రబాబు



## అగ్నిగుండంలా రాష్ట్రం

### భారీగా పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో అగ్ని గుండంగా మారింది.రాష్ట్రంలో శుక్రవారం వివిధప్రాంతాల్లో సగటు పగటి ఉష్ణోగ్రతలు సగటున 44డిగ్రీలు నమోదయ్యాయి. అనంతపురం,కడప,కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్న పరిస్థితి ఉంది. విజయవాడ, ఏలూరు, ఒంగోలు,రాజమండ్రి ప్రాంతంలోను 43 నుంచి 44 డిగ్రీలవరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి, మార్చినెల్లోనే ఇంతగా ఎండలు ఉండటంతో ప్రజలు బెంబేలు ఎత్తున్నారు.ఎండలకు తోడు విపరీతమై స్థాయిలో వడగాలులు ఇబ్బంది పెడుతున్నాయి. ఎండల తీవ్రత అధికంగా ఉంది. శుక్రవారం కడప జిల్లాలోని 13, నంద్యాల జిల్లాలో 9, కర్నూలు జిల్లాల్లో రెండు, పార్వతీపురం >>2

## నేటి నుంచి పవన్ 'వారాహి' యాత్ర



### పిఠాపురం నుంచే ప్రారంభం

### 21 అసెంబ్లీ, రెండు ఎంపి సీట్లలో పోటీ

### ఇంకా ప్రకటించవలసి ఉన్న కొందరు అభ్యర్థులు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికల పర్యటనకు సన్నద్ధమవుతున్నారు.ఇందుకు అనుగుణంగా ఆయన "వారాహి విజయబేరి"యాత్రను ప్రారంభిస్తునారు.ఈ యాత్ర ద్వారా ఆయన ఈ నెల30నుంచి ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటున్నారు.ఆయన పోటీ చేస్తున్న శాసనసభా నియోజకవర్గం పిఠాపురం సిగ్మెంట్ పరిధి నుంచే పవన్ తనవారాహి విజయబేరి ప్రచార కార్యక్రమానికి నాంది పలుకుతారు. చేబ్రోలు రామాలయం సెంటర్‌లో సాయంత్రం 4గంటలకు ఆయన తొలి సభను నిర్వహిస్తారు.సభానంతరం ఆయన ప్రచార యాత్ర కొనసాగుతుంది.పిఠాపురంలో తాము ఘన విజయం సాధిస్తామని పవన్ ఇప్పటికే దీమా వ్యక్తంచేసారు.ఈ నియోజకవర్గం నుంచి లక్ష ఓట్ల మేజార్టీతో గెలుస్తానని ఆయన ప్రకటించారు.టిక్కెట్లు దక్కని టీడీపీ అసమ్మతినేత వర్మతోను ఆయన చర్చలు సాగించారు.ఆయనను తనకు అనుకూలరీతి వ్యవహరిస్తారని పవన్ ప్రకటించారు.పిఠాపురంలో వైకాంగ్రెస్ అభ్యర్ధి పత్తా లేకుండా పోతారని ఆయన మాట్లాడారు.పవన్ ప్రచార కార్యక్రమాల్లో భద్రతా వ్యవహారాల సమన్వయకర్తలుగా అందె నరేన్, మిథిల్‌జైన్‌లను నియమించినట్లు జనసేన రాష్ట్ర కార్యాలయం వెల్లడించింది. జనసేన ఈ ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాల్లోను,రెండు ఎంపీ స్థానాల్లోను పోటీ చేస్తోంది.ఆ పార్టీ కాకినాడ పార్లమెంట్ అభ్యర్ధిగా ఉదయ్‌ను ప్రకటించింది.మచిలీపట్టణంకు వల్లభనేని బాలశౌరిని ప్రకటించిందిగాని, ఇంకా దృవీకరించలేదు.అవనిగడ్డ, పాలకొండ,విశాఖ దక్షణస్థానాలకు అభ్యర్థులను జనసేన ఖరారు చేయాల్సింది.ఈ సాయంత్రానికి ఈ మూడు స్థానాల అభ్యర్ధులను ఖరారు చేసే అవకాశం ఉంది.లేని పక్షంలో శనివారం వెల్లడి చేస్తారు.మచిలీ పట్టణం పార్లమెంటు నియోజకవర్గం నుంచి తన అన్న నాగేంద్రబాబు(నాగబాబు)ను పోటీ నిలపాలనే ఆలోచనలో పవన్ ఉన్నారంటున్నారు.అదే గనుక జరిగితే ఈ సీటును ఆశిస్తున్న వల్లభనేని శౌరిని అవనిగడ్డ నుంచి పోటీకి నిలపాలని పవన్ ఆలోచన చేస్తున్నారంటున్నారు,ఆ దిశలో పవన్ కల్యాణ్ వల్లభనేని శౌరిని పిలిపించి మాట్లాడినట్లు చెబుతున్నారు.వల్లభనేని పవన్ అభిప్రాయాన్ని మౌనంగా వెనక్కి వెళ్ళిపోయినట్లు సమాచారం.విజయవాడ పశ్చిమను ఆశించిన పవన్ నమ్మినబంటు పోతిన మహేష్‌కు ఆ సీటు దక్కలేదు, పొత్తులో భాగంగా బిజెపి అభ్యర్ధిగా యలమంచిలి సత్యనారాయణ(సుజ న చౌదరి) పోటీ చేస్తున్నారు.ఆయన ఇటీవలే పవన్‌తో మాట్లాడి వెళ్ళారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేసారు.పార్టీ మార్గదర్శకాలను దాటి ఎవ్వరైనా పొత్తులపై మాట్లాడినా అభ్యర్ది ఎంపికలను ప్రశ్నించినా తీవ్రస్థాయిలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పార్టీలో ఎందరు అభ్యర్దిత్వం ఆశపడినవారు భంగపడ్డారని,వారు మౌనంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పార్టీ దశదిశాను నిర్దేశించే వారు పార్టీకి ఎందుకన్నట్లు ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు.పవన్ ఎన్నికల ప్రచారం ప్రారంభంలో ఇప్పటికి లభించిన సమాచారాన్ని అనుసరించి పార్టీ రాజకీయాల వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ పాల్గొంటారు.అనంతర క్రమంలో నాదెండ్ల తాను పోటీ చేస్తున్న తెనాలి సిగ్మెంట్‌ను కేంద్రీకరిస్తారు.

## 9 అసెంబ్లీ, 4 లోక్‌సభ సీట్లకు టిడిపి అభ్యర్థులు వీరే

### భీమిలి: గంటా, చీపురుపల్లి: కళా వెంకట్రావు, కదిరి: కందికుంట ప్రసాద్

### ఒంగోలు ఎంపి: మాగుంట, కడప ఎంపి: భూపేష్‌రెడ్డి


కళా వెంకట్రావు, గంటా శ్రీనివాస్, మాగుంట, భూపేష్‌రెడ్డి

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో రాజకీయ వాతావరణం రోజురోజుకీ వేడెక్కుతోంది. ఇప్పటికే టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి 'కూటమి' తమ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలబెట్టాయి. అదేవిధంగా అధికార వైసిపి కూడ తమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించిన విషయం విదితమ. ఇదిలాఉండగా, 'కూటమి'లోని టిడిపికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలులోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు గానూ అభ్యర్థుల జాబితాను శుక్రవారం పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఈమేరకు 9 అసెంబ్లీ,4 పార్లమెంట్ స్థానాల అభ్యర్థులను వెల్లడించింది. చివరి వరకు సందిగ్ధంగా మారిన చీపురుపల్లి, భీమిలి సహా మిగిలిన స్థానాలకు అభ్యర్థులను టిడిపి ఖరారు చేసింది. ఆసక్తిగా మారిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పేరును చీపురుపల్లికి పరిశీలించిన్పటికీ చివరకు భీమిలి టిక్కెట్ కేటాయించారు. అదేవిధంగా ప్రతిష్టాత్మకంగా మారిన కదిరి అసెంబ్లీ స్థానానికి తొలుత కందికుంట యశోద పేరు ప్రకటించినప్పటికీ చివరకు ఆస్థానం నుంచి ఆమె భర్త, మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్‌ను బరిలోకి దించారు. ఇక టిడిపి సీనియర్ మంత్రి కళా వెంకట్రావును చీపురుపల్లి అభ్యర్థిగా, కలిశెట్టి అప్పలపాయుడును విజయనగరం లోక్‌సభ అభ్యర్థిగా టిడిపి ప్రకటించింది. **అధిష్ఠానం శుక్రవారం విడుదల చేసిన అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థుల జాబితా ఇలా ఉంది అసెంబ్లీ స్థానాలు:** చీపురుపల్లి-కళా వెంకట్రావు, భీమిలి-గంటా శ్రీనివాసరావు, పాడేరు- >>2

## టిడిపి టిక్కెట్ల ప్రకటనతో భగ్గుమన్న 'అనంత'

### జిల్లా పార్టీ కార్యాలయం ధ్వంసం

### పార్టీ కేడర్ మొత్తం రాజీనామా


శుక్రవారం టిడిపి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

**అనంతపురం అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల తుది జాబితా ప్రకటనతో అనంతపురం ఒక్కసారి భగ్గు మన్నది. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కేటాయించనందుకు నిరసనగా శుక్రవారం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకుని పార్టీ కార్యాలయం ధ్వంసం చేసి కాల్చివేశారు. అనంతపురం అర్బన్ టికెట్ దగ్గుపాటి ప్రసాద్‌కు కేటాయిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రకటించగానే పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అనం తపురంజిల్లా పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు నివాసానికి చేరుకుని అక్కడ నిరసనలు తెలియ జేశారు. అక్కడ స్కూటర్ ధ్వంసం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కాలవ >>2


శుక్రవారం జనసేన కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్

## జగన్ పాలనలో అవినీతిపై 8లక్షలు పైగా ఫిర్యాదులు

అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై 4.39లక్షల ఫిర్యాదులు

తమ పాలనలో అవినీతి లేదని సిఎం అనడం హాస్యాస్పదం

మీడియాతో జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపి పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు, అద్భుతమైన పాలన అందించాం సంక్షేమ పథకాలు అములు చేస్తున్నా.. ఇందుకోసం బటన్‌నొక్కానని సిఎం జగన్‌రెడ్డి చెప్పటం అవాస్తవమని,సత్య దూరమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు.. తన పాలనలో అవినీతి లేదని సిఎం సెల్ఫ్ సర్టిఫికెట్ ఇచ్చుకోవటం హాస్యాస్పదమని నాదెండ్ల ఎద్దేవా చేశారు. శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి పాలనలో సామాన్యుడు ఎలా నలిగిపోయాడో.. అవినీతి ఎంతలా తాండవం చేసిందో చిన్నపిల్లాడిని అడిగినా చెబుతాడని అన్నారు. ఈసిఎం 14400 అనే నెంబర్‌కు ఫోన్‌చేసి అవినీతిపై ఫిర్యాదు చేయండి అని చెప్పారని,, ఆ నెంబర్‌కు వచ్చిన ఫిర్యాదులూ గత నాలుగేళ్లలో 8,03,612ఉన్నాయని, ఇందులో మంత్రులు, వారి పేషీలపై 2,16,803ఫిర్యాదలు వచ్చిన మాట వాస్తవం అని అన్నారు. అలాగే అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై 4,39,679 ఫిర్యాదులు వెళ్లాయని అన్నారు. వీటిపై సిఎం ఏమి సమాధానం చెబుతారని నాదెండ్ల ప్రశ్నించారు. ఆయన, ఆయన కేబినేట్ మంత్రులు, శాసనసభ్యుల అవినీతిపై కథనాలు వచ్చిన మాట వాస్తవంకాదా? అని ప్రశ్నించారు. వైసిపి పాలనలో అవినీతికి తావు లేదని,ఇప్పటివరకు ఇలాంటి పాలన రాష్ట్రంలో ఎవరూ చేయలేదని, వైసిపి నేతలు, >>2

## నేడు అనంతలో జగన్ బస్సు యాత్ర

**అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో:** ఎన్నికల కురుక్షేత్రంలో భాగంగా వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర శనివారం అనంతపురం జిల్లాలో చేపట్టనున్నారు. బస్సు యాత్ర విజయవంతానికి ఆయా నియోకవర్గాల వైసీపీ నేతలు భారీ సన్నాహాలు చేస్తున్నారు. గుంతకల్లు, శింగనమల, అనంతపురం అర్బన్, రాప్తాడు నియోజకవర్గాల మీదుగా బస్సు యాత్ర కొనసాగనుంది. శనివారం రోజు ఎక్కడా జిల్లాలో సభలు పెట్టడం లేదని రోడ్ షోలు మాత్రమే కొనసాగుతాయని సమాచారం. ఈస్టర్‌పండుగను పురస్కరించుకుని ఆదివారం బస్సు యాత్రకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బ్రేక్ ఇవ్వనున్నారని, సోమవారం యదావిధిగా శ్రీ సత్యసాయి జిల్లాలో కొనసాగుతుందని వైసీపీ వర్గాల ద్వారా అందిన సమాచారం. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర శనివారం కర్నూలు జిల్లాలో పర్యటన ముగించుకుని అనంతపురం జిల్లా సరిహద్దులో గుత్తి ప్రాంతానికి 4గంటల సమయంలో చేరుకుంటారు. గుత్తి, పామిడి, కల్లూరు, తపోవనం, మండల కేంద్రమైన రాప్తాడుల్లో రోడ్‌షోలు నిర్వహిస్తూ ఎస్కే యూనివర్సిటీ సమీపంలోని క్రిష్ణమరెడ్డిపల్లెకు శనివారం రాత్రి చేరుకుంటారని సమాచారం. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకుని బస్సు సయాత్రకు బ్రేక్‌వేసి సోమవారం క్రిష్ణమరెడ్డిపల్లి నుంచి బత్తలపల్లి, ముదిగుబ్బ, కదిరి >>2

30-3pg2exHMNWJQE.qxd:30-3pg2exHMNWJQE.qxd 01/01/01 7:34 AM Page 1





శుక్రవారం బనగానపల్లెలో జరిగిన 'ప్రజాగళం' కార్యక్రమానికి హాజరైన అశేష జనవాహిని

## టిడిపిది విజన్..వైఎస్సార్సీది పాయిజన్

>> ఆయన గుర్తు చేశారు. అదే విధంగా మన రాష్ట్రంలో సంపదను సృష్టించి ఆ సంపదను పేదలకు పంచడమే ధ్యేయంగా టిడిపి పనిచేస్తుందన్నారు. అలాగే విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకువచ్చింది టిడిపినేనన్నారు. నదులు అనుసంధానం చేయాలని బాధ్యత టిడిపి తీసుకుందన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టును 72శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకురావాలన్నదే తన సంకల్పమన్నారు. మన రాష్ట్రానికి పెట్టుబడులు పెద్దఎత్తున రావాలని ముందుకు వెళ్లడం జరిగిందన్నారు. మూడు రాజధానులు చేశామని సైకో జగన్ చెప్పుకుంటున్నారన్నారు. కర్నూలు న్యాయరాజధాని అయిందని అని సూటిగా ప్రశ్నించారు. అదే విధంగా కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలకు కియా పరిశ్రమను తీసుకువచ్చి వేలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించింది టిడిపినేనన్నారు. ఈ సైకోపాలో నాయకులకు మాత్రం మూడు రాజధానులని చెప్పుకుంటూ మన రా ష్ట్రానికి రాజధానే లేకుండా చేశారని ఆయన ధ్వజమెత్తారు. ప్రపంచంలోనే తెలుగు జాతివారికి గుర్తింపు తీసుకురావాలన్నదే నా కోరిక అని తెలియజేశారు. సైకో జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని, జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసమే ప్రజాగళం పేరుతో మీ ముందుకు వచ్చా న్నన్నారు. కావున ప్రజలు చైతన్యవంతులై చిత్తు చిత్తుగా ఓడించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. మన రా ష్ట్రంలో అనేక చోట్ల తాగు నీరు, సాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఈ అసమర్ధ వైకాపా ప్రభుత్వం మాత్రం నీరు ఇవ్వడంలో తీవ్రంగా విఫలమైందని ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓట్లు అడిగేందుకు వస్తున్నారని ఆయన అన్నారు. జగన్ మొన్నటి వరకు పరదాలచాటున తిరిగి నేడు మేమంతా సిద్ధమంటూ బస్సు యా త్ర చేపడుతున్నారని ఎంతైనా ప్రజల్లో తిరిగే వారి సమస్యలు ఈ సైకో జగన్ అడిగి తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని చిన్నాన్నను చంపి చెల్లిని జైలుకు పంపాలని ఆలోచిస్తున్నారని దోషులను మాత్రం పక్కనే పెట్టుకుని తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా చిన్నాన్నను హత్య చేసిన వారికే సీటు ఇవ్వడం చాలా దారుణమన్నారు. గత 2019 ఎన్నికల్లో సానుభూతి కోసం కోడి కత్తి డ్రామా ఆడారని ఇప్పుడు కంటైనర్లలో అవినీతి డబ్బులు పంచేందుకు తాడేపల్లె ప్యాలెస్ నుంచి పోతున్నాయని ఆయన ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వస్తే తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి ఆడబిడ్డకు ఆడబిడ్డ నిధి ద్వారా ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు రూ.1500లు, అలాగే అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ.20వేలు అందించి ఆదుకుంటామన్నారు. టీడీపీ అధికారం చేపట్టిన 60 రోజుల్లో మెగా డీఎస్సీ విడుదల చేస్తామని అలాగే నిరుద్యోగ యువత కోసం నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇవ్వడమే కాకుండా స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా వారికి ఉపాధి చూపిస్తామన్నారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తామన్నారు. అలాగే మహిళలకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలియజేశారు. అలాగే వృద్ధాప్య పింఛన్‌ను నెలకు రూ.4వేలు ప్రతి నెల ఒటవ తేదిన మీ ఇంటి వద్దకు అందేలా చూస్తామన్నారు. అదే విధంగా బిసిలకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడం జరగుతుందన్నారు. 50 సంవత్సరాలు దాటిని బిసిలకు పింఛన్ మంజూరు చేస్తామని ఆయన తెలియజేశారు. ఇప్పుడున్న వాలంటీర్లను ఎవరిని తొలగించమని కాని ప్రజాస్వామ్యయుతంగా పనిచేయాలని వారికి ఇప్పుడు ఇస్తున్న రూ.5వేలు కాకుండా జీతాలు పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 8లక్షలు పైగా ఫిర్యాదులు

>> సలహాదారులు పదేపదే చెబుతున్నారని, ప్రతిపక్ష పార్టీగా జనసేన కొన్ని ప్రభుత్వ శాఖల్లో జరిగిన అవినీతిని ఆధారాలతోసహా బయటపెట్టా మన్నారు. విద్యాశాఖలో జరిగిన అవినీతి, పాల వెల్లువలో అవినీతి, ఆర్థిక శాఖలో దారిమళ్లిన రూ.91 వేల కోట్లు గురించి, జగనన్న కాలనీల పేరుతో కొన్ని స్థలాల్లో జరిగిన అవినీతి గురించి గణాంకాలతో సహా ప్రజల ముందు పెట్టామని అన్నారు. ప్రభుత్వం తన పని తీరు మార్చు కుంటుంది.. సిఎం ఆలోచన విధానంలో మార్పు వస్తుంది..అంతిమంగా ప్రజలకు మేలు జరు గుతుందని మా ప్రయత్నం మేం చేస్తే.. ప్రభు త్వం మాత్రం పనితీరు మార్చుకోకుండా మాపై దాడులు, వ్యక్తిగత విమర్శలకు మాత్రమే పరిమితమైందని నాదెండ్ల అన్నారు.

**లక్షల్లో ఫిర్యాదులు వస్తే ఏంచర్యలు తీసుకున్నారు?**

ప్రభుత్వ శాఖల్లో ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం..ఏ ప్రభుత్వం అధి కారి అయినా లంచాలు పేరుతో ప్రజలను ఇబ్బం దిపెడితే 14400 ఫోన్ నెంబరుకు ఫిర్యాదు చేయండి.. తక్షణమే దానిపై చర్యలు తీసుకుం టామని సిఎం స్వయంగా చెప్పారు. ఈ నాలుగేళ్లలో14400 ఫోన్ నెంబర్‌కు 8,03,612 ఫిర్యాదులు వచ్చాయ న్నారు. తమ ప్రభుత్వం రూపాయి కూడా అవినీతి జరగలేదని చెబుతున్న ఈ సిఎం ఇన్ని లక్షల ఫిర్యాదులు వెల్లువెత్తితే తీసుకున్న చర్యలు శూన్యం అని అన్నారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రతి ఏడాది మీడియాలో ఈ ఏడాది ఇన్ని ఫిర్యాదులు వచ్చాయి.. ఇంతమందిని సస్పెండ్ చేశాం.. ఫలానా చర్యలు తీసుకు న్నాం.. అని వెల్లడిస్తారని..అయితే ఈ ఐదేళ్లలో ఏసిబి అధికారులు ప్రెస్‌మీట్ పెట్టిన పాపాన పోలేదన్నారు. తహశీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చిన్నచిన్న అధికారి అవినీతిపై చర్యలు తీసుకునే ఏసిబి అధికారులు, మం త్రులు, శాసనసభ్యులపై వచ్చిన ఫిర్యాదులపై ఎందుకుచర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఎవరి ఒత్తిడి మేరకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు వివరించాలని అన్నారు. అధికారుల రివ్యూ మీ టింగ్‌లో ఎసిబి డిజి ఎవరు? అని సిఎం అడిగా రంటే.. పరిపాలనపై ఆయనకు ఎంత శ్రద్ధ ఉందో అర్థంచేసుకోవచ్చని నాదెండ్ల వ్యాఖ్యా నించారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో అవినీతి తాండవం చేస్తోందని, మండల కోట్ల రూపా యలుచేతులు మారుతున్నాయని అన్నారు. టీచర్ల బదిలీల్లో వందల కోట్లు అవినీతి జరిగిం దన్నారు. ఒక మంత్రి అయితే ఒక సీనియర్ ఐఎఎస్ అధికారికి రూ.100 కోట్ల ఆఫర్ ఇచ్చా రని, తాను చెప్పింది చేయాలని ఒత్తిడి తెచ్చా రన్నారు. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తన సొంతూరుకు బదిలీ చేయాలని అడిగితే మంత్రి రూ.10 లక్షలు తీసుకున్నారని విమర్శించారు. ఇంకో ఇంజనీర్ రూ.15లక్షలు ఇవ్వటంతో ఆయన్ని బదిలీ చేసి, రూ.10లక్షలు ఇచ్చిన అధికారికి మెండిచేయి చూపించారన్నారు. పోలీసు శాఖకు బాస్‌గా ఉన్న డిజిపి ఎసిబిడిజీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఇన్ని లక్షల ఫిర్యాదులు వస్తే ఎందుకు చర్యలు తీసుకోవటం లేదో ఎవరి ఒత్తిడి మేరకు ఫిర్యాదులు బయటకు రాకుండా తొక్కిపెట్టారో ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అలహాబాద్ ఒక నివేదిక ఇస్తే దాన్ని కూడా తొక్కిపెట్టారని, వారి సూచనలు అమలు చేయటం సాధ్యం కాదని బుట్టలో పడేశారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్, ప్రధానకార్య దర్శులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, చిలకం మధుసూదన్‌రెడ్డి, పార్టీ నాయ కులు గాదె వెంకటేశ్వరరావు, చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, చిల్లపల్లి శ్రీనివాస్, అక్కల రామ్మోహన్‌రావు, డాక్టర్ పాకనాటి గౌతమ్‌రాజ్, వేగుళ్ల లీలాకృష్ణ, మండలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనంతలో జగన్ బస్సు యాత్ర

>> లలో రోడ్‌షోలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బత్తలపల్లిలో ప్రజలతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొంటారని, కదిరిలో ముస్లిం మైనార్టీలు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విం దులో పాల్గొంటారని సమాచారం. ఇందులో భాగంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రను విజ యవంతం చేయడానికి గుంతకల్లు వైసీపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, శింగనమల వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, అనంతపురం అర్బన్ వైసీపీ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తిప్రకాష్‌రెడ్డిలు వారివారి నియో జకవర్గాల్లో బస్సు యాత్రలు విజయవంతానికి సన్నాహాలు చేస్తున్నారు.

### బీహార్‌లో కుదిరిన సీట్ల ఒప్పందం.. ఆర్జేడీకి 26,కాంగ్రెస్‌కు 9

**పాట్నా,మార్చి 29:**బీహార్‌లో ప్రతిపక్షాల 'ఇండియ్గా బ్లాక్ మధ్య లోక్‌సభ ఎన్నికల పోటీకి సంబంధించి సీట్ల పంపిణీ ఒప్పందం కుదిరింది.మొత్తం 40 సీట్లకుగాను పూర్ణియా, సాహిబ్ సహా 26 స్థానాల్లో పోటీ చేస్తామని ఆర్జేడీ ప్రకటించింది. కిషన్ గంజ్,పాట్నా సాహిబ్ సహా తొమ్మిది స్థానాలు కాంగ్రెస్‌కు కేటాయించింది.వామపక్షాలు ఐదు స్థానాల్లో పోటీ చేయనున్నారు. అయితే ఆర్జేడీ ఏకపక్షంగా సీట్లు కేటాయించడంపై కాంగ్రెస్ పార్టీ అసంతృప్తి వ్యక్తం చేసింది. కతిహార్, పూర్ణియా సీట్లు తమకు కాలని ఆ పార్టీ డిమాండ్ చేస్తున్నది.కాగా,పర్నాలో కాంగ్రెస్ నాయకుడు ముకుల్ వాస్నిక్ నివాసంలో జరిగిన 'ఇండియ్గా బ్లాక్ మీటింగ్‌కు ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ హాజరయ్యారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:29/03/24

| DAY - SINGAM SERIES Dr No:232 | DAY - KUIL SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.100000/- 945781 | 1st Prize Rs.100000/- 432753 |
| 2nd Prize Rs.7000/- 88440 | 2nd Prize Rs.7000/- 14558 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25942 41878 42046 57759 59259 | 01367 11664 14803 23255 39985 |
| 67441 68605 69006 81121 94221 | 45511 49079 57285 91711 98547 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1004 4153 5029 7144 7898 7971 8128 | 0501 1710 2808 2977 4976 5844 5959 |
| 8842 9371 9635 | 6252 7242 8931 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0801 1664 2851 3338 5945 8581 8877 | 0241 3601 4161 5220 6240 6754 6794 |
| 9015 9160 9366 | 6796 9363 9370 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 1361 2899 4232 5921 7406 9044 | 0083 1120 2482 4374 5908 7364 8552 |
| 0294 1373 2978 4374 5931 7568 9143 | 0161 1238 2840 4438 5960 7392 8807 |
| 0373 1379 3160 4445 5978 7640 9269 | 0262 1530 2874 4568 6000 7511 8904 |
| 0379 1382 3188 4703 6191 7755 9353 | 0273 1541 2884 4655 6159 7609 8908 |
| 0436 1399 3192 4971 6204 7762 9422 | 0366 1574 3252 4682 6162 7629 8973 |
| 0517 1408 3395 5031 6318 7881 9432 | 0676 1594 3373 4687 6184 7701 8996 |
| 0600 2179 3410 5271 6443 8280 9479 | 0745 1939 3375 4861 6296 7757 9252 |
| 0714 2292 3580 5315 6644 8326 9552 | 0822 1964 3475 4881 6448 7878 9524 |
| 0792 2347 3647 5344 6902 8389 9724 | 0850 1996 3586 4937 6535 7947 9596 |
| 0866 2440 3764 5369 7000 8437 9883 | 0941 2048 3614 5125 6613 8009 9968 |
| 0904 2477 3897 5409 7037 8470 | 0959 2064 3757 5149 6863 8134 |
| 0944 2645 3974 5647 7048 8493 | 0972 2222 4059 5255 7145 8224 |
| 0962 2710 4054 5657 7057 8631 | 1009 2359 4075 5433 7166 8263 |
| 1193 2764 4139 5661 7080 8925 | 1023 2387 4128 5519 7222 8354 |
| 1206 2787 4171 5852 7132 8953 | 1025 2431 4307 5650 7353 8364 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:29/03/24

| DAY - ROSA SERIES Dr No:232 | DAY - DEAR SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.100000/- 996284 | 1st Prize Rs.100000/- 257355 |
| 2nd Prize Rs.7000/- 27103 | 2nd Prize Rs.7000/- 41179 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18794 20838 21218 34998 36922 | 13206 33491 41953 48390 74637 |
| 50324 55805 60179 86805 88321 | 88039 88608 89769 90571 91034 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0468 1323 1346 7937 8679 8876 9482 | 0892 0983 2056 2362 2385 5197 5207 |
| 9559 9840 9908 | 6635 7398 7748 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0611 0677 0764 4256 5092 5378 5668 | 1775 2401 2567 2835 5825 6142 6332 |
| 6733 8234 8989 | 9065 9190 9301 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1559 2804 4002 5430 6731 8883 | 0090 2350 3946 5284 6688 7845 9316 |
| 0186 1683 2813 4065 5436 7141 8906 | 0193 2358 4083 5613 6729 7883 9385 |
| 0206 1771 2954 4125 5474 7295 8920 | 0201 2384 4084 5639 6761 7940 9397 |
| 0270 1803 2988 4375 5491 7569 9005 | 0226 2397 4131 5660 6786 8002 9433 |
| 0344 1837 3043 4561 5623 7735 9450 | 0342 2416 4162 5667 6841 8012 9444 |
| 0459 1868 3080 4570 5708 7740 9477 | 0450 2654 4179 5685 6875 8262 9504 |
| 0546 2066 3158 5003 5835 8198 9515 | 0538 2687 4309 5739 6884 8370 9683 |
| 0749 2162 3384 5017 6190 8266 9648 | 0952 2691 4461 5863 6958 8483 9717 |
| 0773 2168 3509 5056 6298 8384 9822 | 1013 2906 4475 6104 6993 8777 9750 |
| 0849 2309 3513 5182 6461 8577 9860 | 1450 2988 4638 6124 7031 8812 9820 |
| 1009 2315 3527 5195 6506 8580 | 1549 3288 4720 6314 7162 9007 |
| 1288 2357 3547 5221 6523 8723 | 1575 3428 4778 6356 7227 9061 |
| 1292 2382 3576 5241 6529 8728 | 1903 3446 4834 6492 7314 9192 |
| 1473 2607 3934 5254 6604 8778 | 1975 3450 4939 6596 7401 9250 |
| 1508 2657 3984 5409 6727 8803 | 2156 3915 5112 6687 7806 9287 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:29/03/24

| DAY - THANGAM SERIES Dr No:232 | DAY - VAIRAM SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.100000/- 162922 | 1st Prize Rs.50000/- 725653 |
| 2nd Prize Rs.7000/- 88852 | 2nd Prize Rs.7000/- 93318 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03933 28001 28492 35866 44207 | 20194 23943 46637 53729 60262 |
| 62516 76648 80343 95335 99032 | 69196 75508 83460 90511 92574 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0879 1194 2896 3590 3945 4396 6781 | 0165 2549 2661 3421 6244 6960 7291 |
| 7608 7840 8146 | 7526 7974 8701 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1652 2224 2567 2931 3054 3392 5732 | 0231 0492 1089 1714 5746 5965 6555 |
| 6090 8705 9110 | 8278 9182 9981 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0181 2866 4136 5304 6268 7677 9007 | 0008 1320 2981 5326 7005 7785 9135 |
| 0224 3015 4143 5432 6394 7682 9134 | 0330 1486 3313 5528 7133 7894 9167 |
| 0325 3032 4231 5474 6495 7692 9220 | 0395 1541 3471 5624 7134 7956 9292 |
| 0894 3096 4239 5490 6509 7845 9239 | 0467 1596 3497 5626 7164 8066 9295 |
| 0928 3144 4246 5553 6675 7925 9312 | 0681 1597 3810 5901 7274 8139 9298 |
| 0932 3307 4281 5567 6777 8193 9407 | 0712 1684 3913 6064 7299 8360 9381 |
| 1269 3322 4554 5662 6873 8276 9533 | 0734 1687 4011 6159 7406 8372 9494 |
| 1370 3446 4600 5704 7027 8562 9535 | 0956 2211 4328 6160 7454 8448 9550 |
| 1571 3534 4676 5710 7057 8730 9580 | 0988 2253 4528 6179 7471 8511 9718 |
| 1967 3570 4679 5806 7215 8841 9731 | 1114 2424 4669 6362 7500 8609 9858 |
| 2000 3589 4703 5941 7237 8863 | 1157 2718 4688 6618 7510 8687 |
| 2057 3743 4747 5977 7556 8897 | 1238 2882 4710 6771 7521 8688 |
| 2103 3852 4836 5983 7600 8920 | 1276 2911 5012 6804 7561 8689 |
| 2180 3998 4897 6048 7619 8939 | 1283 2959 5045 6836 7594 8878 |
| 2186 4102 5080 6248 7643 9001 | 1289 2968 5297 6987 7634 8942 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:29/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:232 | DAY - MANI SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.50000/- 327288 | 1st Prize Rs.50000/- 514283 |
| 2nd Prize Rs.7000/- 88200 | 2nd Prize Rs.7000/- 65452 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05190 07712 08958 11324 17449 | 03306 05777 17509 32204 42143 |
| 21077 24362 58756 63693 86642 | 47564 55592 66589 78129 94622 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2294 3061 4091 4586 5030 5452 6038 | 2217 2283 2359 3074 3375 3792 4845 |
| 6285 6677 9871 | 5948 8293 9665 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1097 2254 2860 3712 4497 5700 5719 | 1496 2151 2158 5727 5790 6067 6413 |
| 6522 6829 9319 | 8282 8393 8987 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0233 1529 3276 4464 5873 6943 8463 | 0013 1095 2730 4078 5181 6228 8268 |
| 0433 1531 3432 4492 6008 6947 8526 | 0231 1160 2745 4152 5265 6428 8320 |
| 0477 1545 3467 4651 6030 7031 8603 | 0266 1212 2883 4248 5367 6460 8327 |
| 0585 1551 3510 4694 6067 7055 8606 | 0461 1351 2888 4573 5507 6548 8618 |
| 0629 1552 3687 4784 6126 7113 9389 | 0466 1371 2953 4666 5535 6617 8726 |
| 0684 2081 3721 4866 6263 7178 9455 | 0467 1480 2958 4905 5543 6721 9401 |
| 0801 2096 3757 4945 6296 7248 9528 | 0514 1530 3008 4932 5558 6743 9638 |
| 0823 2178 3841 5055 6313 7304 9579 | 0588 1620 3133 4987 5570 6813 9804 |
| 0935 2207 3890 5211 6396 7561 9813 | 0631 1907 3157 4992 5739 7004 9872 |
| 1250 2213 3985 5402 6477 7882 9855 | 0698 1964 3162 4997 5757 7317 9959 |
| 1289 2591 4075 5403 6491 7893 | 0846 1979 3262 5005 5783 7349 |
| 1345 2700 4077 5485 6652 7948 | 0860 1988 3296 5010 5826 7477 |
| 1388 2761 4104 5587 6692 8222 | 0915 2066 3480 5029 5935 7871 |
| 1418 2762 4158 5591 6751 8340 | 1031 2239 3839 5040 5946 7965 |
| 1436 2797 4366 5727 6918 8393 | 1091 2465 3914 5067 6185 8264 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:29/03/24

| DAY - KUMARAN SERIES Dr No:232 | DAY - VISHNU SERIES Dr No:232 |
|---|---|
| 1st Prize Rs.50000/- 765601 | 1st Prize Rs.50000/- 138190 |
| 2nd Prize Rs.7000/- 53435 | 2nd Prize Rs.7000/- 65806 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03042 13584 18040 23761 25025 | 13611 32694 45569 56677 56937 |
| 28733 32754 71295 77889 96126 | 64198 71864 92235 92404 93048 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1067 1623 1767 2521 3733 4687 6078 | 1644 2216 2227 3220 4234 6030 7033 |
| 7945 9573 9863 | 8068 8089 9263 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0115 4523 4714 5825 6172 6857 7391 | 0500 3570 4594 5062 5416 5967 7461 |
| 7793 7854 8496 | 7552 7846 9609 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0075 1666 3564 4700 5768 7589 8693 | 0175 2170 3451 4581 6020 7739 8802 |
| 0226 1933 3588 4724 5883 7662 8833 | 0193 2186 3687 4592 6114 7787 8961 |
| 0247 2013 3681 4752 6046 7804 8967 | 0447 2274 3701 5007 6134 7789 9133 |
| 0282 2036 3798 4769 6124 7819 8992 | 0461 2297 3731 5047 6138 7794 9134 |
| 0476 2229 3942 4856 6772 7864 9164 | 0662 2541 3868 5189 6314 7800 9136 |
| 0613 2355 3983 4908 6806 7877 9231 | 0720 2604 3995 5191 6336 7852 9198 |
| 0751 2371 4276 4928 6881 7990 9252 | 0921 2778 4132 5383 6516 8013 9373 |
| 0755 2499 4385 5216 7153 8017 9341 | 1286 2959 4177 5528 6588 8101 9772 |
| 0783 2539 4394 5385 7174 8068 9842 | 1315 2994 4279 5555 6890 8212 9797 |
| 0876 2805 4490 5398 7200 8170 9955 | 1380 3008 4344 5638 7096 8288 9948 |
| 1148 3020 4519 5434 7268 8235 | 1382 3127 4355 5706 7232 8402 |
| 1150 3129 4539 5635 7384 8267 | 1405 3174 4415 5737 7281 8440 |
| 1298 3371 4563 5680 7493 8517 | 1735 3260 4430 5849 7334 8523 |
| 1336 3421 4587 5693 7568 8529 | 1817 3417 4539 5861 7352 8603 |
| 1654 3436 4628 5746 7571 8545 | 1973 3447 4566 5994 7434 8678 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:29/03/24

| SWARNALAXMI SERIES Dr No:232 | DAY - LION SERIES Dr No:91 |
|---|---|
| 1st Prize Rs.50000/- 859287 | 1st Prize Rs.50000/- 647864 |
| 2nd Prize Rs.7000/- 59813 | 2nd Prize Rs.7000/- 82898 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15474 15826 26758 37940 48715 | 14101 14892 25645 36695 47563 |
| 61290 72217 83426 83925 94417 | 58689 69188 71827 82438 93171 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0395 0433 3134 6021 6127 6212 8326 | 0543 0894 1163 1333 3471 4151 4993 |
| 8957 9827 9993 | 6743 8117 9763 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0452 2437 3224 3313 3633 4694 5613 | 0604 0897 1403 1800 2863 5137 7379 |
| 7185 7804 8849 | 7844 8074 9904 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0247 1853 3685 4981 6024 7996 9074 | 0056 1334 3113 4932 6491 8027 9060 |
| 0260 1929 3777 5087 6048 8021 9301 | 0113 1469 3167 4947 6511 8042 9069 |
| 0490 2002 3853 5098 6078 8169 9323 | 0387 1538 3226 4969 6717 8083 9200 |
| 0620 2203 3888 5247 6461 8183 9468 | 0396 1740 3271 5096 6731 8090 9314 |
| 0717 2243 3905 5330 6571 8204 9475 | 0469 1810 3600 5119 6826 8309 9414 |
| 0928 2447 3932 5361 6607 8240 9710 | 0537 1817 3758 5354 7085 8356 9560 |
| 0935 2685 3959 5373 6884 8261 9762 | 0550 1946 3957 5405 7095 8427 9716 |
| 0952 2937 4036 5393 7020 8402 9771 | 0667 2101 4024 5415 7097 8536 9730 |
| 1094 2957 4122 5418 7047 8416 9803 | 0896 2165 4039 5674 7314 8686 9766 |
| 1121 3104 4243 5506 7080 8635 9969 | 0904 2348 4256 5683 7400 8731 9942 |
| 1230 3222 4426 5679 7157 8655 | 0953 2552 4330 5763 7405 8765 |
| 1512 3244 4552 5750 7507 8711 | 1011 2563 4359 6054 7483 8796 |
| 1646 3479 4566 5906 7666 8876 | 1149 2606 4596 6294 7634 8807 |
| 1714 3537 4751 5987 7753 8915 | 1295 2707 4601 6329 7672 8868 |
| 1816 3552 4891 5991 7953 8938 | 1309 3049 4775 6357 7779 8919 |



శుక్రవారం ఎమ్మిగనూరులో జరిగిన 'సిద్ధం' సభకు పోటెత్తిన జనం

## మంచి చేసిన ప్రభుత్వానికి రాఖీ కట్టండి

>> పట్టించుకోలేదు..పేదరికం నుంచి బయటపడాలంటే పిల్లలు చదవకోవాలి..విద్యారంగాన్ని విస్మ రించిన టిడిపికి ఓటు వేస్తారా..? ధనికులకు అందే చదువునే పేదలకు కూడా అందిస్తున్నాం..మహిళల కోసం గత ప్రభుత్వం ఒక్క పథకం కూడా తీసుకురాలేదు..కూటమి పేరుతో కుట్రలు చేస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ మనమే గెలవబోతున్నాం అని సిఎం జగన్ పేర్కొన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటి నెరవేర్చలేదు. ఆడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్ చేస్తా న్నాడు..చేశాడా..? ఇంటికో ఉద్యోగం అన్నాడు..ఇచ్చాడా..? ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి అన్నాడు..ఇచ్చాడా..? అర్హులకు మూడు సెంట్లు స్థలం ఇస్తానన్నాడు..ఇచ్చాడా..?ఇంత మోసం చేసిన బాబు మళ్లీ సూపర్ సిక్స్ అంటూ వస్తున్నాడు. ఇలాంటి మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సిఎం జగన్ పిలుపు నిచ్చారు. 175 అసెంబ్లీ స్థానాలు,25 పార్లమెంటు స్థానాలు గెలవడమే టార్గెట్ అన్నారు. సింగన మలలో టిప్పర్ డ్రైవర్‌కి వైసిపి టికెట్ ఇచ్చాడని చంద్రబాబు తూలనాడాడని..వీరాంజనేయులు టిప్ప డర్ డ్రైవరే అయినా చదువు మాత్రం చంద్రబాబు కంటే ఎక్కువని సిఎం వెల్లడించారు. వైసిపి పేదలకు టికెట్ ఇస్తే తప్పేంటని చంద్రబాబును ఉద్దేశించి ప్రశి ్నంచారు. మడకశిర నియోజకవర్గంలో వైసిపి టికెట్ ఉపాధి కూలీ లంకప్పకు ఇచ్చామన్నారు. 100 స్థానాలు ఎసీ ్స,ఎస్టీ,బీసి,మైనార్టీలకు టికెట్లు ఇచ్చామన్న సిఎంజగన్ పెత్తందార్లకు, పేదవారికి ఉన్న తేడా గమనించాలన్నారు. మళ్లి ఎమ్మిగనూరుకు ముఖ్యమంత్రిగా తిరిగి వస్తానని నన్ను, కర్నూలు ఎంపి అభ్యర్థిబివై రామయ్యను, ఎమ్మిగనూరు అభ్యర్థి బుట్టా రేణుకను ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, సీతారామి రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఆయా నియోజక వర్గాల నాయకులు, కార్యకర్తలు పాల్గొతతన్నారు.



సొమ్మసిల్లి పడిపోయిన టిడిపి మహిళా నాయకురాలు

## టిడిపి టిక్కెట్ల ప్రకటనతో భగ్గుమన్న 'అనంత'

>> శ్రీనివాసులు కారణమంటూ పెద్ద ఎత్తున కార్యకర్తలు శాపనార్థాలు పెట్టారు. అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఉన్న పార్టీ జెండాలను, సూపర్ సిక్స్ క్యాలెండర్లను కాల్చివేశారు. వందలాది మంది పార్టీ కార్యకర్తలు నాయకులు అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి నివాసానికి చేరుకుని పెద్దఎత్తున చంద్రబాబు డౌన్‌డౌన్,లోకేష్ డౌన్‌డౌన్ అంటూ నిరసనలు తెలిపారు. నగర పార్టీ అధ్యక్షులతో సహా పార్టీ క్యాడర్‌మొత్తం రాజీనామాలు చేసి పార్టీ అధ్యక్షునికి పంపారు.

**రాజీనామా చేసిన 395 మంది :** అనంతపురం అర్బన్ టికెట్టు మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరికి కేటాయించినందున నిరసనగా,పార్టీ క్యాడర్ మొత్తం రాజీనామా చేసి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకుపంపారు. రాజీనామా చేసిన వారిలో నగర పార్టీ అద్యక్షులు మారుతి కుమార్‌గౌడ్‌తోపాటు ప్రభాకర్‌చౌదరికి 12మంది క్లస్టర్‌ఇన్‌చార్జ్‌లు, 277 బూత్ ఇన్‌చార్జ్‌లు, 50 మం ది డివిజన్ అధ్యక్షులు, 56మంది యూనిట్ ఇన్‌చార్ ్జలు రాజీనామా చేసి పార్టీ అధ్యక్షుడికి పంపారు.

**సొమ్మసిల్లిన పార్టీ కార్యకర్తలు :** అనంతపురం అర్బన్ పార్టీ టికెట్ వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కేటాయించకపోవడంతో పార్టీ కార్యకర్తలు పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. ఇందులో ఇద్దరు కార్యకర్తలు పాయిజన్ తాగగా వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తన కార్యచరణ ప్రకటిస్తానని పేర్కొన్నారు.

## నేడు,రేపు కూడా పనిచేయనున్న బ్యాంకులు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** 2023-24 ఆర్థిక సంవత్సరం ఆదివారం ముగియున్న వేళ దేశంలోని అన్ని బ్యాంకులకు భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ) కీలకాదేశాలు జారీ చేసింది. ప్రభు త్వ లావాదేవీలు ఇతరత్రా చెల్లింపులు,ట్యాక్స్ ప్లేయర్లుకు ఎలాంటి ఆటంకం లేకుండా శని,ఆదివారాల్లో సేవలు అందించాలంటూ 33 బ్యాంకులకు ఆర్‌బిఐ ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలతో భారతీయ స్టేట్ బ్యాంకు(ఎస్‌బిఐ) సహా 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు,హెచ్‌డిఎఫ్‌సీ,ఐసిఐసిఐ సహా 20 ప్రైవేటు రంగ బ్యాంకులు,విదేశీ బ్యాంకు డిబిఎస్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లు ఆదివారం సెలవు రోజు అయినప్పటికి సాధారణంగానే పనిచేస్తాయి.నెఫ్ట్,ఆర్టీజీఎస్‌తో పాటు చెక్ క్లియరెన్స్ వంటి సేవలు యధాతధంగా కొనసాగాయి.

## లోక్‌సభ ఎంపీల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు: ఏడీఆర్

**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్‌సభ ఎంపీల్లో 44శాతం మందిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ వెల్లడించింది.5శాతం మంది ఎంపీలు కోటీశ్వరులని, వారి ఒక్కొక్కరి సంపద 100 కోట్లకు పైగా ఉం టుందని తెలిపింది. 514 మంది సిట్టింగ్ ఎంపీల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అధ్యయనం వెల్లడైంది. గతంలో ఎంపీలు సమర్పించిన అఫిడవిట్లను విశ్లేషించిన ఏడీఆర్ పలు వివరాలతో నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం.. ఎంపీలో 5 శాతం మంది కోటీశ్వరులు ఉన్నారు. వీరి ఒక్కొక్కరి సంపద రూ. 100 కోట్లకుపై మాటే.క్రిమినల్ కేసులు నమోదైన వారిలో 29 శాతం మందిపై హత్య, హత్యాయత్నం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, అపహరణ, మహిళలపై నేరాలకు పాల్పడటం లాంటి తీవ్రమైన కేసులు ఉన్నాయి. మొత్తం 9 మందిపై హత్యకేసులు నమోదు కాగా.. వారిలో ఐదుగురు బీజేపీకి చెందిన వారే. 28 మందిపై హత్యాయత్నం కేసులు నమోదైతే..వారిలో21 మంది బీజేపీకి చెందిన వారే కావడం గమనార్హం. మహళలపై నేరాలకు సంబంధించి 16 కేసులు,3 అత్యాచారం కేసులు నమో దయ్యాయి. మరోవైపు జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లలో ఎక్కువమంది కోటీశ్వరులు ఉన్నట్లు ఏడీఆర్ తేల్చింది. అత్యంత ధనిక ఎంపిల్లో కాంగ్రెస్‌కు చెందిన నకుల్‌నాథ్ ప్రథమ స్థానంలో ఉండగా, తర్వాతి స్థానంలో డీకే సురేశ్, కనుమూరు రఘురామ కృష్ణరాజు ఉన్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర,బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీలపై ఎక్కువగా క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ విశ్లేషణలో తేలింది. ఆయా రాష్ట్రాల్లో సగానికి పైగా ఎంపీలప కేసులు ఉన్నాయి.

## టిడిపి అభ్యర్థులు వీరే

>> కె.వెంకటరమేష్‌నాయుడు, దర్శి-గొడ్డపాటి లక్ష్మి, రాజంపేట-సుగవాసి సుబ్రహ్మణ్యం, ఆలూరు-వీరభద్ర గౌడ్, గుంతకల్లు-గుమ్మనూరు జయరామ్, అనంతపురం అర్బన్-దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, కదిరి-కందికుంట వెంకట ప్రసాద్ ఉన్నారు. **పార్లమెంట్ అభ్యర్థులు:** విజయనగరం-కలిశెట్టి అప్పలనాయుడు, ఒంగోలు- మాగుంట శ్రీనివాసులు రెరడ్డి, అనంతపురం-అంబికా లక్ష్మీనారాయణ, కడప-చడిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఉన్నారు.

## అగ్నిగుండంలా రాష్ట్రం

>> మన్యం జిల్లాలో 2, శ్రీకాకుళం జిల్లా విజయనగరం, అల్లూరి సీతారామరాజు,అనకాపల్లి ,అనం తపురం జిల్లాలోని ఒక్కో మండలంలో వడగాలు విచాయి.విజయవాడలో దగ్గర 42 డిగ్రీలు, గుంటూరులో,నంద్యాల,కర్నూలు,.కడప,అనంతరపురం జిల్లా 40డిగ్రీలకుపైగా గరిష్టంగా ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. విజయవాడ, గన్నవరం. జగ్గయ్యపేట,నందిగామ ,నూజివీడు. గుడివాడ, మచిలీపట్టణం, గుంటూరు, మంగళగిరి.తెనాలి,భీమవరం,ఏలూరు,తాడేపల్లి గూడెం ప్రాంతాల్లో ఎం డలు అదరగొట్టాయి.పల్నాడులో ఎండలు అధికంగా ఉండే అవకాశంతో పాటు వడగాలులు ఎక్కువయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.ఇక రాష్ట్రంలో ఆయా ప్రాంతాలను బట్టి ఉదయం 8-9 గంటలు దాటితే ఎండల తీవ్రత పెరిగిపోతుంది.అగ్నిగుండం నుంచి వేడి సెగలాంటి వడగాలులకు వృద్ధులు చిన్నారులు అల్లాడుతున్నారు. ఏ ప్రాంతంలోనే 10దాటితే ప్రజలు బయటకు వచ్చే పరిస్థితులు లేవు.ఈ క్రమంలో ప్రభుత్వం ఏప్రిల్25 నాటికి పాఠశాలలకు వేసవి శెలవులు ప్రకటించనున్నట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు.

### వారం - వర్జ్యం

**తేది: 30-03-2024,శనివారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
పంచమి రా 9:15 , అనూరాధ రా 10:03
వ,రా 03:51 -5:31,
దు:ఉ 06:12 - 07:49,
శుభసమయం ఉ.10:45-11:25,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు

### వార్తాఫలం

**మేషం**:కొత్త మిత్రులు పరిచయమైన నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ఓర్పు అవసరం.

**వృషభ**:నూతన ఉద్యోగ లాభం పొందుతారు.ప్రముఖులను కలిసి సమాచారం అందుకుంటారు.

**మిథునం**: ముఖ్యమైన పనుల్లో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ధన లాభం పొందుతారు.

**కర్కాటకం**: ఆప్తులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆరోగ్యం విషయములో నిర్లక్ష్యం తగదు.

**సింహం**: పనులు నత్తనడకన సాగుతాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**కన్య**: శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు.

**తుల** : రాబడి కంటే ఖర్చులు అధికంగా వుంటాయి. పనుల్లో ఆటంకాలు ఎదురవుతాయి.

**వృశ్చికం**:ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. స్థిరాస్తి వృద్ధి చెందుతుంది.

**ధనుస్సు**: పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు.శ్రమ అధికం.కాంట్రాక్టులు లభిస్తాయి.

**మకరం** :అనుకోని అతిథి నుంచి శుభవార్తలు అందుకుంటారు. సూటిగా నడుచుకుంటారు.

**కుంభం**:వృత్తి, వ్యాపారాలలో తొందరపాటు వద్దు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం** : చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-3Pg3exHMNWJQE.qxd:30-3Pg3exHMNWJQE.qxd 01/01/01 6:16 AM Page 1





## తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసమే పుట్టిన టిడిపి: లోకేష్

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం, అణగారినవర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. సమాజమే మా దేవాలయం ప్రజలే మా దేవుళ్లు అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అహర్నిశం శ్రమిస్తున్న టిడిపి పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు అని అన్నారు.

**క్రీస్తు త్యాగమే గుడ్‌ఫ్రైడే:** దయామయుడైన ఏసుక్రీస్తు త్యాగమ గుడ్‌ఫ్రైడ్ అని లోకేష్ తన సందేశంలో పేర్కొనానరు. తన జీవితాన్ని ప్రపంచానికి గొప్ప సందేశగా అందించారు జీసస్ అని అన్నారు. ప్రభువు చూపిన ప్రేమ, కరుణ, క్షమ, త్యాగ మార్గాన్ని అనుసరిద్దామని లోకేష్ పిలుపునిచ్చారు.

## సామాజిక విప్లవం టిడిపితోనే సాధ్యం: అచ్చెన్నాయుడు



**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సామాజిక సంక్షేమ విప్లవం మొదలైందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టిడిపి ఆవిర్భవంచి నేటికి 42 ఏళ్లుగడిచాయని, తెలుగు ప్రజలకు టిడిపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. తెలుగువారు ఎక్కడ ఉన్నా నెంబర్1గా ఉండాలనేది తెలుగుదేశం ఆశయం అని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవ, దబుడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం టిడిపి ఆవిర్భవించిందన్నారు.. బడుగు, బలహీనవర్గాల వారికి రాజ్యాధికారం కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.. అణగారిన వర్గాల్లో చైతన్యం కల్పించి సంక్షేమ రాజ్యానికి అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అవినీతి, అశ్రిత పక్షపాత, నియంతృత్వ పోకడలపై తిరుగుబాటు చేసి తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం బావుటా ఎగురవేశారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని నినదించి ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. కిలో రూ.2కే బియ్యం, మాండలిక వ్యవస్థ, మహిళలకు ఆస్తిలో సమానహక్కు, పటేలన, పట్వారీ వ్యవస్థ రద్దు, స్థానిక సంస్థల్లో బిసిలకు 20శాతం రిజర్వేషన్లు వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగుదేశం ప్రభంజనం సృష్టించిందన్నారు.. రాష్ట్ర విభన తర్వాత చంద్రబాబు రాష్ట్రానికి దిశా, నిర్దేశం చేసి, ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. నేడు విధ్వంస పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోనిలపటం కోసం చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలని ఈసందర్భంగా అచ్చెన్నా యుడు పిలుపునిచ్చారు.

# జగన్ మెప్పు పొందే పనిలో ప్రవీణ్ ప్రకాష్, హేమచంద్రారెడ్డి

### - విద్యార్థుల జీవితాలతో చెలగాటం - విద్యాశాఖ నిధులు సొంత ఖర్చులకు వినియోగం

### - టిడిపి నేత 'కంభంపాటి' ధ్వజం



అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అధికారులు సొంత ఖర్చులకు కూడ విద్యామండలి నిధులను వాడుకుంటున్నారని, జగన్‌రెడ్డి మెప్పు పొందేందుకు ప్రవీణ్ ప్రకాష్, హేమచంద్రారెడ్డి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, కంభంపాటి రామ్మోహన్‌రావు మండిపడ్డారు.. దాదాపు రూ.వెయ్యి కోట్ల విద్యా శాఖ నిధులను దారిమళ్లించి విద్యాశాఖను నిర్వీర్యం చేవారని అన్నారు. ముఖ్యగా అధికార దుర్వినియోగం చేస్తూ విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు.. విద్యార్థి లోకమంతా గౌరవించే గురువులను విద్యాశాఖ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు.. అర్ధరాత్రి వేళ టీచర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. సమస్యలను పరిష్కరించండని రోడ్లపైకి టీచర్లు వస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్న కక్షతో వారిని అనేక రకాలుగా వేధిస్తున్నారని ఆరోపించారు.. జగన్ మెప్పు పొందేందుకే ప్రవీణ్‌ప్రకాష్ ఈ రకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మూతపడే బైజూస్ లాంటి సంస్థకు రూ.500 కోట్లు ధారదత్తం చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు.

**జగన్ మెప్పుకోసం నిరంతరం శ్రమిస్తున్న విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి:** విద్యా మండలి వ్యవస్థను వైసిపి కార్యాలయంలా, లోటస్ పాండ్‌లా మార్చేసి, దానికి విధివిధానాలు లేకుండా, పార్టీ కార్యకర్తల్లా విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. వైసిపి బహిరంగ సభలకు విద్యార్థులను పంపాలని విద్యా సంస్థలను బెదిరిస్తున్నారని చెప్పారు.. నిబంధనలకు విరుద్ధంగా టీచర్లు కూడా లేని 292 పాఠశాలలను జూనియర్ కాలేజీల్లా మార్చారన్నారు. వాటిలో దాదాపు 115 కాలేజీల్లో అడ్మిషన్లు కూడ జరగలేదన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం ఆ పాఠశాలలను కళాశాలలుగా మార్చారో తెలియదన్నారు. విద్యాశాఖ మంత్రి సలహాదారుడి కిరాయి కారు ఖర్చు కూడ విద్యామండలి భరిస్తోందని అన్నారు.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా చేయకుండా ఆ డబ్బులను ఇతర సొంత ఖర్చులకు వాడుకుంటున్నారని కంభంపాటి మండిపడ్డారు. దాదాపు రూ. వెయ్యి కోట్లు విద్యాశాఖ నిధులను దారిమళ్లించారని అన్నారు. 45 రోజుల్లో ప్రభుత్వం గడువు ముగుస్తుందని, భావిభారత పౌరుల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిని వదిలిపెట్టేదిలేదని కంభంపాటి అన్నారు.

# పుణ్యరాత్రుల కోసం మసీదుల్లో ముస్లిం జాగరణతో అన్వేషణ

### రేపటి నుంచి ఇతికాఫ్ దీక్షలు



మసీదుల్లో ప్రార్థనలు జరుపుకుంటున్న ముస్లింలు

**శ్రీకాళహస్తి, మార్చి 29 ప్రభాతవార్త** ముస్లింలకు అత్యంత ప్రధానమైన రంజాన్ భక్తిశ్రద్ధలతో జరుగుతుంది. చిన్నా పెద్దా, ముసలి ముతక భేదం లేకుండా ఉపవాస దీక్షల్లో పాల్గొంటున్నారు. రంజాన్ మాసం చివరి పది రోజులు అల్లాహ్ కరుణ కోసం, నరకయాతన నుంచి కాపాడాలని ప్రార్థనలు చేయటం ఆనవాయితి. అలాగే ఇతికాఫ్ దీక్షలు మసీదుల్లో సాగుతాయి. ఇది సమాజం కోసం ఏ ఒక్క మసీదులో అయినా ఒక్కరు అయినా దీక్ష పాటిస్తే ఆ ప్రాంతానికంతటికి క్షేమం .జరుగుతుందనే అంశం ఉంది. ఆదివారం సాయంత్రం నుంచి మసీదుల్లో రంజాన్ మాసంలో ఆచరించాల్సిన 'ఇతికాఫ్' దీక్షలు ప్రారంభం కాను న్నాయి. దీనికి సంబంధించి ప్రతి మసీదుల్లో ఎవరో ఒకరు సామాజిక శ్రేయస్సు కోసం పదిరోజుల పాటు ఇతికాఫ్ దీక్షను పాటించాల్సి ఉంటుంది. ఇలా పాటించే వారు బాహ్య ప్రపంచంతో ఎలాంటి సం బంధాలు లేకుండా మసీదులోనే గడపాలి. వారివారి సదుపాయాల్ని బట్టి కొందరు పదిరోజులు మరి కొందరు మూడు,రెండు, ఒక్కరోజు ఇతికాఫ్ దీక్షల్లో పాల్గొంటారు.శ్రీకాళహస్తిలోని మసీదుల్లో ఆదివారం రాత్రి నుంచి ముస్లిం సొదరులు పవిత్ర దివ్యఖుర్‌ఆన్‌లో పేర్కొన్నట్లు అల్లాహ్ ప్రసాదించిన ఐదు రాత్రుల గురించి అన్వేషణ ప్రారంభించాలి. ఈ పవిత్ర రాత్రి కి సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో ఓ సూరాను ప్రత్యేకంగా పొందుపరచారు."ఇన్నా అన్‌జల్‌నా . . . లైలుతుల ఖదర్" అనే సూరాలో ప్రాధాన్యతను పొందుపరచారు.ముస్లింలు పవిత్రంగా భావించి అల్లాహ్ ఆదేశాలను అనుసరించే పవిత్రమాసం రంజాన్‌లో ఐదుశుభరా త్రులున్నాయని పలు గ్రంధాల్లో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం రంజాన్ మాసంలో 21 వ రాత్రి కావడంతో రాత్రంతా మేల్కొన్ని జాగరణకు సన్నాహాలు చేపట్టారు. సామాజిక సంక్షేమం కోసం పది రోజుల పాటు ఎవరో ఒకరు దీక్షలో పాల్గొనాలని మసీదులో జాగరణకు ముస్లిం సోదరులను జాగ్రత్త చేశారు. కాగా జాగరణకు సంబంధించి బాధ్యతల్ని ముఫ్తి సయ్యద్‌నయిం సాహెబ్ పర్యవేక్షిస్తారు. ఆయన ఐదు రాత్రులు ఏ ఏ మసీదుల్లో జాగరణ చేయాలో నిర్ణయించి ప్రకటిస్తారు. రంజాన్ మాసంలో ఎవరైనా ఒక మంచిపని చేస్తే వచ్చే పుణ్యం కన్నా 70 వంతులు అధికంగా వస్తాయని పలు మత గ్రంధుల్లో పేర్కొన్నారు.రంజాన్ మాసంలోని చివరి పదిరాత్రుల్లో ఐదు జాగరణ రాత్రులుగా ఖరారు చేసి ఈ రాత్రుల్లో ఏదో ఒకరాత్రి షబ్బేఖదర్‌గా పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఈ ఐదురాత్రుల్లోనూ మేల్కొనాలని నిర్ణయించి ఈ మేరకు ఆచరణకు జగ్రత్త చేస్తున్నారు..ఈ రాత్రుల్లో చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లె అలాఅలైహో సొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చతప్పక అనుసరించాల్సిన మాసంగా రంజాన్‌గా భావిస్తారు.సంపదపై రెండున్నర శాతం జకాత్ చెల్లించాల్సి ఉంటుందని దివ్యఖుర్ ఆన్ ఏనాడో ప్రకటించింది. కాగా ఫిత్రా అనగా ఒక మనిషికి సంబంధించి 80 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు.

వీటిని కొందరు నిరుపేదలకు లేదా అరబ్బీ పాఠశాలల అభివృద్ధికి కేటాయిస్తారు. శాంతి, సౌభ్రాతత్వం,సంక్షేమం ఉంటుందన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు దేవుడు తన కరుణా కటాక్షాలను అందించే మాసంలోని చివరి పదిరోజుల దేవుని ధ్యానంలో గడపాలని సూచించారు. కాబట్టి ప్రతి ఒక్కరు దేవుడు తన కరుణా కటాక్షాలను అందించే మాసంలోని షబ్బె ఖదర్ రాత్రి అల్లాహ్ కోసం ధ్యానం చేస్తూ నమాజులు చేస్తూ దేవదూతల కరుణా కటాక్షలకు పాత్రులు కావాలని మత గురువుల ఉపదేశిస్తున్నారు.

## అవ్వాతాతల ఆప్యాయతను మరువలేను,వారి ఆదరణే నాకు ముఖ్యం

### - సిఎం జగన్



**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అయిదేళ్ళ తమ ప్రభుత్వ పాలనలో రాజకీయాలకతీతంగా అర్హులైన లబ్ధిదారులు అందరకి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను సంతృప్త స్థాయిలో అందించామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ఒక నిరంతర ప్రక్రియగా కార్యక్రమాలు చేసామన్నారు.అర్హత ఉంది నాకు సంక్షేమ పథకం అందలేదని,ఎవ్వరైన దరఖాస్తు చేస్తే వెంటనే పరిష్కరించామన్నారు.అవ్వతాతలు విషయంలో తమ ప్రభుత్వం ఎంతో అభిమానంతో వ్యవహరించిందన్నారు. ప్రస్తుతం " మేమంతా సిద్ధం 'బస్సు యాత్రలో బిజీగా ఉన్న సీఎం జగన్ తన ప్రచార యాత్ర విశేషాలను ఎప్పటికప్పుడు ట్విటరు రూపంలో తెలియజేస్తున్నారు.నా యాత్రలో అవ్వాతాతల ఆప్యాయత మరువలేనిది.వారు తన కోసం వేచి ఉండి,ఆశీస్సులు అందిస్తున్నారని తెలిపారువారికి భరోసా కల్పిస్తూ అండగా నిలిచిన ప్రభుత్వం మనది.,అవ్వాతాత సంక్షేమం కోసం వారికి ఇచ్చే పెన్షన్‌ను రూ.3000లకు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం, మనం చేసిన మంచి దారి పొడవునా వారు చూపిస్తున్న అభిమానంలో కనిపిస్తుందని సీఎం జగన్ ఎక్స్‌లో ట్వీట్ చేసారు,ఆయన ప్రస్తుతం కర్నూలు జిల్లాలో బస్సు యాత్రను కొనసాగిస్తున్నారు.గత మూడు రోజులుగా తన మేమంతా సిద్ధం బస్సు యాత్ర గురించి ట్విట్స్ చేస్తునే ఉన్నారు.వారితో ఇంటరాక్ట్ అవుతున్న సందర్భంలో మంచి ఫీడ్ బ్యాక్ లభిస్తుందంటున్నారు.

## శివయ్య సేవలో సంకటహార చతుర్థశి హోమాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి శుక్రవారం భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపథ్యంలో సంకటహర చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెర వేరుతాయనే నమ్మకం ఉంది. శ్రీకాళహస్తీశ్వ రాలయం ముక్కంటీ దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపథ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ద మైనది. శుక్రవారం 'సంకట హర చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత 'అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహర చతుర్థశ' సందర్భంగా నిర్వహించేపూజలను 'సేవగా' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహర చతుర్థశి సంద ర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది. ఈ నేపథ్యంలో బుధవారం సంకట హర చతుర్థశి సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ శ్రీనివాసులు ఇఠ ముఖ్యఅతిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అందుబాటులోకి మరో నూతన రైలు మార్గం

### - నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైలు మార్గం ప్రాజెక్టులో గుండ్లకమ్మ

### - దర్శి మధ్య 27 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ నిర్మాణం



**గుంతకల్లు రైల్వే, మార్చి 29 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మరో నూతన రైలు మార్గం అందుబాటులోకి వచ్చిం. నడికూడి-శ్రీకాళహస్తి నూతన రైలుమార్గం ప్రాజెక్టులో భాగంగా గుండ్లకమ్మ-దర్శి మధ్య 27 కిలోమీటర్ల మేర కొత్త రైలు మార్గాన్ని పూర్తి చేసి రైళ్ల రాకపోకలను రైల్వే శాఖ ప్రారంభించింది. ఈ నూతన రైలు మార్గం తెలుగు రాష్ట్రాల్లోని నడికుడి-శ్రీకాళహస్తి మధ్య కొత్త రైల్లే లైన్ ప్రాజెక్ట్‌లో అంతర్భాగం. ఈ మార్గంలో రైళ్లు గరిష్టంగా 75 కిలోమీటర్ల వేగతంలో నడిపేందుకు అనుమతించబడింది. నడికుడి-శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ దక్షిణ మధ్య రైల్వే ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టిన ముఖ్యమైన, ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటి. ఇది ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని పరిసర ప్రాంతాలలోని అనేక కొత్త ప్రాజెక్టులను రైలు నెట్‌వర్క్‌తో మొదటిసారి కలుపుతుంది. ఈ ప్రాజెక్టు 2011-12 సంవత్సరంలో 309 కిలోమీటర్లను చేపట్టేందుకు రూ.2,289 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రైల్వే శాఖ మంజూరు చేసింది. రైల్వే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య 50 శాతం నిష్పత్తితో వ్యయ భాగస్వామ్య ప్రాతిపదికతోపాటు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించాల్సి ఉంటుంది. ఈ ప్రాజెక్టు 5 దశల్లో అమలు చేయబడుతుంది : తొలి దశలో పిడుగురాళ్ల-శావళ్యపురం మ ధ్య 47 కిలోమీటర్లు, రెండోదశలో గుండ్లకమ్మ-దర్శి మధ్య 27 కిలోమీటర్లు, మూడో దశలో దర్శి-కనిగిరి 52 కిలోమీటర్లు, వెంకటగిరి-ఆల్తూరి పాడుల మధ్య 15 క ఇలోమీటర్లు, నాలుగోదశలో కనిగిరి-పామూరుల మధ్య 35 కిలోమీటర్లు, అట్లూరిపాడు-వెంకటాపురం మధ్య 43 కిలోమీటర్లు, ఐదోశలో పామూరు-ఓబులాయపల్లె-వెంకటాపురం 90 కిలోమీటర్లు, పిడుగురాళ్ల-శావళ్యాపురం మధ్య 47 కిలోమీటర్ల మ ఏర మొదటి సెక్షన్ ఇప్పటికే పూర్తి చేసి విద్యుదీకరణతోపాటుగా ప్రారంభించింది. నడికుడి-పిడుగురాళ్ల మధ్య బిబి నగర్-గుంటూరుతో కలిపే రైలు మార్గం ఇప్పటికే ఉంది. అలాగే శావల్యపురం-గుండ్లకమ్మ మధ్యగల సెక్షన్ గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంతో కలిపే ప్రస్తుత రైలు మార్గంలో వస్తుంది. ప్రస్తుతం గుండ్లకమ్మ-దర్శిమధ్య 27 కిలోమీటర్ల విస్తరణ పూర్తి చేసి ప్రారంభించడతో, నడికుడి-దర్శి మధ్య నిరంతరాయంగా 122 కిలోమీటర్ల రైలు మార్గం రైళ్ల నిర్వహణకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్లఓ రైలు నెట్‌వర్క్ విస్తరణ కోసం చేపట్టింది. ఇది విజయవాడ-చెన్నై మధ య ప్రస్తుత కోస్టల్ రైల్వే లైన్‌కు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుంది. ఈ మార్గం కొన్ని సార్లు తుఫాను, వరదలకు గురవుతుంది. ఫలితంగా తీవ్రమైనది. రైలు ట్రాఫిక్ అంతరాయాలు ప్రతిపాదిత కొత్త మార్గం ప్రత్యామ్నాయ మార్గంగా పని చేయడమే కాకుండా, ఈ ఖనిజ సంపన్న బెల్ట్‌లో సరుకు రవాణాను సులభతరం చేస్తుంది. అతేకాకుండా గణనీయమైన ప్రయాణికుల రాకపోకలు సాగించేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే గుంటూరు, తిరుపతి దేవస్థానం పట్టణం మధ్య తక్కువ దూరంగల షార్ట్ రూట్ మార్గంగా ఉపయోగపడుతుందని రైల్వే వర్గాలు తెలిపాయి.

## పిఠాపురం వారాహి విజయ భేరి

### - బహిరంగ సభకు ఏర్పాట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త :** జనసేనాని పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటన విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈనెల 30న (నేడు) పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలు రామాలయం వద్ద జరిగే వారాహి విజయభేరి సభలో పవన్ కళ్యాణ్ పాలొ ్గంటారని తెలిపారు. శనివారం మధ్యాహ్నం గంటలు 12.30 నిమిషాలకు గొల్లప్రోలు హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడి నుండి పాదగయ పూజలు, పొన్నాడలోని బషీర్ బీబీ దర్గా దర్శనం చేసుకుంటారని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు నిర్వహించే ప్రార్థనలో పాల్గొంటా రన్నారు. అనంతరం చేబ్రోలులో జరిగే బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు.

# తిరుమల సమాచారం

## ఏప్రిల్ 9న వెంకన్న ఆలయంలో ఉగాది ఆస్థానం -17న శ్రీరామనవమి పర్వదినం



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 9వతేదీ మంగళవారం తెలుగు నూతన "క్రోధినామసంవత్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయానికి ముందు బంగారువాకిలిలో ఏప్రిల్ 9వతేదీ మంగళవారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం,ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం చేస్తారు.ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది. ఏప్రిల్ 17వతేదీ ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం కూడా జరగనుంది.

## ఏప్రిల్ 2న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

### - ఉగాది ఆస్థానం ముందు మహాయజ్ఞం



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం క్రోధినామ(ఉగాది) పర్వదినాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 2వతేదీ మంగళవారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నారు. ఆ రోజు ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆల యాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా సంప్రోక్షణ చేస్తారు. స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ప్రతి ఏటా ఆలయంలో ఉగాది ఆస్థానం, శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు మంగళవారం రోజునే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.

## శేషాచలం అడవిలో మళ్లీ చిరుత కదలికలు!

### - ట్రాఫ్ కెమెరాలో గమనించిన సిబ్బంది



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే శేషాచలంఅటవీప్రాంతంలోమళ్ళీ చిరుతపులి సంచారం మొదలైంది. వేసవిలో ఆహారం, నీటికోసం అడవిలో దారితప్పి జనావాసాల్లోకి వచ్చేస్తున్నట్లు అటవీశాఖ సిబ్బంది గమనించారు. అటవీప్రాంతంలో ఏర్పాటుచేసిన ట్రాఫ్ కెమెరాల్లో ఈ కదలికలు గుర్తించారు. నడకమార్గంలో మొదటిఘాట్‌రోడ్డుకు అనుసంధానమయ్యే కొన్నిచోట్ల చిరుత సంచారం ఉన్నట్లు సిసికెమెరాల ద్వారా టిటిడి గుర్తించింది. దీంతో అటు భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసింది. టిటిడి కాలినడక భక్తుల భద్రతకు మరింతగా అప్రమత్తంకావలసిన అవసరం వచ్చింది. ఇదిలా ఉండగా శేషాచలంలో ఇప్పుడు,,,అప్పుడు కాదు....వరుసగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులపై చిరుతపులులు దాడులు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మూడేళ్ళక్రిందట కరోనా వైరస్ వ్యాప్తి..లాక్‌డౌన్ సమయంలో ఏకంగా చిరుతపులులు,ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు వంటివి తిరుమలకొండపై రోడ్లపై, ఘాట్‌రోడ్లపై సంచారం చేసి స్థానికులను భయభ్రాంతులుకు గురి చేశాయి. గత ఏడాది ఆగస్టులో నడకదారిలో ఆరేళ్ళచిన్నారి లక్షిత పై దాడిచేసి దారుణంగా చంపితినేసిన విషాద ఘటన విదితమే. నడకదారి భక్తులకు భద్రత కల్పించేందుకు టిటిడి మరింత భద్రత సిబ్బందిని నియమించారు.

## వెంకన్న అభిషేకసేవలో పాల్గొనడం గొప్ప అనుభూతి

### - తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం



**తిరుమల, మార్చి 29ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి శుక్రవారం వేకువజామున నిర్వ హించే అభి షేకసేవలో పాల్గొని, స్వామివారిని కన్నులారా వీక్షించడం జీవితంలో గొప్ప అనుభూతిగా మిగిలి పోతుందని తెలంగాణారాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తెలిపారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుడ్ని వేడుకున్నట్లు చెప్పారు. శుక్రవారం వేకువజామున కుటుంబంతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన కృష్ణమోహన్‌రావు ఆలయంలోనికి చేరుకుని స్వామివారి విశేష అభిషేక సేవలో,విఐపి బ్రేక్‌దర్శనంలో పాల్గొన్నారు. అనంతరం కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి -సినీనటుడు రాజేంద్రప్రసాద్



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని, సినీపరిశ్రమలో వారికి మంచి అవకాశాలు రావాలని కోరుకున్నట్లు సినీనటుడు రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రజలకు శుభాలు కలగాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చారు.

వార్త

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.

-తిరుక్కురళ్

# మనిషి దోషమే!

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే ఎప్పుడూ ఎడతెగక పారు ఏరు ఉన్న చోటనే ఎంపిక చేసుకొని నివాసం ఉండమన్నాడు సుమతీ శతకకారుడు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా సురక్షితమైన మంచినీరు నేటికీ దేశప్రజలందరికి అందివ్వలేకపోతున్నారు. వేసవి వస్తుందంటే మంచినీటి సమస్య ముంచుకొస్తుందని ఆందోళన చెందడం పరిపాటిగా మారిపోయింది. సాగు నీటి సంగతి చెప్పాల్సిన పనిలేదు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి గోదావరి, కృష్ణ లాంటి జీవనదులతోపాటు ఉపనదులు, చిన్న,చితక నదులు దాదాపు నలభైవరకు ఉన్నాయి.కానీ ప్రాణపదమైన నీటిని కాపాడుకొని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నాం. ఇప్పటికీ యేటా లక్షలాది ఎకరాల సాగుకు సరిపోయే నీరు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నది. మరొక పక్క వర్షాకాలంలో కొన్నిప్రాంతాలు నగరాలను, గ్రామాలను ముంపునకు గురి చేసి ప్రాణాల మీదకు తెస్తున్నది. ప్రతి వానాకాలంలో వరదముంపు అనేక ప్రాంతాలకు భారీ నష్టం చేకూరుస్తున్నది. ఈసారి తెలుగు రాష్ట్రాలే కాదు దేశవ్యాప్తంగా మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చేపరిస్థితులున్నట్లు కన్పిస్తున్నాయి. దేశంలో దాదాపు నూటయాభైకిపైగా జలాశయాల్లో నీరు అడుగం టినట్లు వార్తలు అందుతున్నాయి. రెండువందల ఇరవైఒక్క జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదు కావడమే నీటి సమస్య తీవ్రరూపం దాల్చడానికి కారణమని చెప్తున్నారు. కేంద్ర జలసంఘం పర్యవేక్షిస్తున్న నలభైరెండు జలాశయాల్లో కేవలం ముప్పైఏడుశాతం మాత్రమే నీరు మిగిలి ఉందని అధికార లెక్కలే చెబుతున్నాయి. గత యేడాది కన్నా ఇరవైతొమ్మిది శాతం, పదేళ్ల సగటు కన్నా పదహారు శాతం తక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఏదో కొన్ని ప్రాంతాల్లో తప్ప చిన్ననీటి వనరులన్నీ బోసిపోయాయి. గతంలో ఈ చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు. తెలుగు రాష్ట్రాల చరిత్ర పరిశీలించినా కాకతీయులు కానీ, విజయనగరాధీశులు శ్రీకృష్ణ దేవరాయుల కాలం నుండి సాగునీటి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు అగ్రతాంబూలం ఇచ్చారనే చెప్పొచ్చు. వాననీటిని వృధాగా పోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమబద్ధీకరణ ద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న చిన్న కుంటలు ఏర్పాటు చేయడం, అవి నిండితే అలుగు ద్వారా నీటిని మరో కుంటలోకి ఇలా వరుస కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న, పెద్ద చెరువులను నిర్మించారు. వరంగల్ జిల్లాలోని రామప్ప, పాకాల, లక్కవరం,అలాగే ఖమ్మంజిల్లాలోని పాలేరు, ఆంధ్రప్రదేశ్ లోని కంభం తదితర చెరువులను ఇందుకు ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ, ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ తెలుగు రాష్ట్రాల్లో వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లు పడినా ఎప్పటి కప్పుడు మరమ్మతులు చేస్తూ పూడికలు తీయిస్తూ అందులోనూ ఆ చెరువుల కింద ఉన్న ఆయకట్టు రైతులను భాగస్వాములను చేస్తూ నీటి వనరులను కాపాడుకునే వారు. మొత్తంమీద నాటి పాలకులు సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారనేది ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో సజీవ సాక్ష్యాలుగా మిగిలి ఉన్న వేలాది చిన్ననీటి వనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొంత మేరకు ప్రాముఖ్యత ఇచ్చినా ముఖ్యంగా 1980 తర్వాత తగ్గిపోయిందని చెప్పొచ్చు. కానీ ఇవి రానురాను తగ్గిపోయి రికార్డుల్లో ఉన్న చిన్ననీటి వనరులకు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ చెరువులకు వ్యత్యాసం పెరిగిపోయింది. ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణం. కుంటలు, చెరువులు, లోతట్టు భూములు నిరుపేదలకు సాగుకు అనుమతి ఇవ్వడం ద్వారా వారికి జీవనోపాధి, ఇటు ఉత్పత్తులు పెరుగుతాయనే ఆలోచనకు అనుగుణంగా శిఖం భూములకు ఏక్‌సాల్ పట్టాలు ఇచ్చినట్లు అధికార వర్గాలు వివరించినా ముఖ్యంగా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. జనావాసాలు విస్తరించే కొద్దీకుంటల స్థానంలో ప్లాట్ల నిర్మాణం ఆరంభమయ్యాయి. ఫలితంగా వేలాది చిన్ననీటి వనరులు అదృశ్యమైపోయాయి. మరొక పక్క భూగర్భజలాల వాడకం పెరగడం, కుంటలు కనుమరుగు కావడంతో భూగర్భ జలాలు అడుగంటి నీటికొరత తీవ్రమైపోతున్నది. ముఖ్యంగా వేసవిలో పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. మార్చి చివరినాటికే తెలుగురాష్ట్రాల్లో మంచినీటికి కటకట ఆరంభమైంది. తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది రూపాయల మంచినీటి వ్యాపారం జరుగుతున్నది. ఇదియేడాది యేడాదికి పెరిగిపోతున్నది. ఈ వ్యాపారం ఇప్పుడు నగరాలు, పట్టణాలకే కాక మండల కేంద్రాలు, గ్రామాలు, శివారు ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఏ కోణంలో చూసినా మంచినీటి పరిస్థితి రానురాను క్లిష్టంగా మారిపోతున్నది. భూగర్భజలాలమట్టాలు తగ్గడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. మరొకపక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల నుండి పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది.నీటి వృధాను కూడా అదుపు చేయలేకపోతున్నారు. పాలకులు చిత్తశుద్ధితో మంచినీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రజల్లో అవగాహన పెంచాలి. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాలి.

# రాజకీయ చక్ర'బంధం'లో దేవాలయాలు

**ధర్మకర్త అనే పదవి ఎంతపవిత్రమైందో, ఎంత ఉన్నతమైందో బాధ్యతాయుతమైందో చెప్పడం కోసమే ఈ కథ గుర్తుచేయాల్సి వచ్చింది. ఇది కథే అయినా ఇందులో ఉదత్తమైన నీతి ఉంది. దేవుని ఆస్తుల పట్ల ధర్మకర్తలు అనేవారు ఎలా ఉండాలో స్పష్టం చేస్తున్నది. చేతికి అంటిన నూనె తలకు రాసుకున్నందుకే కుక్క జన్మ సంప్రాప్తిస్తే దేవుడి సొమ్మును అక్రమంగా భోంచేసేవారికి కోట్లాదిరూపాయల దేవాలయ ఆస్తులను దిగమింగేవారు ఎంతటి హీనజన్మ ఎత్తుతారో ఊహించుకోవచ్చు. ఇప్పటికే దేవాలయ వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు, విరాళాలు, దానాలు, ముడుపులు, సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పెద్దలు ఒకసారి విజ్ఞప్తితో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

### ఒక్క మాట

భారతీయ సంస్కృతికి మారుపేరుగా, భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదారణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు నోచుకోక, కనీసం దీపం పెట్టే దిక్కులేక కళావిహీనంగా మిగిలిపోతున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్ట సంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయవ్యవస్థ పతనం మొదలైందని చెప్పొచ్చు.గతంలో ఎన్నో విదేశీ దాడులు ఎదుర్కొని మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్ల ఇప్పుడు స్వజనుల దోపిడీల నుండి బయటపడలేకపోతున్నారు. ఆస్తులను స్వాహా చేయడమే కాదు, హుండీలకు కూడా కన్నం పెడుతున్నారు. వందలాది సంవత్సరాల చరిత్రగల అపురూప శిల్పకళ ఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్త నిధుల కోసం మరొకపక్క నిరాటంకంగా తవ్వకాలు జరుగుతున్నాయి.ఇంత జరుగుతున్నా దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన దేవాదాయ శాఖ అవసరం మేరకు పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం.దేవాలయాలకు చెందిన భూములెన్ని? అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి?వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర అంశాల విషయంలో స్పష్టత లేదు. ఎన్నో దేవాలయ భూములకు సంబంధించి వివాదాలు దశాబ్దాల తరబడి న్యాయస్థానాల్లో నడుస్తున్నాయి. మూడేళ్ల క్రితం ఒక కేసు విషయంలో విచారణ చేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం దేవాలయాలకు దాత లిచ్చిన భూములకు దేవుడే యజమాని అంటూ పూజారికి ఎలాంటి యాజమాన్యపు హక్కులుండవని స్పష్టమైన తీర్పు వెల్లడించింది. ఆలయాల ఆస్తులు కొందరు పూజారులు అనధికారికంగా విక్రయించకుండా ఉండేలా మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆ మధ్య ఆదేశాలు ఇచ్చింది.ఆలయ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల నుంచి పూజారి పేరు తొలగించాలని రెండు సర్క్యులర్లను కూడా మధ్యప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసింది. దీనిపై కొందరు ఆ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లగా ఆ ఆదేశాలను కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ విచారణ చేసిన జస్టిస్ హేమంత్ గుప్త,జస్టిస్ ఎ.ఎస్ బోపన్నలతో కూడిన ధర్మాసనంఆలయ భూములకు యాజమాని దేవుడేనని స్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి రికార్డుల్లో ఓనర్‌షిప్ కాలంలో దేవుడి పేరు మాత్రమే ఉండాలని అలాగే అనుభవదారు కాలంలో కూడా దేవుడిపేరే ఉండాలంటూ తీర్పు చెప్పింది.ఆ తీర్పు ఆధారంగా గతంలో తెలంగాణ ప్రభుత్వం ఆదిశలో అడుగులు వేసి ఆలయ భూములకు దేవుడి పేరిట పట్టాదారు పాసుపుస్తకం రూపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకొని ఆనాటి దేవాదాయ శాఖామంత్రి ఆలయ భూముల పరిరక్షణ కోసం వాటిని ధరణి వెబ్‌సైట్‌లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో నిషేధిత జాబితాలో చేర్చాలని సూచించారు. దాదాపు రెండువేల ఆరువందల ఎకరాలకుపైగా భూమిని దేవుళ్లపేరుపై మార్చగలిగారు. కానీ కారణాలేమిటో,కారకులెవరో కానీ ఆ తర్వాత ఆ కార్యక్రమం అంత సజావుగా జరగడం లేదు. దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు పటిష్టమైన చట్టంలేదనే చెప్పొచ్చు. గతంలోకి వెళ్లితే దేవుళ్ల ఆస్తును కాపాడేందుకు భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసుకునేందుకు అధ్యయనం చేసి ఎంతో ముందుచూపుతో మనపెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పరిచారు.ఎలాంటి జీతభత్యాలు,లాభాపేక్షలు ఆశించకుండా దేవుడిసేవలో తరించాలనుకునే ఆశయాలున్న వారిని, భూవిరాళం సమర్పించుకునేవారిని ధర్మకర్తలుగా నియమించేవారు.వారు ఎంతో నీతినియమలు, నియమనిష్టలతో, భక్తి విశ్వాసాలతో, సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో అనుకరణీయంగా, ఆదర్శంగా ఉండేవారు. పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామరాజకీయాలు చోటు చేసుకోవడంతో ఆ ప్రభావం దేవాలయ వ్యవస్థపై కూడా పడింది. వ్యక్తిగత గుణాలు, దైవచింతన వంటివి పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయయులను, కార్యకర్తలను ధర్మకర్తల మండలిలో నింపడమే పనిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభమైనప్పటి నుండి దేవాలయవ్యవస్థ పతనం ఆరంభమైందని చెప్పొచ్చు. ఈ పదవులను ఉపయోగించుకొని తమ పరపతి పెంచుకునేవారు కొందరైతే, మరికొందరు ఆదాయవనరులుగా మార్చుకుంటున్నారు. దేవుడి భూములను ఆక్రమించుకొని స్వాహా చేసిన పెద్దలెందరో ఉన్నారు. కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు అన్యాక్రాంతమైపోయాయి. ధర్మకర్తల మండలి గురించి త్రేతాయుగం నాటి కథను ప్రస్తావించాల్సిన అవసరం ఉందేమోననిపిస్తున్నది. రావణ సంహరణ అనంతరం రాముడు ప్రజారంజకంగా పాలిస్తున్న కాలంలో రాజసభకు ఒక శునకం వచ్చి తన కాలిని సేనాధిపతి విరగగొట్టాడని ఫిర్యాదు చేసింది. దానిపై నిజనిర్ధారణ చేసి న్యాయం చేయాల్సిందిగా తన నమ్మిన బంటు ఆంజనేయ స్వామిని (వన్‌మెన్ కమిషన్) శ్రీరాముడు ఆదేశించాడు. ఆంజనేయుడు సంఘటనాస్థలానికి వెళ్లి విచారణ జరిపాడు. ఆపదలో ఉన్నవారిని కాపాడమనే రాజాజ్ఞ అమలు చేయడానికి తాను తొందరలో వెళ్తున్నానని ఆ సమయంలో రోడ్డుపై పడుకున్న కుక్కను పక్కకు జరగమని అభ్యర్థించినా లేవలేదని, ప్రధాని పక్కనుండి తీసుకువెళ్లే సమయంలో ఓ చక్రం శునకం కాలిమీదనుంచి పోయిందని, ఇందులో తాను కావాలని తప్పుచేయలేదని సేనాధిపతి తన వాదనను వినిపించాడు. అయితే అనారోగ్యం కారణంగా తాను లేవలేని పరిస్థితిలో ఉన్నానని శునకం ప్రతివాదనను విన్న ఆంజనేయుడు జరిగింది పొరపాటేనని, అందుకు శునకానికి వెయ్యి బంగారు నాణాలు సేనాధిపతి ఇవ్వాలని ఆంజనేయస్వామి కమిషన్ తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో ఏకీభవించని శునకం సుప్రీంకోర్టు (శ్రీరాముని కోర్టు)కు అప్పీలు చేసింది. కుక్కవాదనను విన్న శ్రీరాముడు శునకం బంగారు నాణాలు ఏమి చేసుకుంటుందని, దాని కాలు పూర్తిగా నయమయ్యేవరకు సేనాధిపతి స్వయంగా సేవలు అందించాలని తీర్పు చెప్పారు.దానికి కూడా శునకం ఇదేమి తీర్పు అంటూ పెదవి విరిచింది.ఇంకేమి శిక్ష వేయమంటావు?ఉరి వేయమంటావా?అని రాముడు ప్రశ్నించడంతో ఉరికూడా చిన్న శిక్షే అంటూ ఆ కుక్క బదులివ్వడంతో శ్రీరామచంద్రమూర్తి విస్తుపోయారు. తన కోర్టులో ఉన్న శిక్షల్లో అతిపెద్దది ఉరిశిక్ష మాత్రమేనని,అంతకంటే పెద్ద శిక్షేమీ లేదని, ఉంటే చెప్పు, ధర్మబద్ధమైతే తప్పకుండా వేస్తామని హామీ ఇచ్చారు. అయోధ్య శివారులో దేవాలయానికి ఈ సేనాధిపతిని ధర్మకర్తగా వేయండని అభ్యర్థించింది. ఇచ్చిన మాట ప్రకారం శిక్షవేసిన అనంతరం అలాంటి కోరిక ఎందుకు కోరావని,అందులో ఆంతర్యమేమిటని రాముడుశునకాన్ని ప్రశ్నించాడు. తాను గత జన్మలో అదే ఆలయ ధర్మకర్తనని, విధి నిర్వహణలో ప్రతిరోజూ సాయంత్రం దేవాలయంలో దీపారాధాన చేయాల్సిన బాధ్యత తనకు అప్పగించారని, ప్రమిదలో నూనె పోసేటప్పుడు చేతులకు నూనె అంటేదని, ఆ నూనె గోడలకు పూస్తే మరకలు అవుతాయనే ఉద్దేశ్యంతో తన తలకు రాసుకునేవాడినని,దేవుడి నూనె తలకు పూసుకున్న పాపానికి పరిహారంగా ఇప్పుడు తనకు ఈ జన్మ సంప్రాప్తించిందని కుక్క వివరించింది. ధర్మకర్త అనే పదవి ఎంత పవిత్రమైందో,ఎంత ఉన్నతమైందో బాధ్యతాయుతమైందో చెప్పడం కోసమే ఈ కథ గుర్తుచేయాల్సి వచ్చింది. ఇది కథే అయినా ఇందులో ఉదాతమైన నీతి ఉంది. దేవుని ఆస్తుల పట్ల ధర్మకర్తలు అనేవారు ఎలా ఉండాలో స్పష్టం చేస్తున్నది. చేతికి అంటిన నూనె తలకు రాసుకున్నందుకే కుక్క జన్మ సంప్రాప్తిస్తే దేవుడి సొమ్మును అక్రమంగా భోం చేసేవారికి కోట్లాదిరూపాయల దేవాలయ ఆస్తులను దిగమిం గేవారు ఎంతటి హీనజన్మ ఎత్తుతారో ఊహించుకోవచ్చు. ఇప్పటికే దేవాలయ వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు, విరాళాలు, దానాలు, ముడుపులు, సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పెద్దలు ఒకసారి విజ్ఞప్తితో ఆలోచించాలి. •

# మత్తుకు చిత్తవుతున్న యువత

గడప రఘుపతిరావు

ఉడుకు రక్తం, ఉక్కు నరాలతో ఉరకలెత్తే యువతరమే ఏ దేశానికైనా సహజ వనరులను మించిన బలమైనసంపద. యువత ఆరోగ్యంగా, పటిష్టంగా సక్రమమైన మార్గంలో ఉన్నప్పుడు ఆ దేశం అభివృద్ధి సాధించడం చాలా సులభం.మన దేశంతోపాటు ప్రపంచంలో అభివృద్ధి చెందిన,అభివృద్ధి చెందుతున్న దేశాలను తీసుకుంటే ఎక్కడైనా యువతరానిదే కీలక పాత్ర. అధిక శాతం యువ జనాభాతో ప్రపంచంలోనే నవ యువదేశంగా కీర్తించబడుతున్న మనదేశం అభివృద్ధి దిశగా సాగుతోంది. అయితే అద్భుతాలను సృష్టించాల్సిన ఈ యువ శక్తిఇప్పుడు మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల బారినపడి నిర్వీర్యంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా విద్యార్థి దశలో చెడువ్యసనాల బారినపడి, యువకులు, తమ బంగారు భవిష్యత్తును నాశనంచేసుకుంటున్నారు.కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో విచ్చలవిడిగా దొరుకుతున్న డ్రగ్స్, పెరిగిపోతున్న 'మద్యం' అలవాటు, వారి జీవిత గమ్యాన్ని పతనంవైపు నడిపిస్తున్నాయి. ఈమధ్య హైస్కూల్ స్థాయి విద్యార్థులు కూడా గంజాయికి అలవాటుపడ్డారనే వార్తను చూస్తే భావిభారత పౌరులుగా ఎదగాల్సిన యువతరం ఎటువైపు వెళుతుందో తెలియని పరిస్థితి ఉంది. మన తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలో ఇప్పుడుఅందరినీ ఆందోళనకు గురిచేస్తున్న విషయం'డ్రగ్స్' మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటేవీటికి అధిక శాతం మంది 'విద్యార్థులు' బానిసలుగా మారటం. సరదాగా స్నేహితులతో మొదలు పెట్టిన ఈ అలవాటు చివరకు వారిని బానిసలుగా మార్చి, పరువు ప్రతిష్టలను తీసి అర్ధాంతరంగా జీవితాన్ని కోల్పోయే పరిస్థితికి తీసుకువస్తుంది. విద్యార్థులకు యువకులకు డ్రగ్స్‌ను మొదట తక్కువధరలో ఇచ్చి, అలవాటు అయిన తర్వాత ఎక్కువ ధరలకు అమ్మడంతో వాటిని కొనే స్తోమత లేక దొంగతనాలకు అలవాటుపడి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించడానికి ప్రయత్నించి కటకటాల పాలైపోతున్నారు కొందరు యువకులు. కొన్నేళ్ల క్రితం వరకూ హైదరాబాద్ లాంటి పట్టణాలలో, కొన్ని విశ్వవిద్యాలయాలకు మాత్రమే పరిమితమైన డ్రగ్స్ భూతం ఇప్పుడు శరవేగంగా విస్తరించి పట్నం నుండి పల్లెలకు విస్తరించింది. ధనవంతులు, గ్లామర్ ఫీల్డ్‌లో ఉన్నవారికి, విశ్వవిద్యాలయాల్లో కొంత మందికి పరిమితమైన ఈ డ్రగ్స్ సంస్కృతి, గ్రామాల్లోకి, పాఠశాల విద్యార్థుల వరకు రావడమే అందరికీ ఆందోళన కలిగిస్తోంది. ఈ మధ్య గ్రామాల్లో కొందరు విద్యార్థులు గంజాయి సేవిస్తూ, అమ్ముతూ పోలీసులకు చిక్కడంతో డ్రగ్స్ వినియోగంతోపాటు గంజాయి వాడకమూ అధికంగా పెరిగిందనే అసలు విషయం బయటపడింది. కొందరు వ్యక్తులు ఉద్దేశ్యపూరకంగానే విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు చేయిస్తున్నారని, ఇటువంటి వాళ్ల వలలో చిక్కుకోకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలనీ తల్లిదండ్రులుకూడా ఎప్పటికప్పుడు పిల్లలను గమనిస్తూ ఉండడంవల్ల కొంతవరకైనా అరికట్టవచ్చునినిపుణులు అంటున్నారు. ఒక విద్యార్థి ఇంటినుంచి బయటకు వెళ్లిన దగ్గరనుంచి స్కూళ్లలో అతనేం చేస్తున్నాడు?స్నేహితులు ఎలాంటివారు? బయట ఏం చేస్తున్నాడు? ఇలాంటి విషయాలను తల్లిదండ్రులు అప్పుడప్పుడూ ఒక కంట కనిపెడుతూఉండాలి. పిల్లలపై నమ్మకం ఉంచడం ముఖ్యమేకానీ, పూర్తిగా పర్యవేక్షణ లేకుండా ఉండటం మంచిది కాదు. పిల్లలకుకష్టాలు తెలియకూడదని, అడిగిన వెంటనే, బైక్, పాకెట్‌మనీ ఇవ్వడంవల్ల విలాసవం తమైన లైఫ్ స్టైల్‌కు అలవాటు పడి, చాలా మంది విద్యార్థులు మరింత ఆనందంకోసం డ్రగ్స్, మద్యపానం, గంజాయి వంటి వాటికి బానిసలుగా మారుతున్నారు.ప్రస్తుత సమాజంలోవిద్యార్థులు, తల్లిదండ్రులు ప్రతీ క్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక చిన్న తప్పు అందమైన జీవితాన్ని నాశనం చేయకుండా ఉండాలంటే గంజాయి డ్రగ్స్, మద్యపానం వంటి వాటిని దగ్గరకు రానీయకూడదు. •

# ముంపు నిర్వాసితులకు న్యాయం చేయండి!

పులిరాజు

రాష్ట్ర రాజకీయం గత నాలుగు నెలలుగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారెజ్ (లక్ష్మీబ్యారేజ్) చుట్టూ తిరుగుతుంది. కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ చైర్మన్‌గా అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఎన్‌డిఎస్‌ఎల (నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ) వేసి దర్యాప్తునకు ఆదేశించింది ప్రభుత్వం. మేడిగడ్డ డ్యామ్, రోడ్డు 19,20,21 పిల్లర్లు పగుళ్లు రావడంతో ప్రమాదాన్ని ముందే గమనించిన ప్రభుత్వం అందులో ఉన్ననీళ్లను కిందికి వదిలిపెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. సుమారు 1850కోట్లతో నిర్మించిన మేడిగడ్డ బ్యారెజ్‌పగుళ్లు రావడం చాలా బాధాకరం. చాలా పెద్ద ఆర్థికపరమైన నష్టం కూడా. నదిపైన నిర్మించిన ఏ ప్రాజెక్టు అయినా ప్రమాదం ఏర్పడితే అందులో నీటిని నదిలోకి వదిలిపెట్టి,కొంత ప్రమాదం నుంచి బయటపడవచ్చు. కొంత సమయం తర్వాత దానిని పునర్నిర్మించుకోవచ్చు.ఆ నిర్మాణంతో కొంత ఆర్థికపరమైన నష్టం ఏర్పడుతుంది. కానీ గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతోనదులతో సంబంధం లేకుండా మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్, గౌరవెల్లి ప్రాజెక్టు, అంతగిరి ప్రాజెక్టు మొదలైనవి నిర్మించడం జరిగింది. మేడిగడ్డ ప్రాజెక్టు లాగా భూమి మీద నిర్మించిన రిజర్వాయర్లకు జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే ఎంత నష్టం వాటిల్లుతుందో ఊహకందదు. గజ్వేల్ సమీపంలో నిర్మించిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితులకు ఆర్/ఆర్ కాలనీలో ఇండ్లునాణ్యతకు ఆమడదూరంలో నిర్మించి నిర్వాసితులకు ఇస్తే వర్షం పడినప్పుడల్లా ఎప్పుడు కూలిపోయి చనిపోతామో అని బిక్కుబిక్కుమంటూ నిర్వాసిత ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారు. సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇండ్లు నిర్మించి చేతులు దులుపుకున్నారు. ఆఇండ్లు ఎప్పుడు కూలిపోతాయా అని భయపడుతున్నారు. అన్ని రిజర్వాయర్ ముంపు గ్రామాల్లో ప్యాకేజీలో, స్ట్రక్చర్ వ్యాల్యూ, ఇండ్ల కేటాయింపు, ఓపెన్ ప్లాట్ల పంపిణీలో ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు కోట్ల రూపాయలు చేతులు మారినట్లు నిర్వాసిత గ్రామ ప్రజలు అంటున్నారు. కాబట్టి కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు ఆర్ఆర్ కాలనీ ఇండ్ల నిర్మాణం, ఇండ్ల పంపిణీ, స్ట్రక్చర్ వ్యాల్యూ పంపిణీ, ఓపెన్ ప్లాట్ల పంపిణీపైన కూడా సిబిఐ చేత దర్యాప్తు చేయించి నిజమైన లబ్ధిదారులకు న్యాయంచేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో వివిధరిజర్వాయర్ల నిర్మాణంలో గ్రామాలను, ఆప్రజల అస్తిత్వాన్ని, అడ్రస్సును కోల్పోయిన నిర్వాసితులు చెట్టుకు ఒకరు పుట్టకొకరుగా చెదిరిపోయి ఊరు కాని ఊర్లలో బిక్కుబిక్కుమంటూ కూలీలుగా మారి జీవిస్తు



న్నారు. గత ప్రభుత్వం చాలా సందర్భాల్లో నిర్వాసితులు చేసిన త్యాగం వెలకట్టలేనిది. వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి వరకు అటెండర్ నుండి ఐఎఎస్ ఆఫీసర్ వరకుఅన్నారు. నిర్వాసితులకున్యాయంగా రావాల్సిన పరిహారాలను అడిగితే ప్రభుత్వాధికారులు,రాజకీయ నాయకులు వారిఆస్తి నుండి వాటా అడిగినట్లుగా నిర్వాసితులను ఇప్పటికీ అవమానిస్తున్నారు. ఇప్పటికీ నిర్వాసిత ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. మల్లన్న సాగర్ భూములను 2016లో సేకరించిన ప్రభుత్వం ఇప్పటికి కూడా న్యాయంగా రావాల్సిన నష్టపరిహారం రాక ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నామని ముంపు గ్రామాల ప్రజలు ఏడుస్తున్నారు. ముఖ్యంగా సిద్దిపేట జిల్లాలో సుమారు ముప్పైవేల ఎకరాల భూమిని సేకరించి నాలుగురిజర్వాయర్లను కట్టించారు.అందులో మల్లన్న సాగర్ 14 గ్రామాలు, కొండపోచమ్మ నాలుగు గ్రామాలు, గౌరవెల్లి ప్రాజెక్టు నాలుగు గ్రామాలు, రంగనాయక సాగర్ ఒక గ్రామంపూర్తిగా సుమారు 10వేలకుటుంబాలకున్యాయంగా రావలసిన నష్టపరిహారం ఇవ్వకుండా గత ప్రభుత్వం నమ్మించి బలవంతంగా పోలీసులను పెట్టించి వారి ఊర్లను ఖాళీ చేపించినారు.ఇప్పటికి కూడా ఆయా ముంపు గ్రామాల ప్రజలపైన కేసులు కొనసాగుతూనే ఉన్నాయి.మల్లన్న సాగర్ లాంటి రిజర్వాయర్లో బాధితులు వారికి న్యాయంగా రావలసిన నష్టపరిహారం కోసం కోర్టులో కేసులు పెడితే వారిని గత ప్రభుత్వం ద్రోహులుగా పరిగణించారు. అంతేకాకుండా రంగనాయక సాగర్,కొండపోచమ్మ సాగర్‌లో ఎకరాకు 12 లక్షల రూపాయల చొప్పునచెల్లించి,మల్లన్నసాగర్‌లో మాత్రం ఎకరాకు ఆరులక్షల రూపాయలు ప్రభుత్వంఇచ్చింది. భూమి విలువ కూడా సగానికిసగం తక్కువచేసి ఇచ్చిమల్లన్న సాగర్ నిర్వాసితులకు అన్యాయంచేసింది. అన్ని రిజర్వాయర్ల నిర్వాసిత కుటుంబాలకు ఆర్ఆర్ ప్యాకేజీలు, ఇండ్లు,ఇంటివెనకాల ఉన్న భూములకు, ఇంకా పరిహారం రావాల్సి ఉంది. అరవై ఐదు సంవత్సరాల నిండినఒంటరి మహిళలు ఒంటరి పురుషులకు ప్యాకేజీలు, అడుగులున్న ఇప్పటికీ ఇవ్వడం లేదు. నష్టపరిహారం రాక కొంతమంది మతిస్థిమితం కోల్పోయి వివిధ ప్రదేశాల్లో చనిపోయారు. కొంతమంది యువకులు మద్యానికి బానిసఅయ్యారు.గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పరిధిలో ఆర్ఆర్ కాలనీలో నిర్మించిన అందులో గుడి, బడి,స్మశాసన వాటిక కూడా ఇప్పటికీ నిర్మించలేదంటే అతిశయోక్తికాదు. 2016జులైలో ఇప్పటి ముఖ్యమంత్రి మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన యేటిగడ్డ కిష్టాపూర్‌లో రెండు రోజులు ముంపు గ్రామాలకు సంఘీభావంగా ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రెండుపంటలు పండే భూములను తీసుకోవద్దని,ఒకవేళ ప్రభుత్వం గనుకభూములను తీసుకుంటే బహిరంగ మార్కెట్ ధరలు ప్రతిఎకరానికి ఇవ్వాలని నిరాహారదీక్ష చేశాడు.కాబట్టి అన్నిముంపు గ్రామాల బాధితులు మా బాధలన్నీ ముఖ్యమంత్రిగారికి తెలుసు కాబట్టి ఇప్పటికైనా న్యాయంగా రావలసిన పూర్తినష్టపరిహారం,కొండ పోచమ్మ,రంగనాయకసాగర్‌లో భూములకు 12లక్షలు చెల్లించిన విధంగా మల్లన్న సాగర్ భూములకు కూడా 12లక్షలు పరిహారం ముఖ్యమంత్రి ఇస్తారని,ముంపు గ్రామాల ప్రజలపైన పెట్టిన కేసులు బేషరతుగా ఎత్తివేస్తారని, అన్ని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని ఆశతో ఉన్నారు. •

ఒక ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచుకున్న ప్రయోజనం నుంచి వెనకంజ వేయవద్దు.



షేక్‌స్పియర్

చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



### ఓటు వేయడం తప్పనిసరి

త్వరలో జరగనున్న పోలింగ్‌లో పాల్గొనే తొలిసారి ఓటు వేసే ఓటర్లుకీలకం కానున్నారు. ఓటువేయనున్న మొత్తం ఓటర్ల సంఖ్య 97.8 కోట్లు. కాగా అందులో కొత్త ఓటర్లే 1.90 కోట్లు ఉన్నారు. దీనిని బట్టి చూస్తే తొలిసారి ఓటు వేసే యువభారతం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయనున్నారని తెలుస్తోంది.తొలిసారి ఓటుహక్కు పొందిన యువత తమఓట్లను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ నాయకులను పార్లమెంటుకు ఎన్నుకొని 18వ లోక్‌సభకు పంపించడం ద్వారా తమ కోరికలు, ఆశయాలు నెరవేర్చే నాయకులను ఎన్నుకోగలిగితే ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామ్య దేశంగానిలువవచ్చు. కాబట్టి యువత స్తబ్దత వీడి వచ్చే ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న యాచక వృత్తి

రోజురోజుకు యాచక వృత్తిలోకి యధేచ్ఛగా ప్రవేశిస్తున్నారు. అన్ని అంగాలు సక్రమంగా ఉన్నప్పటికీ చాలా మంది బిచ్చం ఎత్తుతున్నారు. ఇలా బిచ్చగాళ్ల మాదిరి చాలా మంది అవతా రం ఎత్తుతున్నారు. ఈ వృత్తిలోకి వస్తున్న వారిని అధికారులు ప్రత్యేక నిఘాలో ఉంచాలి. అన్ని అంగాలు సక్రమంగా ఉన్న వారు ఈ వృత్తిలో ఉండకుండా వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలి. ఈవృత్తిని కొద్దిమంది మానేసి స్వయం కృషితో బతికితే చాలా బాగుగా ఉంటుంది. ఏకారణం లేకుండా ఎవరు కూడా యాచకవృత్తిలోకి రాకుండా సంబంధిత అధికారులు చూడాలి.

-బి.అరుణ, గద్వాలజిల్లా

### ఉపాధి కల్పించాలి

వివిధ నేరాలు చేసి కారాగారాల్లో శిక్షను అనుభవిస్తోన్న ఖైదీల పరిస్థితి ప్రస్తుతం చాలా దయనీయంగా మారింది. పోలీసు అధికారులు అనవసరంగా వ్యక్తులను అరెస్ట్ చేయరాదని,మేజిస్ట్రేట్లు, ప్రాథమిక విచారణ జరపకుండా రిమాండ్‌విధించరాదని పేర్కొంది.కానీఇవేవి మనదేశంలో ఉన్న జైళ్లల్లో అమలు కావడం లేదు.అలాగే వీరు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంలో ఉపాధి కల్పించే అంశాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వడం, దూరవిద్య విధానంలో విద్యార్హతలు సాధించేలా ప్రోత్సహించాలి.

-ఎన్.రాజేష్, శంషాబాద్

### ఎవరు మంచివారు? ఎవరు చెడ్డవారు!

కొందరి మొహాల్లో అసలు నవ్వేకనబడదు. నవ్వటం అంటే ఏంటోతెలియని వారుఎప్పుడూ మోహంమాడ్చుకొని ఉంటారు. ఇంకొందరు తమ మొహంలో కోపాన్ని కనబరుస్తూ దగ్గరికి వెళితే కొడతారేమో అన్నట్టుగా ఉంటారు. మరికొందరు భారీ శరీరంతో బారెడు గడ్డం మీసాలతో కఠినమైన చూపులతో కసాయి కనకయ్యల్లా సినిమాల్లో విలన్ పక్కన ఉండే రౌడీ, గుండాల్లా ఉంటారు. ఇలాంటి వారే కాక చూడ్డానికి అందంగా, మంచివారిలాగా మొహంపై చక్కని చిరునవ్వుతో సంస్కారవంతులుగా కొందరు ఉంటారు. ఇలాంటి మొహాలలోని భావాలని, ఆకారాలని చూసి వారుమంచివారో, చెడ్డవారో అనుకోకూడదు. ఓటు వేయడానికి ఇవేమీ కాదు అనర్హం.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ధూమపానాన్ని నిషేధించాలి

ఈ మధ్యకాలంలో ధూమపానం, మద్యం, గుట్కా, గంజాయి దురలవాట్లకు లోనైన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా యువత ఈ దురలవాట్లకు బలై తమ ఆరోగ్యాలను, జీవితాలను పాడుచేసుకుంటున్నారు. యువత ఒకరిని చూసి మరొకరు ఈ అలవాట్లను నేర్చుకుంటున్నారు. ఇదో ఫ్యాషన్‌గా తయారైంది. ఈదురలవాట్లను తగ్గించేందుకు మార్కెట్‌లోకి గుట్కా, గంజాయి ఇతరమత్తు పదార్థాలను నిషేధించాలి. ప్రభుత్వం నిషేధించినా కొన్ని చోట్ల అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికడితే తప్ప ఈ మత్తు పదార్థాల నుండి యువతను దూరం చేయలేం.

-టి. రమణ, అక్కరాపల్లి

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంత కం కలిగిస్తున్నవాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది.ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, యుద్ధ సామాగ్రి తయారీలో వినిపించే ఘోర మైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయా ణించాలంటే వాహనాల సైలెన్సర్లరోద,చాలాప్రదేశాల్లో ఎయి ర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించు కోవడంలేదు.శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు.

-జి. వేణు, హైదరాబాద్

### ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# గుంటూరు వార్త



## లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన పేట వైకాపా నేతలు

చిలకలూరిపేట, మార్చి29, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త, ఎపిఐడిసి మాజీ డైరక్టర్ మల్లెల రాజేష్‌నాయుడు, యడ్లపాడు జడ్‌పిటిసి ముక్తావాసు, చిలకలూరిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, ఆరుగురు వైసిపి కౌన్సిలర్లు, వివిధ హోదాలలో ఉన్న పార్టీనాయకులు టిడిపిలో చేరగా వారికి నారా





లోకేష్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మొత్తం రాజేష్‌నాయుడుతో పాటు నియోజకవర్గానికి చెందిన 25మంది కీలకనేతలు వైసిపికి రాజీనామా చేసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో మున్సిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, తులం సుధాకర్, చెవిటిగంటి పార్వతీదేవి, బిట్రా రాజేంద్ర ప్రసాద్, షేక్ జమీల, జాలాది సుబ్బారావులు ఉన్నారు. కాగా బేరింగ్ మౌలాలి కౌన్సిలర్‌తో పాటు వైసిపి మైనారిటి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వైసిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకులు పంగులూరి వెంగళరాయుడు, వైసిపి సీనియర్ నాయకులు గాలి బుచ్చయ్య, వైసిపి బిసిసెల్ పట్టణ అధ్యక్షుడు గుంజి వీరాంజనేయులు, వైసిపి ముఖ్యనాయకులు యంవి రత్నారెడ్డి, కట్టుబడివారిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, వైసిపి మహిళా విభాగం పట్టణ అద్యక్షురాలు యాదల సుజాత, బుక్కాపురం గ్రామ సర్పంచ్ అల్లం ఆంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు రామిశెట్టి తాండవేశ్వరరావు, తోట సీతయ్య, గుంజి బాజీ, విద్యార్ధి విభాగం నాయకులు నాగూర్, ఇక్బాల్, గౌస్ తదితరులు వైసిపినుంచి టిడిపిలో చేరారు.

**వైసిపి పార్టీని తరిమితరిమి కొడతాం : మల్లెల రాజేష్‌నాయుడు**

లోకేష్ సమక్షంలో హైదరాబాద్‌లో వైసిపినుంచి టిడిపిలోకి చేరిన అనంతరం మల్లెల రాజేష్‌నాయుడు విలేకరులతో మాట్లాడుతూ విడదల రజిని మంత్రి అయ్యాక చిలకలూరిపేట నియోజకవర్గంలో పేదల కడుపుకొట్టే విధంగా వ్యవహరించారని అన్నారు. అదేవిధంగా భూదందాలు, అరాచకాలు, అక్రమాలు చిలకలూరిపేటలో రాజ్యమేలుతున్నాయని అన్నారు. ఇది చూసిన ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తే అప్పుడు విడదల రజినిని ఎన్నికలలో ఓడించి గుణపాఠం చెపుదామని అనుకున్నారు. కానీ చిలకలూరిపేటలో ఆమె చేసిన అవినీతి, అరాచకాలు గురించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రిపోర్ట్ చేరడంతో ఆమెను ఇక్కడనుంచి గుంటూరుకు పంపించారు. గుంటూరు పశ్చిమంలో కూడా పోటీచేస్తూ చిలకలూరిపేటలో కూడా పెత్తనం చేయాలని, లేనిది ఉన్నట్లుగా సృష్టించి ప్రజలకు పచ్చి అబద్దాలు చెప్పి మోసం చేయాలని మంత్రి చూస్తున్నారని, అయినా ప్రజలు అది నమ్మే పరిస్దితులలో లేరని అన్నారు. ఎట్టి పరిస్దితులలో వైసిపిని గెలవనీయకుండా నా వంతు కృషి చేస్తానని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రతిచోట వైసిపి జెండా లేకుండా చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. టిడిపి ఆవిర్భావదినోత్సవం రోజున తెలుగుదేశం పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. చిలకలూరిపేటలో ఉమ్మడి టిడిపి అభ్యర్ది ప్రత్తిపాటి పుల్లారావును ఈ ఎన్నికలలో అఖండ విజయం చేకూరేదానికి కృషిచేస్తానని లోకేస్ సమక్షంలో రాజేష్‌నాయుడు తెలియచేశారు. నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్, ప్రజల భవిష్యత్ బాగుంటుందని రాజేష్‌నాయుడు తెలిపారు.

## క్రీస్తు శిలువ యాత్ర ప్రదర్శన

### సాగరమాత ఆలయంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

విజయపురిసౌత్, మార్చి 29 ప్రభాతవార్త: గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకొని స్థానిక సాగరమాత దేవాలయంలో యేసుక్రీస్తు సిలువయాత్ర ప్రదర్శన పలువురిని కంటతడి పెట్టించింది. లోకములోని సమస్త మానవాళి పాపాలను తొలగించేందుకు కల్వరిగిరిలో సిలువను భుజం మీద మోసుకుంటూ యేసుక్రీస్తు పడిన కష్టాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ దృశ్యాలను చూసిన భక్తుల మనస్సు చలించాయి. యేసు సిలువ యాత్రలో 14 స్థానాల్లో హేరోదు రాజు, పిలాతు ఇచ్చిన మరణతీర్పు, రాజభటులు, యేసుపై సిలువను మోయించడం, కన్నతల్లి మేరిమాత ఎదురుపడటం, వేరోనికమ్మ యేసు ముఖాన్ని తుడవటం, జెరూసలెం స్త్రీలు ఎదురుపడి విలపించడం, యేసును సిలువకు బంధించి కొరడాలతో కొట్టడం, సిలువ వేసిన యేసు దించడం, సమాధిలో పెట్టే సన్నివేశాలు కంటతడి పెట్టించాయి. పశ్చాత్తాపపడటం, పాపక్షమాపణ పొందడం యేసు సిలువయాత్రలో చోటు చేసుకున్నాయి. యేసుక్రీస్తు పాత్రను దుగ్గెంపూడి సుభాష్‌రెడ్డి రక్తి కట్టించారు. అనంతరం దేవవాలయంలో ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ దివ్యబలిపూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులనుద్దేశించి ప్రసంగించారు. శుభశుక్రవారం అంటే సమస్త మానవాళి పాపక్షమాపణ కోసం యేసుక్రీస్తు ప్రభువు సిలువలో మరణించిన రోజునే గుడ్‌ఫ్రైడేగా జరుపుకుంటారన్నారు. యేసు చూపిన ప్రేమమార్గం అత్యున్నతమైనదన్నారు. సాగరమాత ఆలయంలో వేలాదిగా భక్తులు ఉపవాస దీక్షలలో పాల్గొన్నారు. 40 రోజులపాటు మాలలు ధరించిన భక్తులు ప్రార్థనల అనంతరం మాలలు విరమించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు డి.ఇన్నారెడ్డి, జెక్కిరెడ్డి, చిన్నపరెడ్డి, శౌర్రాజు, కట్టా రాజు, శౌరిబాబు, ఎం.మరియదాసు, చందు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీఆర్‌డీసీ ప్రవేశ దరఖాస్తులకు గడువు పెంపు



విజయపురిసౌత్, మార్చి 29 ప్రభాతవార్త: స్థానిక ఏపీఆర్‌డీసీ కళాశాల మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు తేదీని పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వైఎన్ఎస్ చౌదరి శుక్రవారం తెలిపారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 5వ తేదీకి పొడిగించినట్లు పేర్కొన్నారు. ఏపీఆర్‌డీసీ సెట్-2024కు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఏప్రిల్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఏపీఆర్‌జేసీ, ఏపీఆర్ స్కూల్స్‌లో ప్రవేశాలకు కూడా ఏప్రిల్ 5వ తేదీకి పొడిగించినట్లు చెప్పారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 25న మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లా కేంద్రాల్లో ఈపరీక్షలు జరుగుతాయన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి టిడితోనే సాధ్యం

దుర్గి, మార్చి 29, ప్రభాతవార్త :రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి పార్టీతోనే సాధ్యమవుతుందని మాచర్ల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్ధి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం దుర్గి మండలంలో జనసేన, బిజెపి నాయకులతో కలసి టిడిపి నాయకులు పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ముందుగా తెలుగుదేవం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దుర్గిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్యాంరాజుపురంలో ఇంటింటికి తిరిగి రానున్న కాలంలో తమ పార్టీ అందించే పథకాలను వివరిస్తూ తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామానికి వచ్చిన నాయకులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ధర్మవరం, రాజానగర్ గజాపురం, లక్ష్మీపురంతండా, కోలగొట్ల గ్రామాలలో పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. కోలగొట్లలో పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిరుమామిళ్ళమధుబాబు, యాగంటి మల్లిఖార్జునరావు, మేకల దాసు, సింగు నాగేశ్వరరావు, దుగ్గెంపూడి జానకిరామయ్య, జనసేన నాయకులు పులిహరి, తోటకూర శ్రీనివాసరావు, రామాంజనేయులు, బిజెపి నాయకులు వెలిదండి శ్రీనివాసరావు, జక్కా సీతారామయ్య, ఆయా గ్రామాల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## గోశాలను సందర్శించిన వాసుదేవానంద్ సరస్వతి మహారాజ్

మంగళగిరి, మార్చి 29, ప్రభాతవార్త : శ్రీమద్ జ్యోతిష్ పీఠాధీశ్వర్ జగద్గురు శంకరాచార్య శ్రీస్వామి వాసుదేవానంద్ సరస్వతి మహారాజ్ శ్రీవారి దర్శనం కోసం తిరుమలి వెళుతూ పాతూరి నాగభూషణం ఆహ్వానం మేరకు గురువారం గుంటూరు జిల్లా ఉండవల్లి కరకట్ట రోడ్డులోని అతిధి గృహానికి విచ్చేశారు. రాత్రికి అక్కడే విశ్రాంతి తీసుకునా న్నరు. శుక్రవారం ఉదయం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకొని... అనంతరం గుంటూరు జిల్లా మంగళగిరి మండలం పెద్దవడ్లపూడిలోని పాతూరి నాగభూషణం గోశాలను సందర్శించి గోవులకు ఆహారం అందించారు. ఈ సందర్భంగా వారి రాక తెలుసుకునన బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరీ గోశాలకు వచ్చి స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా ఈ కార్యక్రమంలో రామినేని ఫౌండేషన్ చైర్మన్ ధర్మప్రచారక్, గోలగాని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికృష్ణ, వేణు, శ్రీనివాసరావు, రామభక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.



## సాంకేతిక కారణాలతో ఈవిఎంల తరలింపు వాయిదా



గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 29, ప్రభాతవార్త : రాష్ట్ర ఎన్నికల సంఘం గుంటూరు నగరపాలక సంస్థ కేటాయించిన ఈవిఎంలను బాపట్ల జిల్లా నుంచి గుంటూరు నగరపాలక సంస్థకు శనివారం అందించే ప్రక్రియ సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడిందని, తరలింపు తేది ఖరారైన వెంటనే ముందుగా తెలియజేస్తామని నగర కమీషర్ కీర్తి చేకూరి శుక్రవారం తెలిపారు.

## రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణకు సత్కారం

గుంటూరు కల్చరల్, మార్చి 29, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై రామరాజు ఫౌండేషన్, యువకళావాహిని సంయుక్తాధ్వర్యంలో సారిపల్లి కొండలరావు సారథ్యంలో శుక్రవారం ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణకు సత్కార సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు యువకళావాహిని అధ్యక్షుడు లంకా లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర శాసనసభ పూర్వ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, మిర్చియార్డు పూర్వ అధ్యక్షుడు మన్నవ సుబ్బారావు, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమి అధ్యక్షుడు డోగిపర్తి శంకరరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య, రామరాజు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, జి.మల్లికారునరావు, డి.తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొని గుమ్మడి గోపాలకృష్ణను ఘనంగా సత్కరించారు. సభలో గుమ్మడి గోపాలకృష్ణ, వివిధ పౌరాణిక నాటకాల్లోని పద్యాలను రాగయుక్తంగా ఆలాపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



## మానవాళి పాపపరిహారార్థమై యేసుక్రీస్తు శిలువ మరణమే శుభ శుక్రవారం

--ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ క్రైస్తవ వ్యవహారాల సలహాదారులు ఫాదర్ మద్దు బాలస్వామి

గుంటూరు విద్య, మార్చి 29, ప్రభాతవార్త : కత్తితోసాధ్యం కానిది కరుణతో సాధించగలం. కక్షతో సాధించలేనిది క్షమాభిక్షతో సాధించగలం అన్న ఏసుక్రీస్తు పలికిన మాటలను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలని మానవాళి పాపపరిహారార్థమై యేసుక్రీస్తు తన విలువైన ప్రాణాన్ని శిలువపై అర్పించిన త్యాగాన్ని గుర్తుచేసుకునే సందర్భమే శుభ శుక్రవారం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ వ్యవహారాల సలహాదారు ఫాదర్ మద్దు బాలస్వామి అనా న్నరు. స్థానిక పెద్దపలకలూరు ఆర్‌సిఎం చర్చిలో శుక్రవారం జరిగిన గుడ్‌ఫ్రైడే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు చెప్పిన మార్గం ముఖ్యంగా నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుమి వాక్యానుసారంగా ప్రతి ఒక్కరూ సమాజంలోని ఆపదలో ఉన్న వారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగాలన్నారు. యేసుక్రీస్తు శిలువలో మరణించి ఈ లోకంలోని మానవుని యొక్క పాప పరిహార్థం కోసం తన ప్రాణాన్ని అర్పించడం దాని గుర్తుగా జరుపుకునే గుడ్ ఫ్రైడేను అనేకమంది క్రైస్తవులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం ఒక మంచి సాంప్రదాయం అని తెలిపారు. ముఖ్యంగా ఏసు ప్రభు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. మానవజాతి బాగుకోసం యేసు శిలువ మరణం చెందారన్నారు. ఈ సందర్భంగా ఫాదర్ మద్దు బాలస్వామి శిలువను తన భుజాలపై వేసుకొని కొంతదూరం మోశారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘస్తులు, సంఘ పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం

ఎ కొండూరు, మార్చి 29, ప్రభాత'వార్త' : తెలుగుదేశం 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు రాష్ట్ర టిడిపి మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం ఫైజాన్ శుక్రవారం మీడియా




సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసి పార్టీకి అండగా నిలిచిన పార్టీ సీనియర్ కార్యకర్తలను విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, విజయవాడ మాజీ మేయర్ కోనేరు శ్రీధర్ టిడిపి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ లీడర్ దివంగత జనాబ్ ఎస్‌ఎ బాషా తనయుడు ఎస్‌ఎం ఫైజాన్‌కు శాలువా కప్పి కేశినేని శివన్న (చిన్ని) ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మైనార్టీ సోదరులు యజ్దాని, జావీద్, నోమాన్, లుక్‌మాన్, గుఫ్రాన్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 536వ ఉరుసు



పెదకాకాని, మార్చి 29, ప్రభాతవార్త: పెదకాకాని, గ్రామంలో వేంచేసియున్న శ్రీ హజరత్ సయ్యద్‌బాజీ షాహిద్ ఆవులియా బాబా వారి 536వ, ఉరుసు మహోత్సవం ఏపి రాష్ట్ర వక్ఫ్‌బోర్టు వారిచే అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దర్గా కార్యనిర్వహణిధికారి ముక్తార్ భాష, అసిస్టెంట్ సెక్రటరీ ఆదాం షఫీలు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూగతంలో భక్తులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడే వారిని అన్నారు. ప్రస్తుతం ఉన్నతాధికారుల సహయ, సహకారాలతో సుమారు రూ.రెండుకోట్లతో దర్గాచుట్టూ ప్రహరీ, దర్గా నుండిగేటు వరకు సీసీరోడ్డు నిర్మాణం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా పెదకాకాని కెనరా బ్యాంక్ వారి సహకారంతో జనరేటర్ అందించినట్లు తెలిపారు. సుమారు 1000 మంది భక్తులు విశ్రాంతి తీర్చుకొనుటకు షెడ్డు, మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలకు స్థానపు గదులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉన్నత అధికారులు ఇంకా సహయ సహకారాలు అందించే సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు గదులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దర్గాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన సాయిశక్తుల కృషి చేస్తాన్నారు. ఏప్రిల్8సోమవారం సాయంత్రం చాందిని అలంకారం రాత్రి గం.10లకు బాబావారి గంధం, గుర్రంపై ఊరేగింపుగా బయలుదేరునని తెలిపారు. మంగళవారం సాయంత్రం గం.3లకు భక్తులకు దృష్టిలో పెట్లుకొని ఏర్పాట్లు అన్నీపూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం ఉరుసు మహోత్సవము గోడపత్రికను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో దర్గా సిబ్బంది సత్తార్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వజనుల పాప ప్రాయశ్చిత్త నిమిత్తం సిలువ వేయబడ్డ క్రీస్తు



పెదకాకాని, మార్చి29ప్రభాతవార్త: ఏసుక్రీస్తు సర్వజనులను ప్రేమించి వారి పాప ప్రాయశ్చిత్త నిమిత్తం సిలువ వేయబడ్డాడని ఫాదర్ రెవరెండ్ పూదోట నవీన్ అన్నారు. శుక్రవారం గుడ్‌ఫైడే సందర్భంగామండల పరిధిలోని నంబూరు గ్రామంలో యేసు పవిత్రహృదయ క్షేత్రం ఆర్.సి.ఎం చర్చి నందు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా యేసు శిలువ మార్గం 14స్థలాలలో ఏసుప్రభు మానవాళి కోసంఅనుభవించిన కష్టాలు, నష్టాలు, బాధలు, శ్రమలు ఏవిధంగా అనుభవించారనేది రూపకము ద్వారా మేళతాలతో ప్రజలకు తెలియజేసే విధంగా విశ్వాసులు అనుసరించగా పాదయాత్ర ప్రదర్శన ద్వారా ప్రజలకు తేలియాజేశారు. అనంతరం చర్చి ప్రాంగణంలో అధికసంఖ్యలో విశ్వాసులకు దీక్షాపరులకు, సంఘ సభ్యులకు, ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా చర్చి కన్వీనర్ డాక్టర్ కూచిపూడి మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించినట్లు, సహకరించిన సంఘ పెద్దలు, విశ్వాసులకు, దీక్షాపరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్య క్రమంలో దీక్షపరులు, సంఘస్తులు, విశ్వాసులు, దళసభ్యులు, .ర్చిపెద్దలు, డెక్కన్ థామస్ తదితరులు పాల్గొన్నారు.

## వాక్ స్వాతంత్ర్యంపై పెరుగుతున్న అసహనంపై ఆందోళన

గుంటూరు కల చరల్, మార్చి 29, ప్రభాతవార్త : ఇటీవల కాలంలో పెరుగుతున్న మతపరమైన అసహన సంస్కృతికి అనుగుణంగా ఒకప్రణాళిక ప్రకారం రూపొందించ బడిన కొన్ని మతోనా్మదశక్తులు సోషల్ మీడియాని, ఇతర సాధనాలను దుర్వినియోగం చేస్తూ స్త్రీల పట్ల అశ్లీలమైన అసభ్యకరమైన భాషను వాడటంపట్ల అవగాహన సంస ఆందోళన వ్యక్తం చేస్తుంది. భారత రాజ్యాంగలోని ఆర్టికల్ దేశ పౌరులందరికీ వాక్ స్వాతంత్ర్యాన్ని ఇచ్చిందని, ఫలానా విధంగా అభిప్రాయాలు వ్యక్త పరచకూడదని, ఫలానా విధంగానే బ్రతకాలనటం రాజ్యాంగ విరుద్దమని ప్రాథమిక హక్కుని ప్రభుత వ్వంతోపాటు ఎవరూ హరించడానికి వీల్లేదని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. ఈ విధంగా దాడులకు, బెదిరింపులకు పాల్పడేశక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసులను అవగాహన సంస్థ కోరుతుంది.

## వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 29, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏకమొత్తంగా చెల్లించిన వారికి కల్పించిన వడ్డీ రాయితీ గుడువు ఈనెలాఖరు వరకే ఉందని, పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏప్రిల్ 1నుంచి పన్నుపై వడ్డీ జమ అవుతుందని నగర కమీషనర్ కీర్తి చేకూరి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నెలాఖరు వరకు వేచి చూడకుండా ముందుగానే పన్ను చెల్లించాలని, నెలాఖరులో సర్వర్‌లో సాంకేతిక సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 1నుంచి పన్ను పై వడ్డీ యధావిధిగా జమ అవుతుందని, బకాయిదార్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని తెలిపారు. పన్ను చెల్లింపుదార్లకు వీలుగా శెలవురోజుల్లో కూడా జిఎంసీ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లోని క్యాష్ కౌంటర్లతోపాటుగా, భారత్‌పేటలోని 140, పెద్దపలకలూరు రోడ్డులోని 106, వసంతరాయపురం మెయిన్‌రోడ్డు లోని 148వార్డు సచివాలయాల్లోని క్యాష్ కౌంటర్లు ఉదయం 8నుంచి రాత్రి 8గంటల వరకు పనిచేస్తాయన్నారు. కావున నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తిపన్ను, నీటిపన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్‌లు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## 31న అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, మార్చి 29, ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 15సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం "చర్మవ్యాధులు-చికిత్స-ధ్యానం ద్వారా మంచి ఆరోగ్యం" అంశాలపై సభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. మార్చి 31 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభలో ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ పి.వి.కే.ఆర్.రామకృష్ణ, యోగా ధ్యాన నిపుణులు వి.వి.రావ్‌లు ప్రధాన వక్తలుగా పాల్గొంటారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరుకావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## నేడు మహిళా ఖైదీల జీవితాలపై వెలువడిన ఉరివార్డు నుండి పుస్తక పరిచయ కార్యక్రమం

గుంటూరు కల్చరల్, మార్చి 29, ప్రభాతవార్త : ఇటీవల విడుదలైన పుస్తక ప్రియుల విశేషాదరణ పొందుతున్న సుధా భరద్వాజ్ రచన "ఉరి వార్డునుండి" పుస్తక పరిచయ కార్యక్రమాన్ని గుంటూరు నగరంలోని మూడు సాహితీ సంస్థలు కలసి ఏర్పాటుచేస్తున్నాయి. యరవాడ జైలులో ఉన్న మహిళా ఖైదీల జీవితాలపై మానవీయ కథనాలతో వెలువడిన ఈ పుస్తక పరిచయ కార్యక్రమాన్ని బుక్ లవర్స్ రీడర్స్ క్లబ్, మనమంచి పుస్తకం, పూలే, అంబేద్కర్, పెరియార్ ఫౌండేషన్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. మార్చి 30 శనివారం సాయంత్రం 5గంటలకు స్థానిక బ్రాడీపేట 2/6లోని యుటిఎఫ్ కార్యాలయంలో " ఉరి వార్డు నుండి" పుస్తక పరిచయాన్ని విరసం నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ చేస్తారని, ఉపన్యాసకులుగా ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, పుస్తక అనువాదకురాలు కె.ఉషారాణి, ఉపాధ్యా నాయకులు ఎస్‌కె షకీలాబేగం పాల్గొంటారన్నారు. మంచి పుస్తకాలను ఆదరిస్తున్న పుస్తక ప్రియులందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తిచేస్తుంది.

## గుడ్‌ఫ్రైడే రోజు ఐ ఫౌండేషన్ సామాజికసేవ

గుంటూరు విద్య, మార్చి 29, ప్రభాతవార్త : గుడ్ ఫ్రైడే రోజున ఖ్వాజా మొహినుద్దీన్ చిష్తి ఐ ఫౌండేషన్ ప్రధాన కార్యాలయం కొత్తపేటలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేసినట్లు ఫౌండేషన్ ప్రెసిడెంట్ షేక్ బాజిత్ భాషా తెలిపారు. నిరుపేదలకు రేషన్, నిత్యావసర వస్తువులను అందించి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాజిత్ భాషా మాట్లాడుతూ ఫౌండేషన్ స్థాపించిన దగ్గర నుండి ఇప్పటివరకు అనేక సామాజిక సాంఘిక సేవా కార్యక్రమాలను ప్రజానీకానికి అందించామని పేర్కొన్నారు. ఖ్వాజా మొహినుద్దీన్ చిష్తి ఐ ఫౌండేషన్ మరింతగా పేద ప్రజలకు సేవలందించటానికి సహృదయులైన దాతల సహకారం, సహాయం చేయూత కూడా ఎంతో అవసరమని తెలిపారు. సేవా భావంతో ముందుకు వచ్చి ఫౌండేషన్‌కు విరాళాలు అందించాలనే దాతలు కెఎంసీఈ ఫౌండేషన్ డాట్ కామ్ వెబ్‌సైట్ ద్వారా విరాళాలు పంపి దాతృత్వాన్ని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ షేక్ ఫర్హాన్, జాయింట్ సెక్రటరీ షేక్ నసీమా, సభ్యులు పి.రత్నాకర్, ఇమ్రాన్, వాసు, ట్రెజరర్, వాణి తదితరులు పాల్గొన్నారు.



## పేద మహిళలకు చీరలు పంపిణీ

గుంటూరు విద్య, మార్చి 29, ప్రభాతవార్త : గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని 50మంది పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. తాడికొండ మండలం బడేపురం గ్రామంలో మండల వైసీపీ సేవాదళ్ అధ్యక్షులు బెజ్జం సాయిప్రసాద్ చేతుల మీదుగా చీరల పంపిణీ జరిపి



సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశాన్నిస్తూ జీసస్ చేసిన మహా ప్రాణ త్యాగానికి ప్రతీక గుడ్‌ఫ్రైడే అని పేర్కొన్నారు. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించు అనే దేవుని వాక్యానికి లోబడి దేవుడు నాకిచ్చిన కొంతలో నుంచి పేదలకు నాకు తోచినంతలో సహాయ పడుతున్నానని, ఇతరులకు కొద్ది పాటిగా సహాయ పడటం ద్వారా ఎంతో ఆనందం పొందుతున్నానని పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సిపి తాడికొండ మండల సేవాదళ్ అధ్యక్షులుగా ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని బెజ్జం సాయిప్రసాద్ వెల్లడించారు.

IN THE COURT OF THE
HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No.2953 OF 2021
BETWEEN:-
Sumanth Gogineni ...Plaintiff
AND
M/s. GRT Spaces & Others ...Defendant No. 1 to 9
To,
Kondaveeti Praveen Kumar S/o not known to the Plaintiff, Aged major, Partner of M/s. GRT Spaces R/o D.No.3-81, Attaluru, Amaravathi, Guntur Dist.A.P. Pin code: 522436. ...Defendant No.7
Please take notice that, the above suit is filed by the plaintiff for Recovery of money under agreement of sale and damages against all the defendants No. 1 to 9and the same is pending on the file of the HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD and the matter is posted on 10-04-2024 for your appearance. Hence, you the above mentioned Defendant No.7 are informed to appear before the above mentioned Hon'ble court on **10-04-2024 at 10:30. A.M.** in person or through counsel without fail or Otherwise the matter will be heard and decided in your absence as per Law.
//BY ORDER OF THE HON'BLE COURT//
M/S. SYED TOUSIF BASHA, B. AJAY, K. SRIKANTH, P. PRANAV KUMAR
Advocates
LEV ASSOCIATES
9-1-125/5/1, Level 1, Left Wing, Old Lancer Road, Secunderabad-25

## రాష్ట్ర గతిని మార్చబోతున్న సూపర్‌సిక్స్, బీసి డిక్లరేషన్ : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి29,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీలు, బీసీ డిక్లరేషన్ రాష్ట్ర గతినే మార్చబోతున్నాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రి సాధించని ఘనతలను అందించే అద్భుత అవకాశాలుగా ఆ రెండింటిని ప్రత్తిపాటి అభివర్ణించారు. గురువారం రాత్రి పట్టణంలోని 34వ వార్డులో టిడిపి ఎన్నికల శంఖారావం, బాబుష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక అమలుచేయబోయే సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించే కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగానే జగన్ ప్రభుత్వంలో గత 5సంవత్సరాలుగా పడుతున్న ఇబ్బందుల గురించి ప్రత్తిపాటి వద్ద మహిళలు ఏకరువు పెట్టారు. అనంతరం టిడిపి కుటుంబ సాధికార సారథులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో ప్రత్తిపాటి సమావేశం నిర్వహించారు. బూత్‌ల వారీగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పలు ఇతర అంశాల గురించి సూచనలు చేశారు. టిడిపి హయంలో చేసిన అభివృద్ధిని గుర్తుచేయడంతో పాటు సూపర్‌సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్ గురించి తెలియచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలవలన రాష్ట్ర ప్రజలకు జరగబోయే మేలు దేశ రాజకీయ చరిత్రలోనే ఒక ప్రత్యేక కేస్ స్టడీగా మిగిలిపోతుందని అన్నారు. భవిష్యత్ పాలకులకు చంద్రబాబు ఆలోచనలు, ఆచరణ ఒక నమూనాగా నిలుస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే కరెంట్ బిల్లులు పెంచమని, చార్జీల భారం మోపని పాలన అందిస్తామని ఇప్పటికే తమ అధినేత చంద్రబాబు ఇచ్చిన హామీని ఈ సందర్భంగా గుర్తుచేశారు.



## చిలకలూరిపేటలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిలకలూరిపేట,మార్చి29,ప్రభాతవార్త: పట్టణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం వద్ద పార్టీ జెండాను పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్ పార్టీ నాయకుల సమక్షంలో ఎగురవేశారు. అనంతరం కార్యాలయంలోని ఎన్‌టిఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు ఎన్‌టిఆర్‌కు జోహర్లు అర్పిస్తూ, చంద్రబాబు, లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అనంతరం మహిళా నాయకులు కేక్ కట్‌చేసి కార్యకర్తలకు, నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, ఉమ్మడి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల జీవన స్థితిగతులను మార్చింది కూడా ఎన్‌టిఆర్, తెలుగుదేశం పార్టీనేనని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని కళామందిర్ సెంటర్ ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద 18వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు, టిడిపి 42వ ఆవిర్భావదినోత్సవ వేడుకలను నిర్వహించారు. పార్టీ జెండాను వార్డు అధ్యక్షుడు ఆరికట్ల కోటేశ్వరరావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యం సాంబశివరావు, జిల్లా పార్టీ కార్యదర్శి సయ్యద్ వహబ్, పార్టీ నాయకులు మలినేని రమేష్, కొండా శ్రీను, షేక్ మౌలాలి, కెబిరోడ్ మస్తాన్‌వలి, సయ్యద్ రఫీ, గంజినబోయిన బాబు,ఫర్నీచర్ కరిముల్లా, రామలింగం, వేల్పూరి చిరంజీవి, మావో శ్రీను, సూరే కృష్ణ, బాజీభాష, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







## గుడ్‌ఫ్రైడే సందర్బంగా ప్రత్యేక ప్రార్ధనలు



చిలకలూరిపేట, మార్చి29,ప్రభాతవార్త: పట్టణంలోని సంజీవనగర్ సెయింట్ లూథరన్ చర్చినందు గుడ్‌ఫ్రైడే సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలలో చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ పాపులకోసమే ఏసుప్రభు ప్రాణత్యాగంచేశారని, లోకానికి కాంతిని ఇవ్వడానికి, మూడవరోజున ఏసుప్రభువు పునరుద్దారణ చెందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్, సంఘస్తులు, వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతికి వెంకటకుమారి నివాళి




చిలకలూరిపేట, మార్చి29,ప్రభాతవార్త: పట్టణంలోని 8వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కురిచేటి శ్రీనివాసరావు శుక్రవారం ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వెంకటకుమారితోపాటు వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి, పార్టీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, గోపిదెశి గంగాధర్, తాటికొండ సుబ్బారావు, మురకొండ మల్లిబాబు, కురిచేటి సాయిబాబు, కురిచేటి బ్రహ్మం తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పాస్టర్లకు అండగా తెదేపా: ప్రత్తిపాటి



చిలకలూరిపేట,మార్చి29,ప్రభాతవార్త: ప్రజలకు దగ్గరగా ఉంటూ వారి కష్టనష్టాలను దగ్గరగా చూసి, పరిష్కారానికి ప్రయత్నించే క్రైస్తవ మత భోదకులకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ప్రత్తిపాటిని ఆయన నివాసంలో జీసస్ ప్రేయర్ ఫెలోషిప్, జీసస్‌హెల్ప్స్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా చర్చిలో పనిచేస్తున్న పాస్టర్ల సమస్యలను ప్రత్తిపాటి అడిగి తెలుసుకున్నారు.ప్రభువు ప్రవచనాలను ప్రజలలోకి తీసుకువెళ్లి సమాజం సన్మార్గంలో నడిచేలా చేస్తున్నారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఫాస్టర్లు, క్రైస్తవ సమాజ అవసరాలు, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. చర్చిల నిర్మాణానికి, పాస్టర్లకు తగిన సహకారం అందిస్తానని అన్నారు. క్రైస్తవుల ఆస్తులను, చర్చిలను పరిరక్షిస్తామని అన్నారు. అదే సమయంలో పేద క్రైస్తవుల అందరిని ఆదుకుంటామని హుందాగా జీవనం సాగించేలా అన్నివిధాలుగా తోడ్పాటు అందిస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.

## ఆర్‌సియం చర్చిలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



చిలకలూరిపేట, మార్చి29,ప్రభాతవార్త: పట్టణంలోని పెదనందిపాడు రోడ్ మార్గంలో ఉన్న ఆర్‌సియం చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా అలనాటి సంఘటనలను గుర్తుచేస్తూ ఏసుక్రీస్తు శిలువను మోసే ప్రదర్శనను వీధులలో నిర్వహించారు. 14 స్థలాలలో ఆగుతూ క్రీస్తుపొందే శ్రమలను కళ్లకు కట్టినట్లు చూపిస్తున్న దృశ్యాలు పలువురిని కంటతడి పెట్టించాయి. మద్యాహ్నం 2 గంటలనుండి 4గంటల వరకు మండుటెండలలో పురవీధులల ఈ ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యాఖ్యాతగా డాక్టర్ చుక్కా విన్సెంట్‌పాల్ వ్యవహరించారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



యడ్లపాడు, మార్చి 29, ప్రభాతవార్త : ఏసుక్రీస్తు పునరుద్దారణ సందర్భంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే పండుగను క్రైస్తవ సోదరులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. యడ్లపాడు గ్రామం దిగువ ఎస్సీ కాలనీలోని ఆర్‌సీఎం చర్చి అధ్వర్యంలో కల్వరి శిలువ యాత్ర ప్రదర్శన నిర్వహించారు. గ్రామం వీధులల్లో నుండి హైవే సర్వీస్ మార్గం మీదుగా ఎర్ర కొండ వద్దకు శిలువ యాత్ర కొనసాగింది. కొండపై ఉన్న రహదారి మాత వద్దకు చేరుకొని గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చి ఫాదర్ సుభాష్ చంద్రబోస్ అధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. యడ్లపాడు, మైదవోలు, ఉప్పరపాలెం, లింగారావుపాలెం, జాలాది గ్రామాల నుంచి క్రైస్తవ యువకులు, మహిళలు భారీగా తరలివచ్చారు. కార్యక్రమాన్ని విచ్చేసిన విశ్వాసులందరికీ భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు

# పల్నాడు జిల్లా వార్త



## అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు మద్దతు పలకాలి : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, మార్చి 29 ప్రభాతవార్త : అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు మద్దతు పలకాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలో వైకాపా కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఐక్యతతో కార్యకర్తలు, నాయకులు కలిసి పని చేసి అత్యధిక మెజార్టీని సాధించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలియజేశారు. చిన్నచిన్న పొరపాట్లు, అభిప్రాయ భేదాలను అధిగమించి ముందుకు వెళ్తామన్నారు. విశ్వసనీయతకు, విధేయతకు కట్టుబడి పాలన అందిస్తున్నామని తెలిపారు. పల్నాడు జిల్లాలో ఉన్న అసెంబ్లీ స్థానాలలో మొట్టమొదటిగా గెలిచే స్థానం నరసరావుపేటేనన్నారు. ఈ విషయాన్ని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. సాక్ష్యాత్తు ప్రధానమంత్రిని కుటుంబం లేని వ్యక్తి పాలిస్తున్నాడని నీచంగా మాట్లాడిన చంద్రబాబు ఆయనతో పొత్తు కోసం వెంపర్లాడారని ఎద్దేవ చేశారు. కుటుంబ వ్యవస్థ, వివాహ పవిత్రత తెలియని పవన్‌కళ్యాణ్ వంటి వారు రాజకీయాలు చేయడం, వైకాపాను విమర్శించడం దురదృష్టకరమన్నారు. రాజకీయాలలో విశ్వసనీయత లేని నాయకులు చంద్రబాబు, పవన్ అని అన్నారు. సొంత పార్టీలో సైతం నమ్మిన నాయకులకు టిక్కెట్లు ఇవ్వకుండా చంద్రబాబు చెప్పినవారికి సీట్లు ఇస్తూ సొంత మనుషులనే నమ్మని వ్యక్తి పవన్ అని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో సర్వేలన్నీ వైకాపాకు అనుకూలంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తు, సుస్థిరతకు వైకాపా పార్టీ మాత్రమే భరోసాను ఇస్తుందన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఎటువంటి విభేదాలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో లేవని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ గజ్జల భార్గవ్‌రెడ్డి, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, నాయకులు ఎస్‌ఏ హనీఫ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, అచ్చి శివకోటి, రామిశెట్టి కొండా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




నరసరావుపేట, మార్చి 29 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, కొట్టా కిరణ్, రాపర్ల జగ్గారావు, కుమ్మెత కోటిరెడ్డి, వేములపల్లి వెంకటనరసయ్య, అట్ల చిన్న వెంకటరెడ్డి, అల్లంశెట్టి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, డాక్టర్ అరవింద్‌బాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. గోదావరి – పెన్నా నదుల అనుసంధానం పూర్తి చేసి పల్నాడు, ప్రకాశం జిల్లాలలో కరువు నివారిస్తామన్నారు. నకరికల్లు వద్ద గోదావరి జలాలను ఎత్తిపోతల ద్వారా తీసుకొనివచ్చి సాగర్ కుడి కాలువకు నీటిని అందించే కార్యక్రమానికి త్వరలోనే శ్రీకారం చుడతామన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అరాచకాలు, దౌర్జన్యాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. బిసి, ఎస్.సి, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు. పల్నాడు జిల్లాలో ఏడు అసెంబ్లీ సీట్లను భారీ మెజార్టీతో గెలుస్తామన్నారు. రాష్ట్రంలో 167 స్థానాలలో టిడిపి గెలుస్తుందని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీకి జెండాలు మోసిన కార్యకర్తలే బలమని తెలియజేశారు.

## దర్శి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



నరసరావుపేట, మార్చి 29 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు కుటుంబానికి అనూహ్యంగా ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కెట్ లభించింది. నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు కోడలు, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ సతీమణి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేరును పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. దర్శి నియోజకవర్గానికి డాక్టర్ లక్ష్మి పేరును ఖరారు చేయడంతో నరసరావుపేట నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. శుక్రవారం విడుదల చేసిన అభ్యర్థుల జాబితాలో ఒంగోలు జిల్లా దర్శి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసే అవకాశం కడియాల కుటుంబానికి పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఇవ్వడం జరిగింది. డాక్టర్ కడియాల కుటుంబం దశాబ్దాలుగా నరసరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీలో కొనసాగుతున్నారు. నరసరావుపేటకు సమీపంలో ఉన్నటువంటి యల్లమంద గ్రామ పంచాయితీ రాజకీయాలను ఎన్నో ఏళ్ళుగా కడియాల కుటుంబం నిర్వహిస్తూ వస్తుంది. అదే విధంగా పార్టీలోనూ సీనియర్ నాయకులుగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావుతో పాటు యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, సేవలందిస్తున్నారు. ప్రత్యేకంగా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబసభ్యులకు దర్శి నుండి టిక్కెట్ ఇవ్వాలని అధిష్ఠానం భావించడంతో ఆ నియోజకవర్గంలో ప్రముఖులైన గొట్టిపాటి నరసయ్య కూతురుగా గొట్టిపాటి లక్ష్మికి అనూహ్యంగా ఈ అవకాశం లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఎన్నో ఏళ్ళుగా వైద్య వృత్తి ద్వారా సేవలందిస్తున్నామన్నారు. అదే విధంగా రాజకీయాలలోనూ, ముఖ్యంగా తెలుగుదేశంపార్టీలో క్రియాశీలకంగా బాధ్యతలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లాతోనూ తమకు వైద్యపరంగా, కుటుంబ సంబంధాల పరంగానూ మంచి అనుబంధం ఉందని తెలిపారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## ఈవిఎం మిషన్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నరసరావుపేట, మార్చి 29 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఈవిఎం మిషన్‌లను పరిశీలించారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నియోజకవర్గంలో పర్యటించారు. పట్టణంలోని మార్కెట్ యార్డు గోడౌన్‌లలో భద్రపరిచిన ఈవిఎం మిషన్‌లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవిఎంల భద్రతకు సంబంధించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఖచ్చితంగా ఎన్నికల విధులలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలన్నారు. ఎన్నికల విధులలో అలసత్వం అసలు ప్రదర్శించవద్దన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో వారి వెంట జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, ఆర్డీవో సరోజ, ఈవిఎం మిషన్‌ల నోడల్ అధికారి అజయ్‌కుమార్, సిబ్బంది, పలు రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

## పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన

నరసరావుపేట, మార్చి 29 ప్రభాతవార్త : పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పర్యటించారు. స్థానిక 4వ వార్డులోని పనసతోటలో ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గడిచిన 58 నెలల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు అందించిన అభివృద్ధిని, సంక్షేమాన్ని మర్చిపోవద్దన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ఇవి కొనసాగాలంటే తప్పనిసరిగా వైకాపా అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాల వారికి సంబంధించి టిడిపి, జనసేన, బిజెపి కూటమి చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలన్నారు. మైనార్టీలకు రిజర్వేషన్లు తొలగిస్తామని బహిరంగంగా ప్రకటించిన పార్టీలను, వారికి కొమ్ము కాస్తున్న టిడిపి వంటి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఓడిపోతున్నామనే భయంతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీపై చేస్తున్న విమర్శలు, ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అవినీతి అంటూ వైకాపాపై బురదచల్లే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థికి సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలే ఎటు వంటి సహకారం అందించడం లేదన్నారు. అటువంటి అభ్యర్థి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలంటూ సానుభూతి ఓట్లు పొందేందుకు చూస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన వైకాపాను గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొలుత మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.



## ఘనంగా తెదేపా అవిర్భావ దినోత్సవ వేడుకలు



యడ్లపాడు, మార్చి 29, ప్రభాతవార్త : తెలుగు దేశం పార్టీ అవిర్భావ దినోత్సవం వేడుకలు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. లింగారావుపాలెం గ్రామంలో పార్టీ నాయకులు పార్టీ జెండా అవిష్కరణ గావించారు. తెలుగు దేశం పార్టీ అవిర్భవించి నేటికి 42 సంవత్సరాలు పూర్తి చేసుకొని 43వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అభినందనలు తెలియజేసారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని కాపాడేందుకు సైనికుల్లా పని చేయండి: లీలావతి



వినుకొండ, మార్చి29,ప్రభాతవార్త: తెలుగుదేశం పారీ ట నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా కష్టపడి పని చేసి పార్టీ గెలుపుకు దోహదపడాలని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి పిలుపునిచ్చారు. తెదేపా 42వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పట్టణంలోని కొత్తపేటలోని తెదేపా కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల లీలావతి తెదేపా జెండా ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయులు అన్న నందమూరి తారక రామరావు అన్నారు. తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా మాజీ సీఎం, అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వంలో పార్టీ ముందుకు వెళుతుందన్నారు. జగన్ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'బొల్లా'కబంధ హస్తాల నుంచి వినుకొండను కాపాడుకుందాం: 'మక్కెన'

వినుకొండ,మార్చి29,ప్రభాతవార్త: మండలంలోని నడిగడ్డ గ్రామంలో వైకాపా నుంచి 200 కుటుంబాలు జనసేన పార్టీలోకి వచ్చారు. జనసేన సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి జనసేన కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా గొడవలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని కుట్రలు చేస్తున్నారన్నారు. మక్కెన మాట్లాడుతూ రానున్నది తెదేపా, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వమన్నారు. వినుకొండ నియోజకవర్గాన్ని బొల్లా కబంధ హస్తాల నుంచి కాపాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం జనసేన నేతలు గాదె వెంకటేశ్వరరావు, నాగశ్రీనురాయల్‌లు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆలోచనలు ప్రతి కార్యకర్త ముందుకు తీసుకువెళ్లాలన్నారు. కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకులు, కార్యకర్త పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జీ.వీతోనే వినుకొండ అభివృద్ధి: గోనుగుంట్ల లీలావతి

వినుకొండ,మార్చి29,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి జరగాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి జీ.వీ ఆంజనేయులును గెలిపించాలని ఆయన సతీమణి గోనుగుంట్ల లీలావతి అన్నారు. పట్టణంలోని 27వ వార్డులో లీలావతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని 25 కుటుంబాలు తెదేపాలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి తెదేపా కండువాలు వేసి ఆహ్వానించారు. లీలావతి మాట్లాడుతూ వినుకొండలో బొల్లా అరాచక పాలనకు అంతం పలకాలన్నారు. జీ.వీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో బొల్లా పూర్తిగా విఫలమయ్యారన్నారు. అక్రమ కేసులు, అబద్ధాలు, రౌడీయిజం చేయడం తప్పితే బొల్లా చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ప్రజలు ఒక సారి చేసిన తప్పును మరోసారి చేయకూడదని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాలోకి చేరిక




వినుకొండ,మార్చి29,ప్రభాతవార్త: నూజెండ్ల మండలంలోని రవ్వారం గ్రామం నుంచి 5 కుటుంబాలు వైకాపాలోకి చేరారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీలోకి చేరిన వారికి వైకాపా కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని భరోసా ఫోటో

## ముప్పాళ్ళ మండలంలో 'కన్నా' పర్యటన



సత్తెనపల్లి, మార్చి 29 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇరుకుపాలెం, రుద్రవరం, తొండపి, దమ్మాలపాడు, బొల్లవరం, గొళ్ళపాడు, కుందూరువారిపాలెం, ముప్పాళ్ళ, లంకెలకూరపాడు, పలుదేవర్లపాడు గ్రామాలలో శుక్రవారం టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, ఎం.పి.అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు పర్యటించారు. కన్నా, శ్రీకృష్ణదేవరాయలుకు ఆయా గ్రామాలలో ప్రజల నుండి ఘన స్వాగతం లభించింది. ప్రచారంలో కన్నా లక్ష్మీనారాయణ, శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళలో కొంచెం కూడా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రాష్ట్రం మరలా తిరిగి అభివృద్ధి సాధించాలంటే తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమితోనే సాధ్యమన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తి కాలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నో పథకాలు, ఎన్నో ప్రాజెక్టులు పూర్తి చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తి చేయలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మానవాళికి శాంతిని అనుగ్రహించేందుకే క్రీస్తు ప్రాణత్యాగం



సత్తెనపల్లి, మార్చి 29 ప్రభాతవార్త : ప్రపంచ మానవాళికి శాంతిని, సమాధానాన్ని అనుగ్రహించేందుకే క్రీస్తు ప్రాణత్యాగమని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ఎఫ్‌సిఐ మార్గంలో బేతేలు ప్రార్ధన మందిరంలో జరిగిన గుడ్ ఫ్రై డే ప్రత్యేక ప్రార్ధనల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి ఆంద్రూస్ మాట్లాడుతూ ఈ ప్రార్ధన మందిరం నిర్మాణ సమయంలో హెవీలైన్ విద్యుత్ తీగలు అడ్డుగా ఉండటంతో మంత్రి దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఖర్చుతో కూడుకున్న పని అయినా ఆయన సహకారంతో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉచితంగా తీగల అడ్డు తొలిగేలా మంత్రి సహాయం చేశారన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, నాయకులు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు. ఇచ్చారు.

# పేదలకు ఆత్మగౌరవాన్ని తెచ్చిన ఘనత టిడిపిదే

పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త: పేద ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఒక్క టిడిపికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరే ంద్రకుమార్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించి ఆత్మగౌరవాన్ని తెచ్చారన్నారు. ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఉండాలన్న ఉద్దేశంతో వాటిని అమలు చేశారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు గుర్తింపును తెచ్చిన ఘనత టిడిపిదేనన్నారు. ముఖ్య మంత్రిగా స్వర్గీయ నందమూరి తారకా రామారావు ఎన్నో సంస్కర ణలను ప్రవేశపెట్టి వాటి ద్వారా సత్ఫలితాలను సాధించారన్నారు.అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టి కిలో రూ.2బియ్యం ఇంకా కొనసాగుతుందంటే అది ఎన్టీఆర్ ముందుకు చూపుకు నిదర్శనమన్నారు. పేద ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లుగా పాలన సాగించిన ఘనత స ్వర్గీయ ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుతం టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడన్నారు. విభజనకు గురైన మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తప్పనిసరిగా టిడిపి అధికారంలోకి వస్తేనే మేలు చేకూరుతుందని ప్రజలు కూడా నమ్ముతున్నారన్నారు.రానున్న ఎన్నికల్లో టిడిపికే పట్టం కడతాడన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఆకుల సాంబశివరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, యరసాని శ్రీరామమూర్తి, మండవ గౌతమ్,ఎద్దు సోంబాబు, పిన్నమనేని కోటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకుడు యన్నం నాయుడు తదితరులున్నారు.



# పేదలను దోచుకొనే పార్టీ వైసీపి

పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త: నియోజకవర్గంలో సహజవనరులను దోపిడీ చేస్తున్న ఘనత ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొన్నూరు నియోజకవ ర్గానికి ఒక దొంగ పోయి, మరో గజదొంగ వచ్చాడని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఎమ్మెల్యే భార్య శ్రీ సాక్షి శ్రీ భావనారాయణసా ్వమి దేవాలయానికి ట్రస్టీగా ఉండాల్సిన అవసరం ఏమిటో చెప్పాలన్నారు. స్వామివారి భూములను దోచుకొనేందుకే కిలారి వెంకట రోశయ్య ప్రయత్నిస్తున్నారన్నారు. కిలారి వెంకట రోశయ్య 16 ఎకరాల భూములను అక్రమంగా 11సంవత్సరాలు లీజుకు జీవో తెచ్చుకున్నాడన్నారు. నిష్పక్షపాతంగా ఉండాల్సిన ఎన్నికల అధికారులను అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నారన్నారు. నియోజకవర్గ ఎన్నికల(రిటర్నింగ్) అధికారిని మేము డిమాండ్ చేసేది ఒక్కటే ఒత్తిళ్ళకు తలొగ్గి పనిచేస్తే ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసే అధికారం మాకు ఉందన్నారు. ప్రభుత్వం పరిపాలించే సమయం అయిపోయిందన్నారు. అధికారులు అధికార పార్టీ నాయకులకు అనుగుణంగా పనిచేస్తే రాబోయే రోజుల్లో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అధికార పార్టీ చేసే కుట్రలను మేము ఎదుర్కొనే సత్తా మాకు ఉందన్నారు. పిల్లలకు ఇవ్వాల్సిన సైకిళ్ళను ఎవరో కోర్టు ఆక్షన్‌లో పాడుకొంటే వాటిమీద రాజకీయం చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే ఎవరిమీద అయినా మేము పోరాడుతాన్నారు. సమావేశంలో మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, యన్నం నాయుడు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, యరసాని శ్రీరామమూర్తి, షేక్ సిలార్‌బాషా తదితరులున్నారు.



# నీళ్ళులేక ఇబ్బందులు పడుతున్నాం

పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పట్టణంలోని 19వ వార్డులో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు వాసులు నీళ్ళులేక ఇబ్బందులు పడుతున్నామని, చాలా దూరం వెళ్ళాల్సి వస్తుందని, కనీసం మునిసిపాలిటీవారు చేతి పంపులు ఏర్పాటు చేస్తే కనీసం నీటి సమస్య తీరుతుందని నరేంద్ర ముందు వాపోయారు. వృద్ధులకు, మానసిక వికలాంగులకు సొంతిల్లు ఉందని, కరెంటు బిల్లు ఎక్కువ వస్తుందని పెన్షన్లు ఆపేశారని, తిరిగి పెన్షన్లు ఇప్పించాలని కోరారు. స్మశానానికి ఉన్న స్థలం సరిపోవడం లేదని అభివృద్ధి చేసి చుట్టూ కాంపౌండ్‌వాల్ నిర్మించాలని కోరారు. స్పందించిన నరేంద్రకుమార్ టిడిపి అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మామీ ఇచ్చారు. ఇంటింటికి తిరిగి బాబూ షూరిటి-భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణచౌదరి, పఠాన్ అహ్మద్‌ఖాన్, ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్ తదితరులున్నారు.



# ప్రచార సామాగ్రి సీజ్

పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులు అన్ని రాజకీయ పార్టీలపై నిఘా పెంచారు. ఎన్నికల అధికారులు వివిధ బృందాలుగా ఏర్పడి, ప్రతి బృందంలో గజిటెడ్ అధికారులను నియమించారు. వారికి మెజిస్ట్రియల్ పవర్స్ ఇచ్చారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ఎన్నికల కమిషన్ ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రతి నియోజకవర్గంలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసింది. అంతేకాక ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు స్వీకరించేందుకు సీ విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు సీ విజిల్ యాప్‌లో నమోదైన తక్షణమే అధికారులు స్పందించి సంఘటనా స్థలాలకు వెళ్ళి అందుకు సంబంధించిన వస్తువులను సీజ్ చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం వచ్చిన సమాచారం మేరకు నాగేంద్రస్వామి పుట్ట సమీపంలోని ఒక గోదాములో ఒక్కరు పంపిణీ చేసేందుకు తాయిలాలను సిద్ధం చేసిందన్న సమాచారంతో గోదాముపై ఎన్నికల అధికారులు దాడి చేశారు. దీంతో గోదాములో వైకాపాకు సంబంధించిన జెండాలు, టోపీలు, ఫ్లకార్డులు, కళ్ళజోళ్ళు తదితరాలతో పాటు నూనె డబ్బాలు, పెరుగు డబ్బాలు, ఉల్లిపాయలు, బియ్యం తదితర నిత్యావసరాలు ఉన్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేశారు. రిటర్నింగ్ అధికారికి విషయాన్ని తెలియజేశారు. కేసు నమోదు సంబంధించి అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.



**నా నిత్యావసర సరుకులు ఎలా సీజ్ చేస్తారు: వి.శివశంకరరెడ్డి**

తాను క్యాటరింగ్ నడుపుకొంటుండడే వ్యక్తిని. ఆహార పదార్థాలు తయారీకోసం నేను బియ్యం, నిత్యావసరాలు, ఉల్లిపాయలు,పెరుగు డబ్బాలు, విస్తరాకులు తదితరాలు గోదాములో ఉంచుతున్నాను. ఇదే గోదాములో వైకాపా నాయకులు పార్టీ జెండాలు, ఫ్లకార్డులు, టోపీలు పెట్టిన మాట వాస్తవే. వాటిని సీజ్ చేయండి. అందుకు సంబంధించిన వారిపై మీరు చర్యలు తీసుకోండి. అందుకు అయ్యే ఖర్చును అభ్యర్థి ఖాతాలోనేమోదు చేసుకోవాలని కోరారు. తనకు సంబంధించిన నిత్యావసరాలను సీజ్ చేస్తే పాడైపోతాయని, తనకు సంబంధించిన నిత్యావసరాలను సీజ్ చేయడం సమంజసం కాదు. విషయంలో ఎన్నికల అధికారులు మరోసారి పరిశీలన చేయాలి.

# అర్చకులపై దాడులు హేయం



పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త: ఇటీవల అర్చకులపై దాడులు, బెదిరింపులు ఎక్కువయ్యాయని, ఇది సరైన విధానం కాదని బ్రాహ్మణ మహాసభ పూర్వ అధ్యక్షులు పులిపాక వెంకట సత్యనారాయణ వరప్రసాద్ అన్నారు. స్థానిక శంకర మఠంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. నిత్యం భగవదారాధనలో ఉంటూ భగవత్ కైంకర్యాలు చేస్తూ జీవనం సాగిస్తున్న అర్చకులపై రాష్ట్రంలో ఇటీవల దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు ఎక్కువయ్యాయని, దేవాదాయశాఖాధికారులు ఈ దాడులు చేసినవారిపై చర్యలు తీసుకోవడంతోపాటు రక్షణ కల్పించాలన్నారు. ఇటీవల కాకినాడ శివాలయం అర్చకునిపై దాడి, శుక్రవారం విశ్వేశ్వర వినాయకస్వామి దేవాలయం అర్చకునిపై ఈవో వేధింపు చర్యలపై ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ దాడులపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొనే విధంగా ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఆముదాలపల్లి రామకృష్ణ, దేశిరాజు బాల గంగాధరతిలక్, శ్రీనివాసరావు, రాజా కృష్ణమాచార్యులు, గణపవరపు రామకృష్ణ తదితరులున్నారు.

# అంబటిని అఖండ మెజార్టీతో గెలిపించండి: రాధ

పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త: మంచి సేవా తత్పరుడు, సమాజంపై మంచి విజన్ ఉన్న నాయకుడు అంబటి మురళీకృష్ణ అని, ఆయన్ను గెలిపించుకొంటే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని పంచాయతీరాజ్ సర్పంచుల సంఘం నాయకురాలు మాదా రాధ అన్నారు. స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో నున్నా వెంకటేశ్వరరావు జన్మదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. అంబటి మురళీకృష్ణ సేవాగుణమున్న నాయకుడన్నారు. ఇప్పటికే బజరంగ్ ఫౌండేషన్‌తో అనేక మందికి కళ్ళజోళ్ళు, గుండె ఆపరేషన్లు చేయించారన్నారు. అలాంటి వ్యక్తిని గెలిపిస్తే సమాజానికి మంచి జరుగుతుందన్నారు. వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ తాను సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ప్రజలు అవకాశం ఇస్తే తప్పని సరిగా మంచి చేస్తానన్నారు. పొన్నూరు ప్రాంతం వాసిగా జన్మనిచ్చిన ప్రాంతాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేద ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలనకు కంకణం కట్టుకున్నారన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



# ప్రజాక్షేత్రంలో నాపై గెలిచి చూపించు

## వేలాది మంది ఉద్యోగుల పొట్ట కొట్టాలనుకుంటే ఊరుకునేదిలేదు

### వైసిపి అభ్యర్థి 'కోనా'కు టిడిపి అభ్యర్థి 'వేగేశన' సవాల్

బాపట్ల,మార్చి29,ప్రభాతవార్త: దమ్ము,ధైర్యం ఉంటే నన్నెదుర్కో అంతేకాని వేలాది మంది ఉద్యోగుల పొట్ట కొట్టాలనుకుంటే ఊరుకునేది లేదని టిడిపి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ వైసిపి అభ్యర్థి కోనాకు సవాలు విసిరారు.స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేగేశన మాట్లాడుతూ నరేంద్రవర్మ అనే నేను నా జీవితంలో తప్పు చేయ్యలేదని తరువాత కూడా చేయ్యనన్నారు. నా పై ఎవరేన్ని కుట్రలు ,కుయుక్తులు పన్నినా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపును ఎవ్వరూ అపలేరన్నారు. రాయల్ మెరైన్ ఫ్యాక్టరీలో ఉద్యోగుల జీతాల కోసం తెచ్చిన రూ.56 లక్షల రూపాయలు ప్రభుత్వ అధికారులు సీజ్ చేడయం జరిగిందన్నారు.ఈ నగదు గుంటూరు స్టేట్ బ్యాంకు నుంచి రూ.60లక్షల రూపాలయను ఫైనాన్స్ మేనేజర్ తీసుకువచ్చి నిజాంపట్నంలో గల రాయల్ మెరైన్ కంపెనీలో రూ.4లక్షల రూపాలయు జమచేసి మిగిలిని రూ.56లక్షలను అక్కడి నుంచి కంటైనర్ ద్వారాఫ్యాక్టరీకి పంపించామన్నారు. ఎన్నికల నయమావళికి సంబందించి అధికారుల తనీఖీలో భాగంగా అ నగదును సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ నగదుకు సంబంధించి అన్ని లెక్కలు పక్కాగా ఉన్నాయన్నారు.వేగేశన ఫౌండేషన్ ద్వారా రాజకీయాలకు అతీతంగా దశాబ్ద కాలం నుంచి ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. సంవత్సరానికి రూ.10 కోట్ల రూపాయలు అదాయ పన్నుశాఖకు కడుతున్నామన్నారు. అటువంటి నాపైనా బురద జల్లే ప్రయత్నాలు వైసిపి నాయకులు మానుకోవాలన్నారు. నేను రాజకీయాల కంటే ముందు బాధ్యత గల వ్యాపార ,పారిశ్రామిక వేత్తనే కాదు,ఒక బాధ్యత గల పౌరుడినన్నారు. నీతి నిజాయితిగా రాజకీయాలు చేస్తాననే తప్ప ఎన్నికల నియమావళికి సంబంధించి వ్యతిరేకంగా ఎ ఒక్క పని కూడాచేయనన్నారు. వైసిపి నాయకులు తనను రాజకీయంగా ఎదుర్కోనే శక్తి లేక ఈ విధంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని మానుకోవాలన్నారు.



# సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రచారాలు చేస్తే కఠినచర్యలు

బాపట్లరూరల్,మార్చి29,ప్రభాతవార్త:సామాజిక మాధ్యమాలల్లో నిరాధారమైన అసత్యాలను ప్రచారం చేస్తే కఠినచర్యలు తప్పవనిజిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీస్‌ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ విభాగంలో నిష్ణాతులైన పోలీస్ అధికారులతో సామాజిక మాధ్యమాలపై నిఘా ఉంచాలన్నారు. వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ ,ఇన్‌స్టాగ్రామ్ గ్రూపులల్లో తప్పుడు సమాచారం ప్రచారమైతే గ్రూపు అడ్మిన్‌దే పూర్తి బాధ్యత అని అన్నారు. ఎన్నికల నయమావళి అమలులో ఉన్నందున సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత దూషనలు తప్పుడుప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. దీని కోసం ఐటికోర్ విభాగంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదే విధంగా గ్రూపులలో వచ్చే పోస్టులన్నింటిని ఆడ్మిన్‌లు పరిశీలించాలన్నారు. వివాదస్పద పోస్టులను ఎవరైనా చేస్తే వాటిని ఎడ్మిన్ వెంటనే తొలగించడమే కాకుండా గ్రూపు నుంచి వారిని తొలగించాలన్నారు. ఇటువంటి వారి సమాచారం కూడా పోలీసులకు అందించాల్సిన బాధ్యత అడ్మిన్‌పై ఉందన్నారు. దేశ భద్రతకు ముప్పు కల్గించేవి,కులమత వర్గపోరుకు దారి తీసేవి ,రాజకీయ ఉద్వేషాలు రెచ్చగొట్టేవి,తప్పుడు సమాచారం ,అసభ్యకర,నేర పూరితమై బెదిరింపులకు పాల్పడేవి,మనోబావాలు దెబ్బతీసే ఫోటోలు,వీడియోలు ఎట్టి పరిస్థితులలో షేర్ చేయకూడదన్నారు. ఎవరైనా దీనికి విరుద్దంగా పాల్పడితే వెంటనే స్థానిక పోలీసులు లేదా ఎస్పీహెల్ప్‌లైన్‌నెంబర్ 8333813228 కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన విషయాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



# ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

మంగళగిరి, మార్చి 29,ప్రభాతవార్త : పేద,బడుగు,బలహీనవర్గాల అభివృద్ధికి తేదేపా కట్టుబడి ఉందని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు.టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు,మంగళగిరి మండల అధ్యక్షుడు తోట పార్థసారధి ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు.తొలుత టిడిపి నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మిఠాయిలు పంపిణీ చేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ ఆర్ చిరస్మరనీయుడని పేర్కొన్నారు.పేదలకుకూడు,గూడు,గుడ్డ నినాదంతో నాడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం సామాన్య ప్రజల జీవితాల్లో పెను మార్పులు తెచ్చిందన్నారు.రాజకీయమంటే కేవలం ఒక వర్గం సొంతమని భావించే రోజుల్లో ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పెద్దలకు చాటి చెప్పారన్నారు.టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు,నారా లోకేష్‌ల నాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు.ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి టిడిపి కార్యకర్త కొనసాగించాలని,వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపుకోసం కృషిచేయాలని కోరారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,ఎన్టీఆర్ అభిమానులు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రేమ, కరుణ, త్యాగం మానవాళికి జీసెస్ ఇచ్చిన సందేశం

కారంపూడి, మార్చి 29 ప్రభాతవార్త: ప్రేమ, కరుణ, క్షమ, సహనం, త్యాగం సమస్త మానవాళికి జీసెస్ సందేశమని పలువురు పాస్టర్లు అన్నారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడేను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. గుడ్‌ఫ్రైడే అంటే శుభశుక్రవారం అని, ఈ రోజును ప్రపంచ వ్యాప్తంగా అధిక



సంఖ్యలో ప్రజలు జరుపుకుంటారన్నారు. యేసుక్రీస్తు సమస్త మానవాళి పాప విమోచన కోసం సిలువలో ప్రాణం పెట్టి, చనిపోయిన రోజును గుడ్‌ఫ్రైడేగా జరుపుకుంటారన్నారు. ఆయన చనిపోయి, సమాధి చేయబడి మూడోరోజు సజీవుడై తిరిగి లేచిన రోజును పునరుత్థాన దినం (ఈస్టర్‌డే)గా జరుపుకుంటారన్నారు. సమస్త మానవాళి యేసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, క్షమ, సహనం, త్యాగం అలవర్చుకోవాలన్నారు. మండలంలోని ఆర్‌సీసీ మినిస్ట్రీస్, సెయింట్ పాల్, లూథరన్ చర్చి, యెరూషలేం ప్రార్థనా మందిరం, సెవెంత్‌డే, క్రీస్తు సంఘం, తండ్రిసన్నిధి ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉపవాసముండి విశ్వాసులు ప్రార్థనలు నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రభువు సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానించారు. ఈ కార్యక్రమాల్లో పాస్టర్లు, సంఘపెద్దలు, శ్రీనివాసరావు, రవి, ప్రభుదాసు, లోకేష్, సందీప్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

# టిడిపి నాయకుల తప్పుడు ప్రచారం మానుకోవాలి: అశోక్‌బాబు

అమృతలూరు, మార్చి 29, ప్రభాత వార్త: చుండూరు మండలంలో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల టిడిపి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని వేమూరు నియోజకవర్గం వైయస్‌ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు హెచ్చరించారు. అమృతలూరు మండలం కూచిపూడి గ్రామం వైయస్‌ఆర్‌సిపి కార్యాలయంలో శుక్రవారం అశోక్‌బాబు విలేకర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో అశోక్‌బాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో చుండూరు మండలంలో వైయస్‌ఆర్‌సిపి అభ్యర్థికి అధిక మెజార్టీ ఓట్లు రావడంతో ఓర్చుకోలేని టిడిపి నాయకులు ఈసారి ఎన్నికల్లో చుండూరు




మండలంలో టిడిపి పార్టీకి అత్యధిక ఓట్లు వస్తాయని దుష్ప్రచారం చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని వారు అసత్యప్రచారం మారుకోవాలని హెచ్చరించారు. మండలంలో వైసిపి నాయకుల మధ్య చిన్నిచిన్న మనస్పథలు ఉన్నా వారు ఎన్నికల సమయంలో వైయస్‌ఆర్‌సిపి విజయానికి కృషి చేస్తారని తెలిపారు. వేమూరు నియోజకవర్గం ఓలేరు ప్రాజెక్టు నిర్మాణానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అంగీకరించారని, ఎన్నికల కోడ్ రావడంతో శంకుస్థాపన ప్రారంభించలేకపోయామని తెలిపారు. వేమూరు నియోజకవర్గం ఇంకా వెనుకబడి ఉందని నియోజకవర్గంలో ఐటిఐ, ఇంజనీరింగ్, డిగ్రీ, పిజీ కాలేజిలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. 10సంవత్సరాలు ఎమ్మెల్యే, తరువాత మంత్రిగా ఉన్న ఆనందబాబు నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేశారని విమర్శించారు. రోడ్ల నిర్మాణానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అనుమతి ఇచ్చారని, కాంట్రాక్టర్లు ఇబ్బందులు కారణంగా రోడ్డు నిర్మాణంలో అంతరాయం ఏర్పడిందని తెలిపారు. నక్కా ఆనందబాబు 3నెలల్లో రోడ్లు వేస్తామని ప్రచారం చేస్తున్నాడని టిడిపి హయాంలో ఎంత సంక్షేమం జరిగింది, వైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వం హయాంలో గడపగడపకు ఎంత సంక్షేమం జరిగిందో చర్చించడానికి సిద్ధమని, దమ్ముంటే ఆనందబాబు చర్చకు రావాలని అశోక్‌బాబు సవాల్ విసిరారు. వైసిపి పట్ల, తన పట్ల ప్రజల్లో మంచి అభిప్రాయం ఉందని నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు తనను ఆదరిస్తున్నారని సంతోషం వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో ఎంతో ప్రశాంత వాతావరణం ఉందని, రానున్న ఎన్నికల్లో ఎన్‌ఆర్‌ఐలు వచ్చి అలజడులు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందని, అలా చేస్తా వారు మరలా తిరిగి వెళ్లకుండా చేయడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. ఏప్రియల్ 1వ తేదిన ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని అశోక్‌బాబు తెలిపారు. కూచిపూడిలోని పార్టీ కార్యాలయం నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలతో చిలుమూరు వెళ్లి అక్కడ చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజలు వైయస్‌ఆర్‌సిపి గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్‌బాబును, బాపట్ల ఎంపి అభ్యర్తి నందిగాం సురేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అశోక్‌బాబు కోరారు. సమావేశంలో చుండూరు ఎంపిపి జలాది రూబేను, చుండూరు సర్పంచ్ ఉయ్యూరి అప్పిరెడ్డి, వైయస్‌ఆర్‌సిపి మండల కన్వీనర్ రఘురామిరెడ్డి, నాయకులు గాదె శివరామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, లాయర్ సురేష్ పాల్గొన్నారు.

# ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పీఆర్కే



మాచర్ల, మార్చి 29 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలోని తెలుగు బాప్తిస్టు చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చి ఫాదర్లు ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఎమ్మెల్యే పీఆర్కేను ఆశీర్వదించారు.

# అభివృద్ధి కావాలంటే బ్రహ్మారెడ్డిని గెలిపించుకోవాలి: మధుబాబు



మాచర్ల, మార్చి 29 ప్రభాతవార్తః నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిని గెలిపించుకోవాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుబాబు అన్నారు. పట్టణంలోని 2వ వార్డులో నిర్వహించిన బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారంటీలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్ బాగు పడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. ఎన్నికల సమయంలో అందరం కలిసికట్టుగా ఉంటేనే రాష్ట్ర భవిష్యత్ సాధ్యపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇన్నాళ్లు ఎన్నో కష్టాలను అనుభవించామని, అక్రమ కేసులు, బెదిరింపులతో ఇబ్బందులు పడ్డామని, ఇక నుంచి సైనికుల్లా పనిచేసి పార్టీ గెలుపునకు శ్రమిద్దామని పిలుపునిచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి బ్రహ్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేద్ధామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, నర్రా గురవారెడ్డి, విద్యాధరణి మురళి, నక్షత్రపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాన్న గెలిస్తేనే భవిష్యత్ బాగుంటుంది: బ్రహ్మారెడ్డి తనయుడు గౌతమ్‌రెడ్డి



మాచర్ల, మార్చి 29 ప్రభాతవార్తః నాన్న గెలిస్తేనే మాచర్ల నియోజకవర్గ భవిష్యత్ బాగుంటుందని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు గౌతమ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తి మండలం మిట్టమీదపల్లెలో నిర్వహించిన బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారంటీలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించారు. గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా బ్రహ్మారెడ్డికి అండగా నిలవాలన్నారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. బ్రహ్మారెడ్డి గెలుపుతోనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి బ్రహ్మారెడ్డిని గెలిపించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు పులుసు శివారెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్‌ఫ్రైడే



దుర్గి, మార్చి 29, ప్రభాతవార్త :గుడ్‌ఫ్రైడే పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలతో మానవాళికి క్రీస్తు అందించిన సందేశాలను చర్చీ ఫాస్టర్లు వివరించారు. గుడ్‌ఫ్రైడే విశిష్టతను తెలిపారు. శిలువలో క్రీస్తు పలికిన ఏడు మాటలను వాటి విశిష్టతను వివరించారు. విశ్వాసులంతా భక్తిశ్రద్ధలతో దేవున్ని ఆరాదిస్తూ ప్రార్థనలు చేశారు.

# బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండేది తెలుగుదేశం పార్టీ



కారంపూడి, మార్చి 29 ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాలకు ఎప్పుడూ అండగా ఉండేది తెలుగుదేశం పార్టీనే అని మండల తెదేపా నేతలు అన్నారు. శుక్రవారం తెదేపా 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక తెదేపా కార్యాలయంలో పార్టీ నేతలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో నిరంతరం పేద ప్రజల కోసం అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. కూడు, గూడు, గుడ్డ అనే ప్రాథమిక అవసరాలను ప్రజలకు అందించి వారి అభిమానాన్ని చూరగొన్న పార్టీ తెదేపా అన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, తోట నరసింహారావు, నాగరపు రామకృష్ణ, రాఘవ, పంపుల జాని, తండా జానిబాష, తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పిచర్లలో తెదేపా కార్యాలయం ప్రారంభం



కారంపూడి, మార్చి 29 ప్రభాతవార్త: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని పార్టీ నేతలు శుక్రవారం ప్రారంభించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంగులూరి అంజయ్య, ఉన్నం హరిబాబు, బొల్నేడి హరి, చిరుమామిళ్ల శ్రీను, రామలక్ష్మయ్య, కొండలపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే 'లెజెండ్'

## బ్లాక్‌బస్టర్ 10 ఇయర్స్ సెలబ్రేషన్స్‌లో బాలకృష్ణ

నటసింహా నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలిసి మూడు బ్లాక్‌బస్టర్స్ అందించారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్, వారాహి చలనచిత్రం బ్యానర్లపై రామ్ ఆచంట, గోపీ చంద్ ఆచంట, అనిల్ సుంకర, సాయి కొర్రపాటి నిర్మించి లెజెండ్ .. వారి సెకండ్ కొలాబరేషన్‌లో 2014 మార్చి 28న విడుదలై ఆల్‌టైం బ్లాక్‌బస్టర్‌గా నిలిచి 10 సంవత్సరాలు పూర్తిచేసుకుంది. లెజెండ్ 10 ఇయర్స్ పురస్కరించుకుని మేకర్స్ మార్చి 30న రీరిలీజ్ చేస్తున్నారు. ఈనేపథ్యంలో యూనిట్ లెజెండ్ బ్లాక్‌బస్టర్ 10 ఇయర్స్ వేడుకలను ఘనంగా నిర్వహించింది.. బాలకృష్ణ మాట్లాడుతూ, నాకు ధన్యమైన జన్మనిచ్చి, నన్ను మీ అందరి గుండెలోన్ల ఆయన ప్రతిరూపంగా



నిలిపిన దైవాంశ సంభూతుడు నా గురువు,దైవం నా కన్నతండ్రికి పాదాభివందనం అని అన్నారు. ఈ వేడుక సినిమా విడుదలకు ముందు జరుపుకునేలా పండగలాంటి అనుభూతిఇస్తుందన్నారు. మళ్లీ వందరోజులు జరుపుకుందామని అన్నారు. నిర్మాతలకు శుభాకాంక్షలు అని తెలిపారు. మంచి ఉద్దేశ్యంతో సినిమాలు తీస్తే తెలుగు ప్రేక్షకులు ఎంతో గొప్పగా ఆదరిస్తారని అన్నారు. సినిమా రికార్డులు నాకు కొత్త కాదని, రికార్డులు సృష్టించాలన్నా, నేనే,, వాటిని తిరగరాయాలన్నా నేనే.. నా దర్శకుడు, కథ ఎంపిక, తోటి నటులు, సాంకేతిక నిపుణులు మీద నాకు గట్టినమ్మకం అని అన్నారు. సమరసింహారెడ్డి చిత్రం 30 కేంద్రాల్లో సిల్వర్ జూబ్లీ చేసుకుని దేశంలో కొత్త రికార్డులు సృష్టించిందన్నారు. 105 కేంద్రాల్లో వందరోజులు ఆడిన సినిమా నరసింహానాయుడు అని అన్నారు. 400 రోజులు నాలుగు ఆటలతో రెండుకేంద్రాల్లో ఆడి ఇండస్ట్రీలో ఆల్‌టైం రికార్డుగా నిలిచినచిత్రం లెజెండ్ అని అన్నారు. సినిమా అంటే వినోదమే కాదు.. ఒక బాధ్యత అని, నా ప్రతిసినిమాలో ఆ బాధ్యత తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ, లెజెండ్‌ను ఇంత పెద్ద హిట్ చేసినప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. హీరోయిన్ సోనాల్‌చౌహాన్ మాట్లాడుతూ, ఇది చాలా ప్రత్యేకమైందని అన్నారు.. లెజెండ్ పదేళ్ల వేడుకు జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. నా కెరీర్‌లో ఈమూవీ చాలా ముఖ్యమైందని, బాలయ్యగారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపింది.


# మెగాస్టార్‌చే 'ప్రతినిధి 2' టీజర్ రిలీజ్

హీరో నారా రోహిత్ కమ్ బ్యాక్ చిత్రం ప్రతినిధి 2.. ప్రముఖ జర్నలిస్టు మూరినత దేవగుప్తాపు దర్శకత్వం వహించిన ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. వానరా ఎంటర్‌టైన్‌మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్లపై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు... ప్రతినిది సిరీస్ నుంచి రెండో ఫ్రాంచైజీ అయిన ప్రతినిధి 2



టీజర్‌నుమెగాస్టార్ చిరంజీవి శుక్రవారం ఆవిష్కరించారు.. టీజర్ చక్కటి సంభాషణలతో ఆకట్టుకుంది.. నారా రోహిత్ న్యూస్ రిపోర్టర్ పాత్రలో ఒదిగిపోయారు. తన ఇంటెన్స్ నటనతో పాత్రకు బలాన్ని తీసుకొచ్చారు. మూర్తి తన రైటింగ్, టేకింగ్‌తో ఆకట్టుకున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈ ఏడాది ఏప్రిల్‌లో థియేటర్లలో విడుదల కాబోతోంది.

# విశ్వక్‌సేన్ చిత్రానికి 'మెకానిక్ రాకీ' టైటిల్ ఫిక్స్



గామి సక్సెస్‌తో దూసుకుపోతున్న యంగ్ హీరో విశ్వక్‌సేన్ శుక్రవారం తన పుట్టినరోజు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మైల్‌స్టోర్ విఎస్ 10 మూవీ మేకర్స్ టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కొత్త దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై భారీఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ సరసన మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటి స్తోంది. ఈచిత్రానికి మెకానిక్ రాకీ.. అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. టైటిల్ పోస్టర్‌ను క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. పోస్టర్‌లోరాకీగా విశ్వక్ ఇమేజ్‌ను గమనిం చవచ్చు... ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ మాస్‌ను పవర్‌ఫుల్ అవ తార్‌లోప్రజెంట్ చేశారు. కామెడీ, యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందిస్తున్న ఈచిత్రంలో ప్రముఖ సాంకే తిక నిపుణులు పనిచేస్తు న్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.



న్యూ ఫోటో లుక్: తమన్నా భాటియా

# అడివి శేష్ మూవీ కోసం షూటింగ్‌లో జాయిన్...

అడివి శేష్ జి2 చిత్రంలో బనితా సందు హీరోయిన్‌గా కన్పించనుంది.. ఈచిత్రం అద్భుతమైన యాక్షన్‌గా ఉంటుంది.. ఇది బితాకు మొదటి పాన్‌ఇండియాచిత్రం.. ఇంతకుముందు అక్టోబర్,సర్దార్ ఉదం, తమిళ చిత్రం ఆదిత్య వర్మ వంటి చిత్రాల్లో నటించింది. గుజరాత్‌లో భుజ్‌లో జరుగుతున్న జి2 షూటింగ్‌లో బనితా సందు శుక్రవారం జాయిన్ అయ్యింది. ఈ



షెడ్యూల్‌లోఅడివి శేష్, బనితపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు.. తెరపై వీరిద్దరి కెమిస్ట్రీని పంచబోతున్నారు. ప్రేక్షకులకు మరపురాని అనుభూతిని అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నారు. బనిత మాట్లాడుతూ, జి2లోభాగం కావటం ఆనందంగా ఉందన్నారు.. తన పాత్ర ఇంతకు ముందు చేయని విధంగా చాలా కొత్తగాఉంటుందన్నారు. కాగా 2018లో వచ్చిన గూఢచారి చిత్రానికి హై ఆక్టేన్‌యాక్షన్ సీక్వెల్‌గా ఆరేళ్ల తర్వాత మళ్లీ సెల్యులాయిడ్‌లోకి వస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్‌ఆర్ట్స్, ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వినయ్‌కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహిస్తున్నారు.

# 'డియర్' రిలీజ్ డేట్



జివి ప్రకాష్,ఐశ్వర్యరాజేష్ జంటగానటిస్తున్న చిత్రం డియర్... ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. నట్‌మెగ్ ప్రొడక్షన్స్ ప్రై.లికుచెందిన వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి , జి,పృధ్వీరాజ్ నిర్మించారు.. తెలుగు, తమిల భాషల్లో ఈసినిమా విడుదలకు ఒక్కరోజు గ్యాప్ ఉంటుంది.. తమిళ వెర్షన్ ఏప్రిల్ 11న , తెలుగు వెర్షన్ ఏప్రిల్ 12న విడుదల కానుంది.. ఈసినిమా ఆంధ్రా థియేట్రికల్ హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్ కొనుగోలుచేయగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొం తం చేసుకుంది.. ఈచిత్రం తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తు న్నారు. త్వరలో తెలుగు పాటలను విడుదల చేయనున్నారు. కాళి వెంకటన, ఇళవరసు,రోహిణి నటిస్తున్నారు.

# మేడమ్ టుస్సాడ్స్‌లో అల్లు అర్జున్ వాక్స్ స్టాట్యూ

దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్‌లోని బ్లూ వాటర్స్ దగ్గర ఉన్న మేడమ్ టుస్సాడ్స్.. ప్రపంచంలోనే ప్రఖ్యాతి చెదిన వారి మైనపు విగ్రహాలను షోకేస్ చేసి మూజియం.. వారు ఇపుడు మన తెలుగు స్టైలిష్‌స్టార్‌గా మొదలై ప్రపంచ వ్యాప్తంగా ఐకాన్‌స్టార్‌గా పేరుతెచ్చుకునన అల్లు అర్జున్ వాక్స్ స్టాట్యూ మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో పెట్టారు. మీడియాతోపాటు చాలా మంది బన్నీ వాక్స్ స్టాట్యూని చూడటానికి వచ్చారు. తన నటనతో, డాన్స్‌తో ఆరుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు గెలుచుకుని, భారతదేశంలోనే ప్రఖ్యాత ఫిలిం అవార్డు అయిన నేషనల్ అవార్డును సాధించి, ఇపుడు ఐకాన్ స్టార్ వాక్స్ స్టాట్యూరూపంలో చిరస్థాయిగా నిలిచిపోయి.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. ఈ వాక్స్ స్టాట్యూ పర్ఫెక్ట్‌గా రావటం కోసం 200 రకాల కొలతలును అల్లు అర్జున్ నుంచి తను చేసే డాన్స్ మూవ్స్ నుంచి సేకరించటం జరిగిందని మేడమ్స్ టుస్సాడ్స్ దుబాయ్ జనరల్ మేనేజర్ సనజ్ కోస్ట్లడ్ తెలిపారు.



ఇప్పటివరకు సౌత్‌ఇండియా నుంచి ఏ ఒక్క యాక్టర్ వాక్స్ స్టాట్యూ కూడ దుబాయ్‌లో పెట్టలేదని అల్లు అర్జున్ ఏ మొట్టమొదటి



సౌత్‌ఇండియన్ యాక్టర్ అని అన్నారు. కాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ, తన వాక్స్ స్టాట్యూని తాను చూసుకుని, నిజంగా తనని తాను అద్దంలో చూసుకుంటున్నట్టు ఉంది అని చాలా రియలిస్టిక్‌గాచేశారు..అంటూ ప్రశంసించారు.

# 'టిల్లు స్క్వేర్'కు ప్రేక్షకులు జేజేలు: యూనిట్

2022లో విడుదలై ఘన విజయం సాధించిన డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన టిల్లు స్క్వేర్ శుక్రవారం విడుదల బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటంచారు.. మలిక్‌రామ్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ,సాయిసౌజన్య నిర్మించారు. తాజాగా ఈచిత్రం యూనిట్ తమ సంతోషాన్ని



వ్యక్తం చేసింది.. సిద్దు జొన్నలగడ్డమాట్లాడుతూ, తనను నమ్మి ఇలాంటి కథను నమ్మి మంచి బడ్జెట్‌తోఈచిత్రాన్ని నిర్మించిన నాగవంశీ, చినబాబు గార్లకు థాంక్స్ అన్నారు. అదేవిధంగా త్రివిక్రమ్‌గారికి కూడా ధన్యవాదాలు అన్నారు.. థియేటర్లలో మంచి స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు కారణమైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అని తెలిపారు. నాగవంశీమాట్లాడుతూ, ఈసినిమా వంద కోట్ల గ్రాస్ వసూలుచేస్తుందనే నమ్మకం ఉందన్నారు. సినిమాకు మంచి టాక్ వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, దర్శకుడు మల్లిక్‌రామ్, కళ్యాణ్ శంకర్, రవి అందోనీ, ప్రణీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రీరంగనీతులు' ట్రైలర్ రిలీజ్

సుహాస్, కార్తీక్ రత్నం , రుహాని శర్మ, విరాజ్‌అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం శ్రీరంగనీతులు. ప్రవీణ్‌కుమార్ విఎస్ఎస్ దర్శకుడు.. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈచిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 11న ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు, నిర్మాత ధీరజ్ మొగిలినేని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా ఈచిత్రం ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో అజయ్ అరవాడ, శశాంక్, వెంకటేశ్వరరావు బల్మూరి, రుహానీశర్మ, ప్రవీణ్‌కుమార్, విరాజ్‌అశ్విన్, కార్తీక్ రత్నం, సుహాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఏప్రిల్



11న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోందని తెలిపారు. దర్శకుడు అన్ని విభాగాలను దగ్గరుంచి చూసుకున్నారని, మంచి అవుట్‌పుట్ వచ్చిందని, అందరికీ నచ్చేలా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకఉడు అజయ్ అరపాడ, దర్శకుడు ప్రవీణ్ కుమార్, కార్తీక్ రత్నం తదితరులు మాట్లాడారు.

30-3pg5.qxd:30-3pg5.qxd 01/01/01 6:19 AM Page 1



# అవసరమైతే అగ్నిపథ్ పథకాన్ని మార్చేస్తాం

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ, మార్చి 29:** భారత త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం రెండేళ్ల క్రితం అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం తీసుకువచ్చిన కొత్తల్లో దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. అయినా వెనక్కి తగ్గని కేంద్రం ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఆర్మీ విభాగాల్లో ఈ అగ్నిపథ్ స్కీమ్ కింద అగ్నివీరులను రిక్రూట్ చేసుకుంటోంది. అయితే మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికల జరగనున్న వేళ అగిపథ్‌కు సంబంధించి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటనచేశారు. దేశ రక్షణ దళాల్లో యువతరం రావాల్సిన ప్రాధాన్యాన్ని వెల్లడించిన రాజ్‌నాథ్‌సింగ్ అగ్నివీర్ పథకాన్ని మరోసారి సమర్థిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఈ పథకాన్ని మార్చేందుకు సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ప్రస్తుతం అమలు చేస్తున్న అగ్నిపథ్ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్స్‌లో అవసరమైతే మార్పులు చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అగ్నిపథ్ స్కీం కింద సాయుధ దళాలకు ఎంపికైనా అగ్నివీరుల భవిష్యత్ కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. సైన్యంలో యువత ఉండాలని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఈ అగ్నివీర్ స్కీమ్ పట్ల ప్రస్తుత యువత ఉత్సాహంగా ఉందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. అగ్నివీరులు అంతా అత్యాధునిక టెక్నాలజీ కలిగి ఉన్నారని తాను నమ్ముతున్నట్లు రాజ్‌నాథ్ వివరించారు. ఈ అగ్నివీర్ పథకంలో భాగంగా అగ్నివీరుల భవిష్యత్‌ను సురక్షితంగా ఉంచేందుకు తాము అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైతే మరిన్ని మార్పులు చేసేందుకు కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా అగ్నివీర్ పథకంలో ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్ది మరింత పటిష్టంగా తయారుచేస్తామని పేర్కొన్నారు. అయితే రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. దేశంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయిన అగ్నిపథ్ పథకానికి సంబంధించి రెండేళ్ల తరువాత ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ కేంద్రం ఈ ప్రకటన చేయడం ఎన్నికల గిమ్మిక్కే అని కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో మండిపడింది. ఈ క్రమంలోనే ఈ ఎన్నికల్లో గెలిచి ఇండియా కూటమి అధికారంలోకి రాగానే తప్పకుండా అగ్నిపథ్ పథకాన్ని సమూలంగా మారుస్తామని తేల్చి చెప్పింది. త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం 2022 జూన్‌లో అగ్నిపథ్ పథకాన్ని తీసుకు వచ్చింది. ఆ అగ్నిపథ్ పథకం కింద ఎంపికైన యువతీయువకులను అగ్నివీరులు అంటారు. వీరు కేవలం 4 సంవత్సరాల పాటు సర్వీసులో ఉంటారు. ఇందులోనే 6 నెలల శిక్షణా కాలంతో పాటు మూడున్నరేళ్ల ఉద్యోగం చేయాల్సి ఉంటుంది. 4 యేళ్ల తర్వాత సర్వీసు నుంచి పదవీ విరమణ పొంది అనంతరం సాయుధ దళాల్లోనే కొనసాగేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం అగ్నివీరులకు కల్పించారు. దీనిపై అప్పట్లో దేశవ్యాపనతంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు వ్యక్తం అయ్యాయి. అగ్నిపథ్ కింద ఎంపిక అయిన వారు కేవలం 4 ఏళ్ల సర్వీసులో ఉండాలంటూ కేంద్రం తీసుకువచ్చిన కొత్త విధానంపై త్రివిధ దళాల్లో చేరాలని సిద్ధం అవుతున్న యువత తీవ్ర ఆందోళనలు చేసింది.

# అనర్హత వేటుతో పతుల స్థానంలో సతుల పోటీ

## బీహార్ నేతల్లో పెరుగుతున్న అధికారదాహం

**పాట్నా, మార్చి 29:** బీహార్‌లో రాజకీయాలు వింత వింతపోకడలను పోలి ఉంటాయి. అధికారం కోల్పోకుండా ఉండేందుకు తమ సమీపబంధువులు, లేదా తమ జీవితభాగస్వాములను రంగంలోకి దించుతున్నారు. 27 ఏళ్లక్రితం బీహార్‌లో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ పశుగ్రాసం కుంభకోణంలో జైలుకువెళ్లాల్సి రావడంతో ఆయన స్థానంలో భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రిగా నియమించుకున్నారు. ఇపుడు బీహార్‌లో బాహుబలులుగా పేర్కొంటున్న ముగ్గురు శక్తివంతమైన నాయకులు తమ భార్యలను లోక్‌సభ బరిలోకి దించుతున్నారు. ఇప్పటికే పలువురు నాయకులు స్థానిక సంస్థల్లో తమ భార్యలను గెలిపించుకుని అధికారాలను వెలగబెడుతున్నారు. గ్రామ అధిపతులను ముఖియాస్‌గా పేర్కొంటుంటారు. వీరి స్థానంలో ముఖియా భర్తలుగా వీరిని పిలుస్తుంటారు. 1997 జులైలో జైలుకు వెళ్లేముందే లాలూ ప్రసాద్ తన భార్య రబ్రీదేవిని సీఎం సీటులో కూర్చోబెట్టారు. ఎనిమిదేళ్లపాటు ఆమె బీహార్‌ను పాలించిన తర్వాత 2005 అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు అధినేత నితీష్‌కుమార్ ఎన్డీయే భాగస్వామిగా ఆమె ప్రభుత్వాన్ని గద్దెదించి అధికారం చేపట్టారు. ప్రస్తుత బాహుబలులు అదే దారిలో తమ భార్యలు కూడా శక్తివంతులు కావాలని కోరుకుంటున్నారు.

మాఫియా డాన్‌గా మెలిగిన ఆనంద్‌మోహన్ సతీమణి లవ్లీ ఆనంద్ ఇప్పటికే ఎంపిగానే ఉన్నారు. ఇపుడు షియోహార్ నుంచి జెడియు టికెట్‌పై పోటీ చేస్తున్నారు. ఆనంద్ మోహన్ షియోహార్‌ను 1996, 1998 సం వత్సరాల్లో ప్రాతినిధ్యం వహించారు. అయితే 16 ఏళ్లపాటు జైలులో ఉన్న తర్వాత విడు దలయ్యారు. గోపాల్‌గంజ్ జిల్లామేజిస్ట్రేట్ జి.కృష్ణయ్య హత్య కేసులో ఆయన ప్రధాన నిం దితుడగా జైలుకువెళ్లారు. ఆయన విడుదల కోసం నితీష్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం జైలు నియమావళిని సైతం మార్పులు చేసింది. అయినా కూడా మోహన్ ఎన్నికల్లో పోటీచేసేందుకు నిబంధనలు అనుమతించలేదు. రెండేళ్లకు పైబడిన శిక్ష ఉంటే ఆయన పోటీకి అనర్హులవుతారు. అదేనిబంధన వర్తింప చేసారు. మరో వ్యక్తి అవధేష్ మండల్. ఆయన భార్య భీమాభారతినిపూర్ణియాస్థానంనుంచి పోటీకి దించారు. ఆయన భార్య ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఈసారి పూర్ణియా లోక్‌సభ స్థానంలో ఆర్జేడి టికెట్‌పై పోటీచేస్తున్నారు. మండల్‌పై 12కిపైగా క్రిమినల్‌కేసులున్నాయి.

అలాగే మాజీ ఎమ్మెల్యే రమేష్ కుష్వాహా కూడా తన భార్య విజయలక్ష్మినమదేవిని సివాన్ స్థానంనుంచి జెడియు టికెట్‌పై పోటీకి దించారు. సిపిఐఎంఎల్‌లో కొనసాగిన కుష్వాహా సివాన్ మాఫియా డాన్ ఎంపి మహ్మద్ షాబుద్దీన్‌పై కేసు రిజిస్టరుచేయిచడంతో గెలుగులోకి వచ్చారు. 1997లో జెఎన్‌యు విద్యార్థినేత చంద్రశేఖం ప్రసాద్ హత్యకేసులో షాబుద్దీన్ నిందితుడుగా ఉన్నారు. ఆతర్వాత కుష్వాహా ఆర్జేడీలో చేరారు. ఉపేంద్ర కుష్వాహా ఆధ్వర్యంలోని రాష్ట్రీయ లోక్‌మోర్చా, జెడియుల్లో కొనసాగిన తర్వాత కుష్వాహా ఆర్జెడిలో చేరారు. ప్రస్తుతం శివాన్‌కు లోక్‌సభ జెడియు నేత కవితాసింగ్ పోటీలో ఉన్నారు. మాఫియాడాన్‌గా రాజకీయాల్లోకి వచ్చిన అజయ్‌సింగ్ భార్యే కవితాసింగ్. అదేవిధంగా జాముయి స్థానానికిగాను ఆర్జేడీ నేత ముకేష్ యాదవ్ తనభార్య అర్చనారవిదాస్‌కు సీటు సాధించారు. ఎల్జేపి రామ్‌విలాస్ అభ్యర్థి అరుణ్‌భారతిని ఆమె ఎదుర్కొంటారు. పార్టీ అధ్యక్షుడు చిరాగ్‌పాశ్వాన్‌కు స్వయానా ఆయన బావమరిది. ఇక్కడ అర్చన స్థానిక, స్థానికేతర నినాదాన్ని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారు. అలాగే ఇక నవాడాలో కూడా శక్తిమంతునిగా కొనసాగుతున్న అశోక్ మహతో తన భార్య కుమారి అనితను ముంగేర్‌స్థానంనుంచి ఆర్జేడి టికెట్‌పై పోటీచేయిస్తున్నారు. ఇటీవలే మహతో అనితను వివాహం చేసుకున్నారు. 17 ఏళ్లపాటు జైలులో ఉన్న తర్వాత గత ఏడాదే ఆయన విడుదలయ్యారు. ఆయన పోటీకి అనర్హుడు కావడంతో తన భార్యను రంగంలోకి దించారు. ఇదే విధంగా ఇపుడు పతుల స్థానంలో సతులు బీహార్ రాజకీయ చిత్రంలో ఎక్కువ మంది కనిపిస్తుండటం విశేషం.



## కేజ్రీవాల్ కోసం మెసేజ్‌లు పంపండి

### వాట్సాప్ నంబరు షేర్ చేసిన సతీమణి

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశంలో అత్యంత అవినీతి, నియంత శక్తులకు వ్యతిరేకంగా తన భర్త పోరాడుతున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీత అన్నారు. ఆయనకు అండగా ఉండేందుకు ప్రజలందరి ఆశీర్వాదం కావాలని కోరారు. ఈ మేరకు మరో విడియో సందేశం విడుదల చేసిన ఆమె, వాట్సప్ ప్రచారాన్ని ప్రారంభించారు. 'నా భర్త నిజమైన దేశభక్తుడు. కోర్టులో నిల్చుని నిజానిజాలన్నీ బయటపెట్టాలంటే చాలా ధైర్యం కావాలి. ప్రస్తుతం ఆయన నియంశక్తులను సవాల్ చేస్తున్నారు. ఇప్పుడు మనమంతా ఆయనకు మద్దతుగా ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే శుక్రవారం నుంచి మేం ప్రత్యేక డ్రైవ్ మొదలుపెడుతున్నాం. కేజ్రీవాల్ కోసం 8297324624 వాట్సప్ నంబరుకు మీ సందేశాలు పంపండి. అవన్నీ నేను ఆయనకు చేరవేస్తాను. మీ ప్రేమ, ఆశీర్వాదాలతో ఆయన ధైర్యంగా ఉంటారు' అని సునీత తన సందేశంలో వెల్లడించారు. మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయిన కేజ్రీవాల్‌ను గురువారం ఈడీ అధికారులు కోర్టులో హాజరుపర్చిన విషయం విదితమే. ఈ సందర్భంగా జడ్జి అనుమతితో సిఎం స్వయంగా తన వాదనలువినిపించారు. కేవలం నాలుగువాంగ్మూలాలతోనే తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. అటు సునీతకూడా గురువారం కోర్టుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తన భర్త ఆరోగ్యంబాగాలేదని,ఆయనను ఈడీ అధికారులు వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## కేజ్రీవాల్ ఫోన్‌లోని ఎన్నికల వ్యూహాల కోసం..



### ఇడి ప్రయత్నాలు: ఆతిశీ

**న్యూఢిల్లీ, మార్చి 29:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై ఢిల్లీ మంత్రి, ఆప్ నాయకురాలు ఆతిశీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ సంస్థ బిజెపి రాజ కీయ ఆయుధంగా పనిచేస్తోందని దుయ్యబట్టారు. సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఫోన్ నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ లోక్‌సభ ఎన్నికల వ్యూహాలను తెలుసుకోవాలని ఈడీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆతిశీ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, కేజ్రీవాల్ కస్టడీ పొడిగించాలని కోరుతూ ఈడీ గురువారం కోర్టులో వినిపించిన వాదనల గుర్తించి ప్రస్తావించారు. 'మనీలాండరింగ్ దర్యాప్తు జరుగుతున్న 'మద్యం విధానం' 2021-22లో కొన్ని రోజులపాటు అమల్లో ఉంది. ఆ సమయంలో సిఎం ఉపయోగించిన ఫోన్ ఇప్పుడు లేదు. ప్రస్తుతం ఆయన వినియోగిస్తున్న మొబైల్‌ను కొన్ని నెలల క్రితమే తీసుకున్నారు. కానీ ఈకొత్త ఫోన్ పాస్‌వర్డ్‌లను ఈడీ అడుగుతోంది. దీన్ని బట్టి బిజెపి రాజకీయ ఆయుధంగా ఈడీ పనిచేస్తోందని రుజువైంది' అని ఆమె దుయ్యబట్టారు.

# బసీర్హాట్ బిజెపి అభ్యర్థి మహిళాకమిషన్‌కు ఫిర్యాదు

## వ్యక్తిగత గోప్యతకు టిఎంసి నేత భంగం కలిగించారని ఆరోపణ



**కోల్‌కత్తా మార్చి 29:** బెంగాల్‌లోని బసీర్హాట్ బిజెపి అభ్యర్థి రేఖాపాత్ర తనపై టిఎంసి నేతలుతన వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తూ వివరాలు వెల్లడించడంపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. తనపై టిఎంసి అభ్యర్థిగా పోటీచేస్తున్న దేబాంశు భట్టాచార్య తన ప్రైవసీకి భంగం కలిగించారని ఆరోపించారు. అలాగే జాతీయ ఎస్సీ కమిషన్‌కు కూడా ఆమె ఫిర్యాదులు చేసింది. టిఎంసి అభ్యర్థిగా తమ్లుక్ స్థానంనుంచి పోటీచేస్తూ పార్టీ సోషల్‌మీడియా సెల్ చీఫ్‌గా కూడా ఉన్న దేబాంశు తన వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతాలను బహిరంగ పరిచారని ఆరోపించింది. దేబాంశు తన ఫేస్‌బుక్ ఖాతాలో టిఎంసి తన క్లయింటు ప్రైవేటు సమాచారం మొత్తం చెప్పారని, ఫోన్‌నంబరు, బ్యాంకు ఖాతా వివరాలు, స్వస్థ్య సాథిస్కీం వివరాలు వంటి వాటితోపాటు దువారే సర్కార్ స్కీ వివరాలను కూడా ప్రకటించారని, తన క్లయింటు వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించినట్లు ఇవే ఆధారాలని చెపుతూ పాత్రా లాయర్ ఈ లేఖలు రాసారు. పాత్రా రాష్ట్రప్రభుత్వం నుంచి వస్తున్న అన్నీ పథకాలను లబ్దిపొందారని 2021లో ప్రారంభించిన ఆరోగ్యబీమా కూడా పొందుతున్నారని దేభాంశు ఆరోపించారు. దువారే సర్కార్ పథకం కింద ఆమె వినియోగిస్తున్న కార్డును కూడా ప్రకటించారు. స్వాస్థ్యసాథీకింద, లక్ష్మీర్ భండార్‌కింద పథకాలను ఆమె లబ్దిపొందారని దేభాంశు ఆరోపించారు. మహిళాకమిషన్, ఎస్సీ కమిషన్లు తక్షణమే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ ఫిర్యాదులుచేసారు. బెంగాల్‌లోని సందేశ్‌ఖాళీలో షాజహాన్‌షేక్ అతని అనుచరులు చేస్తున్న ఆగడాలు, లైంగిక దాడులను తీవ్రంగా ప్రతిఘటించి, నిరసనలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రేఖాపాత్రకే బిజెపి బసీర్హాట్ టికెట్ ఇచ్చింది. సందేశ్‌ఖాళీ ప్రాంతం ఈనియోజకవర్గ పరిధిలోనికే వస్తుంది.

# కాంగ్రెస్‌కు రూ.1700 కోట్ల పన్ను నోటీసులు



**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ పార్టీకి ఐటి విభాగం మరోసారి నోటీసులు జారీచేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత వివేక్ తంఖా శుక్రవారం వెల్లడించారు. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1700 కోట్ల డిమాండ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. తమపై ఐటి విభాగం ప్రక్రియను నిలిపివేయాలంటూ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన వెంటనే ఈ పరిణామలు చోటు చేసుకోవడం విశేషం. ఎలాంటి మదింపు ఉత్తర్వులు, పత్రాలు లేకుండానే గురువారం తాజా నోటీసులిచ్చినట్లు వివేక్ తంఖా ఆరోపించారు. ఇది అహేతుక, అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. దీన్ని తాము చట్టపరంగా సవాల్ చేస్తామని పేర్కొన్నారు. 2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను గురువారం ఢిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం విదితమే. మదింపు ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఆధారాలు ఐటి అధికారుల దగ్గర ఉన్నాయని, ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్యకాలానికి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా ఇదే కారణాలతో ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ పునఃపరిశీలనకు సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటి విభాగం రికవరీ చేసింది.



# అజిత్ పవార్‌కు ఆరు సీట్లు

## కానీ షరతులు వర్తిస్తాయి!

**ముంబయి, మార్చి 29:** మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలకు భారతీయ జనతాపార్టీ తమ సీట్ల షేరింగ్ ఒప్పందంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపికి ఆరు సీట్లను ఆఫర్ చేసినట్లుగా తెలుస్తోంది. అయితే దీనికి కాషాయ పార్టీ ఓ షరతు విధించిందని చెబుతున్నారు. రెండుస్థానాల్లో బిజెపి తమ అభ్యర్థులను ఎన్‌సిపి ఎన్నికల గుర్తు కింద, ఒక ఎన్‌సిపి అభ్యర్థిని బిజెపి గుర్తు కింద పోటీ చేయించాలని ప్రతిపాదించినట్లుగా హిందుస్థాన్ టైమ్స్ నివేదిక పేర్కొంది. ఈ పరిణామం ఎన్సీపిలో అసంతృప్తిని రేకెత్తించింది. దీంతో మహాయుతి కూటమిలో మరోసారి సీట్ల కేటాయింపు చర్చలు అపరిష్కృతంగా మారాయి. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీసి కనీసం తొమ్మిది లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని భావించింది. దీంతో బిజెపి పెట్టిన నిబంధనలను అంగీకరించడానికి ఆ పార్టీ నాయకత్వం వెనుకాడుతోంది. అందుకే అభ్యర్థులను ప్రకటించడంలో జాప్యం జరుగుతోందని ఎన్సీపి నేతలు పేర్కొంటున్నారు. మహారాష్ట్రలో ఈసారి లోక్‌సభ ఎన్నికలు అయిదు దశల్లో ఏప్రిల్ 19, ఏప్రిల్ 26,మే 7, మే 20 తేదీల్లో జరగనున్నాయి. జూన్ 1న ఓట్ల లెక్కింపు జరగనుంది. మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి.

## కమ్యూనిస్టులకూ తప్పని ఐటి నోటీసులు

### రూ.11కోట్లు చెల్లించాలని సిపిఐకి ఆదేశం

**న్యూఢిల్లీ, మార్చి 29:** కాంగ్రెస్ పార్టీకే కాదు ఇతర రాజకీయ పార్టీలకు కూడా ఆదాయపు పన్నుశాఖ డిమాండ్ నోటీసులు జారీచేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి 1823కోట్ల నోటీసులు జారీచేసిన ఐటి శాఖ తాజాగా భారత కమ్యూనిస్టుపార్టీకి కూడా నోటీసులు జారీచేసింది. మొత్తం 11 కోట్లరూపాయలు చెల్లించాలని ఆదేశించింది. పాత పాన్‌కార్డు ఉపయోగించి కొంతకాలంగా పన్ను రిటర్నులు దాఖలుచేస్తున్నారని ఐటిశాఖ ఆరోపించింది. అయితే ఈ నోటీసులపై వామపక్ష పార్టీ న్యాయనిపుణులను సంప్రదించి పన్ను నోటీసులను సవాల్ చేయాలని నిర్ణయించింది. పార్టీ పాత కార్డు ఉపయోగించి రిటర్నులు దాఖలుచేస్తున్నదని గుర్తించిన ఐటిశాఖ పన్ను రిటర్నులతోపాటు జరిమినా కూడా భారీ మొత్తంలో విధించి మొత్తం 11 కోట్లు చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. అదేవిధంగాకేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్న బెంగాల్ అధికారపార్టీ తృణమూల్‌కాంగ్రెస్ నాయకుడు సాకేత్ గోఖలే మాట్లాడుతూ తనకు గడచిన 72 గంటల్లో 11 ఐటి నోటీసులు జారీచేసారని ఆరోపించారు.

## సౌత్ ఆఫ్రికాలో ఘోర బస్సు ప్రమాదం

# 8యేళ్ల చిన్నారి మినహా 45మంది మృతి



**కేప్‌టౌన్, మార్చి 29:** సౌత్ ఆఫ్రికాలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఉత్తర ప్రావిన్స్ లింపోపోలోని మమట్లకల సమీపంలో గురువారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో 45 మంది చనిపోయారని దేశ రవాణాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో ఒక్కరు తప్ప అందరూ మృతి చెందినట్లు ప్రకటించింది. బ్రిడ్జి మీద నుంచి వెళుతుండగా బస్సుపై డ్రైవర్ పట్టు కోల్పోయాడు. దీంతో తొలుత బ్రిడ్జి రెయిలింగ్‌ను ఢీకొట్టిన బస్సుపై నుంచి కింద పడిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 46మంది ప్రయాణిస్తుండగా, వీరిలో 8యేళ్ల ఒక్క చిన్నారి మాత్రం తీవ్రగాయాలతో బయటపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. బ్రిడ్జిపై నుంచి కింద పడి నేలను ఢీకొట్టిన తర్వాత బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. దీంతో ప్రమాదంలో మరణించిన కొందరి మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా మాడిపోయాయి. కొన్ని మృతదేహాలు శిథిలాల కింద చిక్కుకుపోగా మరి కొన్ని చెల్లాచెదురుగా పడిపోయాయి. ఘటనా స్థలంలో రెస్క్యూ చర్యలు కొనసాగుతున్నాయి. బస్సు బోట్సువానా నుంచి మోరియా పట్టణానికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఘటన వివరాలను బోట్స్‌వానా అధ్యక్షుడితో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా పంచుకున్నారు. మృతుల కుటుంబాలకు ఇరుదేశాల అధ్యక్షులు సానుభూతి తెలిపారు. ఈస్టర్ వీకెండ్ నేపథ్యంలో వంతెనపై విపరీతమైన ట్రాఫిక్ ఉంటుందని స్థానిక యాంత్రాంగం తెలిపింది. ప్రయాణికులు వెళ్లాలనుకున్న జియాన్ చర్చ్ ఆ దేశంలో ఉన్న పెద్ద చర్చిల్లో ఒకటి.



## జమ్మూ-శ్రీనగర్ హైవేపై ఘోర ప్రమాదం..

# క్యాబ్ కాలువలో పడి 10 మంది దుర్మరణం

**శ్రీనగర్, మార్చి 29:** జమ్ముకశ్మీర్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాంబన్ సమీపంలో క్యాబ్ కాలువలో పడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న 10 మంది మరణించారు. క్యాబ్ ప్రయాణికులతో జమ్మూ నుంచి శ్రీనగర్ వెళ్తుండగా అదుపుతప్పి ప్రమాదానికి గురై కాలువలో పడిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు పోలీసులు. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాంబన్ ప్రాంతంలోని బ్యాటురీ చష్మా సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న క్యాబ్ లోతైన గుంతలో పడిపోయింది. స్థానిక అధికారులకు ఈ సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం, రాంబన్ నుంచి సివిల్ క్విక్ రెస్పాన్స్ టీమ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాలువలోకి దిగిన బృందం సహాయక చర్యలు ప్రారంభించి మృతదేహాలను బయటకు తీశారు. మరోవైపు తెల్లవారుజాము నుంచే రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభమైంది. ఇప్పటి వరకు 10 మంది మృతదేహాలను వెలికి తీశారు.

అయితే ఈ ప్రాం తం లో లోతైన కందకాలు, చీకటి, కుండపోత వర్షం కారణంగా రెస్క్యూ ఆపరేషన్ సవాలుగా మారుతోంది. మధ్యమధ్యలో కొంతసేపు సహాయక చర్యలు ఆగిపోయాయని తెలిసింది. రెస్క్యూ ఆపరేషన్‌లో అతిపెద్ద సమస్య వర్షం. దీని వల్ల రెస్క్యూ సిబ్బంది చాలా ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం తెల్లవారుజామున 1.15 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం అందినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రధానిగా, మంచి తండ్రిగా వ్యవహరించడం కష్టం:

## బ్రిటన్ పిఎం రిషి సునాక్



**లండన్, మార్చి 29:** ఓ పక్క పలు సమస్యలు ఎదుర్కొంటున్న దేశానికి ప్రధానిగా వ్యవహరించడం.. మరో పక్క ఇద్దరు చిన్నపిల్లలకు మంచి తండ్రిగా ఉంటూ సమన్వయం చేసుకోవడం తనకు కష్టమైనపనిగా ఉందని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ పేర్కొన్నారు. 'ద టైమ్స్' కోసం కన్జర్వేటివ్ పార్టీ మాజీ నేత విలియం హేగ్‌కు సునాక్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా తాను ఎదుర్కొంటున్న సవాళ్లపై స్పందించారు. తన కుమార్తెలైన కృష్ణ(12),అనౌష్క (11)లపై దృష్టి సారించడానికి తగినంత సమయం తనకు దొరకడం లేదంటూఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. 'వాళ్లే నా ప్రపంచం అనుకునే ఇద్దరు కుమార్తెలు నాకున్నారు. ఓమంచి తండ్రిగా ఉండటం, సమర్థంగా విధులు నిర్వహించడంలో సమన్వయం సాధించడం చాలా కష్టం' అని సునాక్ వ్యాఖ్యానించారు. 'ప్రధానిగా విధి నిర్వహణకే ప్రాధాన్యమివ్వాలి.ఎందుకంటే అది అత్యంత ముఖ్యమైనది.యావత్తు దేశంతరఫున కర్తవ్య నిర్వహణ.దీంతో నాకుమార్తెలతో ఓ తండ్రిగా గడపాల్సిన సమయాన్ని కేటాయించలేక పోతున్నా. ఇది పెద్ద సవాలే. పనుల సర్దుబాటు కారణంగా కొన్ని బాంధవ్యాలను కోల్పోతున్నాను.ఇది చాలా కష్టమైనదే. విద్యుక్తధర్మ మంటే అలాగే ఉంటుంది' అని సునాక్ వివరించారు.

# ప్రధాని మోడీ, బిల్‌గేట్స్..'చాయ్ పే చర్చ'



**న్యూఢిల్లీ, మార్చి 29:** విద్య, వ్యవసాయం తదితర రంగాల్లో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. అయితే కృత్రిమ మేధతో కొత్త సవాళ్లు ఎదురవుతున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీ, టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ శుక్రవారం 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ టెక్నాలజీ సహా పలు రంగాలపై వీరిద్దరూ చర్చించారు. 'సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నేను ఇష్టపడతా. ఇందులో నేను నిపుణుడిని కాదు. కొత్త విషయాలను తెలుసుకోవడానికి చాలా ఉత్సుకతతో ఉంటా. మా అధ్యక్షతన జరిగిన జి20 సదస్సులో ఏఐ టెక్నాలజీని వినియోగించుకున్నాం. కృత్రిమ మేధతో హిందీలో చేసిన నా ప్రసంగాన్ని తమిళంలోకి అనువదించాం. ఏఐ శక్తిమంతమైనదే. కానీ దాన్ని మ్యాజిక్ టూల్‌గా ఉపయోగిస్తే అది తీవ్ర పరిణామలకు దారితీస్తుంది. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు' అని మోడీ తెలిపారు. దీనికి బిల్‌గేట్స్ బదులిస్తూ, 'కృత్రిమ మేధ వినియోగంలో మనం ప్రారంభ దశలో ఉన్నాం. మనం కష్టం అనుకున్నవి సులువుగా చేస్తుంది. తేలికని భావించే వాటిలో విఫలమవుతోంది. ఏఐ అనేది పెద్ద అవకాశం. దాంతో కొన్ని సవాళ్లూ ఉన్నాయి' అని అన్నారు. అప్పుడు మోడీ స్పందిస్తూ, 'డీప్‌ఫేక్ కంటెంట్ ఏఐతో సృష్టించారని గుర్తించడం చాలా అవసరం. అందుకోసం కంటెంట్‌కు వాటర్ మార్క్‌లు ఉంటే బాగుంటుంది' అని అభిప్రాయపడ్డారు. అప్పుడు ఎవరూ దీన్ని తప్పుదోవ పట్టించలేరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నమో యాప్‌లో ఏఐ వినియోగంపై గేట్స్‌కు ప్రధాని అవగాహన కల్పించారు. ఈ యాప్‌లో సెల్ఫీ తీసుకుంటే అందులో ఉన్న ముఖాన్ని గుర్తించి ఆ వ్యక్తి పాత ఫొటోలను రిట్రీవ్ చేస్తుందని చెప్పారు. తన ఫోన్‌ను గేట్స్‌కు ఇచ్చి నమో యాప్‌లో సెల్ఫీ దిగమని చెప్పారు. ఆ తర్వాత గతంలో వీరిద్దరూ దిగిన పలు ఫొటోలు రావడాన్ని ప్రధాని చూపించారు. 'డిజిటల్ రంగంలో భారత్ చాలా మార్పులు తీసుకొచ్చింది. నమో డ్రోన్ దీదీ పథకం విజయవంతంగా అమలవుతోంది. ఒకప్పుడు సైకిల్ నడపడం కూడా రాని మహిళలు, ఇప్పుడు పైలటర్లుగా, డ్రోన్లు ఆపరేట్ చేసే స్థాయికి ఎదిగారు. చిరు ధాన్యాల వల్ల అధిక ప్రయోజనం కలుగుతుంది. తక్కువ నీటితో ఎరువులు లేకుండా వీటిని సాగు చేయొచ్చు. దీంతో చిన్న రైతుల జీవితాల్లో మార్పులు వచ్చాయి. డిజిటల్ సాంకేతికతతో సామాన్యులకు కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం లభిస్తుంది. ఒకప్పుడు ప్రభుత్వానికి, పేదలకు మధ్య అంతరం ఉండేది. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీతో నేరుగా ప్రభుత్వం నుంచే పేదవాడికి అన్నీ అందుతున్నాయి' అని బిల్‌గేట్స్‌కు మోడీ వివరించారు.



# అనంతపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, మార్చి 29, ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అంబిక లక్ష్మీనారాయణను అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. 1965 సంవత్సరంలో హిందూపురంలో జన్మించిన ఈయన బిఎస్‌సి వరకు చదివారు. ఆయన తండ్రి కీ॥శే॥ చలపతి ఎసిటివోగా పని చేశారు. తల్లి లక్ష్మీకాంతమ్మ ఈ మధ్య కాలంలోనే పరమపదించారు. భార్య శ్యామల దేవి డిగ్రీవరకు చదవగా, కూతురు పావని ఎంటెక్, అల్లుడు విశ్వకాంత్ ఆస్ట్రేలియాలో ఎంఎస్ చేశారు. కుమారుడు దీక్షిత్ మెడిసన్ చేస్తున్నారు. 2009లో హిందూపురం అసెంబ్లీ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచి ఓటమి పాలయ్యారు. తదనానంతరం స్థానిక తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ వ్యవహారాల్లో క్రియా శీలకంగా వ్యవహరిస్తూ హిందూపురం అసెంబ్లీనియోజక వర్గంలో పార్టీ విజయానికి విశేషమైన కృషి చేస్తూ వచ్చారు. ఎమ్మెల్యే బాలకృష్ణకు అత్యంత సన్నిహితంగా మెలుగుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలుశ్రమిస్తూ వచ్చారు. హిందూపురం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురి ఆదరాభిమానాలు చూరగొన్నారు. ముఖ్యంగా ఉచిత మెడికల్ క్యాంపులు, ఉచిత ఆంబులెన్స్ సౌకర్యం, నిరుద్యోగుల కోసం వివిధ సంస్థలను ఆహ్వానించి జాబ్ మేళాను నిర్వహించడం, నిరుపేద మెరిట్ విద్యార్థులకు ఆర్థిక చేయూత కల్పించడం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అహుడా చైర్మన్‌గా పనిచేశారు. రాష్ట్రంలో వాల్మీకుల పునరుద్ధరణకై వాల్మీకి సేవాదళ్ స్థాపించి అధ్యక్షుని హోదాలో వాల్మీకులను చైతన్య పరుస్తున్నారు.

# ప్రజా ప్రతినిధులు బ్రోకర్లుగా తయారయ్యారు!

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు

**విజయనగరం, మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్రంలో అరెస్టులు, విధ్వంసం, దోపిడీ తప్పించి అభివృద్ధి, సంక్షేమం కనిపించడం లేదని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు వ్యాఖ్యానించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం పార్టీ నాయకులు నిర్వహించిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్థాపించిన టీడీపీలో నలభయ్యేళ్ళు అనేక పదవులు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది ఎన్టీఆర్, చంద్రబాబేనన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు బ్రోకర్లుగా తయారయ్యారని ఆరోపించారు. ప్రజా ధనం దోచుకుంటూ పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అశోక్ గజపతి విమర్శించారు. పోలవరం పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయన్నారు. భోగాపురం విమానాశ్రయం కోసం రైతులు భూములు త్యాగం చేస్తే వాటిలో ఐదు వందల ఎకరాల భూములను తగ్గించేశారని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. విద్యార్థులకు కనీసం భోజనం కూడా పెట్టలేని దుస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ని, గంజాయిని తీసుకొచ్చి యువత భవిష్యత్ నాశనం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో క్రీడలను పక్కన పెట్టేడమే కాకుండా క్రీడాకారులను రోడ్డున పడేశారని విమర్శించారు. కానీ విజయనగరంలో మాత్రం స్థానిక ప్రజా ప్రతినిధి క్రీడాకారుడిలాగా జలాసనాలు వేసి ఊరంతా బ్యానర్లు కట్టుకున్నాడని ఆక్షేపించారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని రాష్ట్ర హక్కుల గురించి అడిగే దమ్ము ప్రస్తుత ప్రభుత్వానికి లేదని ఎద్దేవా చేశారు. అయితే, ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి, జైల్లో పెట్టి కక్ష సాధించడం మాత్రం తెలుసని అపహాస్యం చేశారు. అన్నీ తాకట్టు పెట్టడమే పనిగా పెట్టుకుని రాష్ట్రాన్ని ఒక సర్కస్ కంపెనీలాగా చేశారని అశోక్ గజపతి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సైకో పాలన పోయే సమయం వచ్చిందని, కొంతమంది మళ్ళీ జైలుకి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారని, మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడడం ద్వారా అందరి భవిష్యత్‌కీ భరోసా రానుందని ఆయన ఈ సందర్భంగా జోస్యం చెప్పారు.



# ఉండవల్లి చంద్రబాబు నివాసంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

## - ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన భువనేశ్వరి

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉండవల్లిలోనిచంద్రబాబు నివాసంలో శుక్రవారం టిడిపి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు..టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి , పార్టీ నాయకులు తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భువనేశ్వరి కేక్‌కట్ చేసి పార్టీ వేడుకలను జరిపారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు రవి నాయుడు, జస్వంత్, నారా ప్రశాంత్, భువనేశ్వరి 'నిజం గెలవాలి' సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ జాతీయ భావాలతో అభివృద్ధికి పాటుపడిన టిడిపి

## - ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదలకు అభివృద్ధి ఫలాలు అందించిన చంద్రబాబు - పార్టీ ఆవిర్భావ వేడుకల్లో నేతలు



శుక్రవారం పార్టీ జాతీయ కార్యాలయంలోమాట్లాడుతున్న నాయకులు వర్లరామయ్య, షరీఫ్, పార్థసారధి, కంభంపాటి తదితరులు

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ 43వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా శుక్రవారం పార్టీ నేతలు ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ , జాతీయ భావాలతో జాతి అభివృద్ధికి పాటుపడిందన్నారు. కేంద్రంలోనూ, ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించిందని నేతలు పేర్కొన్నారు. రాక్షస పాలనకు, రాజ్యాంగ వ్యతిరేక పాలనలను అంత మొందించి ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు.. సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని అభ్యున్నతి మార్గంలో నడిపించిందన్నారు.. కూడు, గూడు, గుడ్డ నినాదంతో పేదలకు ఎన్టీ ఆర్ అండగా నిలిచారన్నారు.. పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. పేదల అభివృద్ధి అజెండాగా నాడు ఎన్టీఆర్ పార్టీని , ప్రభుత్వాన్ని నడిపించారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తిని, అదే నినాదంతో ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటమే లక్ష్యంగా నడుచుకునే తెలుగుదేశం పార్టీ మరో వసంతంలోకి అడుగుపెట్టటం సంతోషకరమని పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

తెలుగు దేశం పార్టీని నాడు ఏ పరిస్థితుల్లో స్థాపించారో ఇపుడు అదే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు.. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్, జాతీయ అధికార ప్రతినిది కంభంపాటి రామ్మోహనరావు, నూజివీడు టిడిపి అభ్యర్థి కొలుసుపార్థసారధి, నాలెడ్జి సెంటర్ చైర్మన్. జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, సీనియర్ నాయకులు ఎవి రమణ, వేమూరి ఆనంద సూర్య, బుచ్చిరాం ప్రసాదన, వీరంకి వెంకట గురుమూర్తి, మన్నవ సుబ్బారావు, పిల్లి మాణిక్యరావు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి పాప విముక్తి కోసం శిలువపై బలియాగం




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అంబాజీపేట, మార్చి 29, ప్రభాతవార్త :** ప్రభువైన దేవుని కుమారుడు యేసు క్రీస్తు మానవళి పాప విముక్తి కోసం శిలువపై బలియాగం చేశారని ఇరుసుమండ సెయింట్ జోసఫ్ చర్చి ఫాదర్ వినయాగర్, ఫాదర్ ఏసు అన్నారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా అంబాజీపేట మండలం ఇరుసుమండ, అంబాజీపేట చర్చ్‌లలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినయాసాగర్ మాట్లాడుతూ మండుటెండలో శిలువపై వేలాడుతూ క్రీస్తు పలికిన ఏడు మాటలు మానవాళికి ఆశీర్వాదకరంగా ఉన్నాయన్నారు. అనంతరం ఏసు క్రీస్తు శిలువారాధనను ప్రతిబింబించేలా గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో గీతాలాపనలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లి సూర్యారావు, నూకపెయ్యి చిన్న, నాగాబత్తుల సత్యానందరావు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



జస్టిస్ టి మల్లిఖార్జునరావుకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 29, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను దర్శించుకోటానికి శుక్రవారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. నిర్ణీత ఆర్జిత సేవలైన శ్రీ స్వామివారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర సేవల్లో భక్తులు విరివిగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈఓ కెఎస్ రామారావు రద్దీకనుగుణంగా చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మను శుక్రవారం నాడు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లిఖార్జునరావు కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లను చేసి. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మను శుక్రవారం నాడు బదిరిక ఆశ్రమం, జ్యోతిర్మట్ ఉత్తరాఖండ్‌కు చెందిన శ్రీమత్ జ్యోతిష్ పీఠాధిశ్వర్ జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ స్వామి వాసుదేవానంద్ సరస్వతి జి మహారాజ్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ ఇఓ కెఎస్ రామారావు స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదములు స్వామిజీకి అందించారు. పండితులు వేదస్వస్తి పలికారు. ఇఓ కెఎస్ రామారావు స్వయంగా అభివృద్ధి పనులను పరిశీలించారు. అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించడానికి వీలుగా శుక్రవారం నుండి ఇఓ కెఎస్ రామారావు మజ్జిగ పంపిణీ ప్రారంభించారు.

# చిల్లకల్లులో రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలు

**జగ్గయ్యపేట, మార్చి 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లులోని పాలశీతల కేంద్రం ఆవరణలో ఈనెల 30, 31 తేదీలలో రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ అండర్ -17, అండర్ -19 ఇయర్స్ బాలలకు 67వ స్కూల్‌గేమ్స్, పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్స్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వెంకటేశ్వరరావు, గంటా వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా స్కూల్‌గేమ్స్, జెడ్‌పిహెచ్ స్కూలు (చిల్లకల్లు) సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈపోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు 300ల మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు వెల్లడించారు.

# నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి




పార్టీ అభ్యర్థులకు బిఫాంలు అందజేస్తున్న దృశ్యం

**విజయవాడ, మార్చి 29, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో 175 ఎమ్మెల్యే, 25 ఎంపి స్థానాల్లో పోటీచేస్తున్న తమ పార్టీ అభ్యర్థులకు బకెట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ జలీల్ కోరారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 2019కి ముందు అధికారంలో వున్న టిడిపి బిజెపి కూటమి ప్రత్యేక హోదాను రాష్ట్రానికి రాకుండా చేశారని, ప్రస్తుత అధికార వైసిపి ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తుంటే పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికార వైసిపి పార్టీ ఎమ్మెల్యేకి వందకోట్లు, ఎంపికి 400 కోట్లు ఇస్తున్నారని కానీ తమ పార్టీ సామాన్యులకు ఎంపి సీట్లిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక రాజధాని కూడా నిర్మించలేని అధికార పార్టీ 3 రాజధానులు ఎలా నిర్మిస్తుందని సూటిగా ప్రశ్నించారు. కాపులని, బిసిలను, అన్ని కులాలను, ఎస్టీలను ఐక్యం చేస్తామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రాన్ని రెండు కుటుంబాలే పరిపాలిస్తు న్నాయన్నారు. కేంద్రప్రభుత్వం అమరావతి రాజధాని అన్నదని, కడప స్టీల్ ప్లాంట్ ఇవ్వలేదని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తుంటే పోరాడాల్సిన అధికార వైసిపి ప్రభుత్వం మౌనంగా వుందంటూ దుయ్య బట్టారు. అంబేద్కర్ రాజ్యాంగపరంగా కల్పించిన ఓటుహక్కును వినియోగించుకుని క్రైస్తవులను, ముస్లింలను ఊచకోత కోస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులకు బి ఫాంలు అందించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, అభ్యర్థులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో శుక్రవారం నమాజులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మామిడికుదురు, మార్చి 29, ప్రభాతవార్త :** ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ మాసంలోని మూడవ శుక్రవారం నమాజ్ ప్రార్థనలు మండల పరిధిలోని ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడికుదురులోని నస్రుమ్ మినల్లాహ్ షియ్యా మసీదు, సున్నీ జామియా మసీదులలో ప్రార్థనలు జరిగాయి. మత ప్రబోధకులు షబ్బర్ అలీ జైదీ, సాదిక్ అన్వర్ రజ్వీలు రంజాన్ మాసంలోని 18వ రోజు మూడవ శుక్రవారం ప్రార్థనల విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ రోజు చేసే ప్రార్థనలు అల్లా తప్పకుండా ఆలకిస్తాడని వారి కోరికలను తీరుస్తాడని మత ప్రభోదకులు వివరించారు. సూదూర ప్రాంతాల నుండి భక్తులు ఈ నమాజు ప్రార్థనలులో పాల్గొన్నారు. రెండు మసీదులు కూడా భక్తులతో కిటకిటలాడాయి.

అదేవిధంగా మండల పరిధిలోని నగరం, మొగలికుదురు, పెదపట్నం, కొమరాడ, మగటపల్లి గ్రామాల్లో కూడా ప్రతీరోజూ రంజాన్ సందర్భంగా నమాజు ప్రార్థనలు, ఖురాన్ పఠనాలు జరుగుతున్నాయి.

# లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన చిలకలూరిపేట వైఎస్సార్సీనేతలు



శుక్రవారం లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన పల్నాడుజిల్లా చిలకలూరిపేట వైకాపా నేతలు

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలోశుక్రవారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గానికిచెందిన పలువురు వైసిపి నేతలు టిడిపిలో చేరారు.. పార్టీలోచేరిన వారిలో చిలకలూరిపేట వైసిపి మాజీ ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు, మునిసిపల్ వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీనుతోపాటు 10మంది కౌన్సిలర్లు, జడ్పీటిసి, ఇద్దరుసర్పంచ్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా లోకేష్ వీరికి పార్టీ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమి గెలుపునకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో చిలకలూరిపేట ఉమ్మడి 'కూటమి' టిడిపి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు ఉన్నారు.

# కొలిక్కి వచ్చిన టిడిపి అభ్యర్థుల జాబితా

## - అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లే - పలు చోట్ల అసంతృప్తులు - ఇక ఎన్నికల ప్రచారమే

**అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అనంతపురం లోక్ సభ, అనంతపురం అర్బన్ అసెంబ్లీ, గుంతకల్లు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను అధికారికంగా తెలుగుదేశం పార్టీ శుక్రవారం అధికారికంగా ప్రకటించడంతో సస్పెన్స్ వీడింది. జిల్లాలోని 14 శాసన సభ స్థానాలకు రెండు లోక్ సభ స్థానాకలు ఇటు వైసీపీ, అటు టీడీపీలు అభ్యర్థులను ప్రకటించడంతో రెండు పార్టీల అభ్యర్థులు ఎన్నికల గోదాంలోకి దిగనున్నారు. ధర్మవరం శాసనసభ స్థానాన్ని బిజెపి టిడిపి, జనసేన పొత్తులోభాగంగా బిజెపికి కేటాయించగా జిల్లాలో జనసేనకు ఎక్కడా అవకాశం లభించలేదు. అనంతపురం లోక్ సభ స్థానానికి టిడిపి అభ్యర్థిగా హిందూపురం ప్రాంత టీడీపీ నాయకులైన వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన అంబికా లక్ష్మీనారాయణకు టికెట్ కేటాయించారు. అనంతపురం లోక్ సభ స్థానానికి టిడిపి తరుపున మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి తనయుడు జెసి పవన్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. చివరి నిమిషంలో టికెట్ దక్కక పోవడంతో జెసి మద్దతు దారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే స్థానానికి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన కమ్మూరు నాగరాజు, మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు, ప్రొఫెసర్ రాజేష్ తదితరుల పేర్లు బలంగా వినిపించాయి. గ్రాడియేట్ల ఎమ్మెల్సీ స్థానానికి కమ్మురి నాగరాజు మంచి ఓట్లు తెచ్చుకున్నప్పటికీ ఇప్పుడు టికెట్ దక్కలేదు. అనంతపురం అర్బన్‌స్థానానికి టిడిపి అభ్యర్థిగా దగ్గుపాటి ప్రసాద్‌కు టిడిపి టికెట్ దక్కింది. కమ్మ సామాజిక వర్గానికి చెందిన దగ్గుపాటి ప్రసాద్ గతంలో రాప్తాడు మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా పని చేశారు. హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పి పారిశ్రామిక వేత్తగా రాణించారు. గత కొన్నేళ్లుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగాఉన్నప్పటికీ దగ్గుపాటి ప్రసాద్‌కు టికెట్ దక్కడం విశేషం. అనంతపురం అర్బన్ స్థానానికి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పేరు బలంగా వినిపించింది. చివరినిమిషంలో ప్రభాకర్‌చౌదరికి కూడా టికెట్ దక్కలేదు.

# నేడు కంచి కామకోటి పీఠం పర్యవేక్షణలో మఠం శివాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన

**జగ్గయ్యపేట, మార్చి 29, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డునగల ప్రాచీన అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ (మఠం శివాలయం) పునర్నిర్మాణ పనులకు ఈనెల 30వ తేదీ శంకుస్థాపన నిర్వహిస్తున్నట్లు విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి తెలిపారు.సిద్ధాంతితోపాటు ఆలయ భక్తులు, ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీకంచి కామ కోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠమ్ జగద్గురు శంకరాచార్య శ్రీశంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి పీఠం ఆస్థాన సిద్ధాంతి లక్కావఝుల విజయ సుబ్రహ్మణ్యం వారి ఆగమ, వైదిక పర్యవేక్షణలో, ప్రముఖ తాత్వికులు, శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణల ఆశీస్సులతో ఈబృహత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.


# టిడిపిలోకి హీరో నిఖిల్ సిద్ధార్థ



శుక్రవారం లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన హీరో నిఖిల్ సిద్ధార్థ

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** టాలీవుడ్ ప్రముఖ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ నిఖిల్‌కు పార్టీ పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు.

# బస్ షెల్టర్‌ను తొలగించవద్దు: స్థానికుల నిరసన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అంబాజీపేట, మార్చి 29, ప్రభాతవార్త :** మండలంలోని ముక్కాబల లాకుల సమీపంలో ఉన్న బస్సు షెల్టర్‌ను తొలగించవద్దని స్థానికులు అధికారులకు ఫిర్యాదులు చేసి, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన వివాదంలో స్థానిక ఎంపిటిసి సభ్యురాలు వనచర్ల విజయదుర్గ భర్త వెంకట నాగమల్లేశ్వరరావుపై పంచాయతీ కాంట్రాక్ట్ సిబ్బంది పీడబ్ల్యూడీ ట్యాంకు వాచర్ కొప్పిశెట్టి సూర్య శివదుర్గా ప్రసాద్ శుక్రవారం దాడి చేశాడని స్థానికులు తెలిపారు. బస్ షెల్టర్‌ను కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారని తక్షణమే అడ్డుకోవాలంటూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, కొత్తపేట ఆర్డీఓ, మండల అధికారులకు గతంలో వినతి పత్రాలను అందించామన్నారు. దాంతో బస్సు షెల్టర్ ప్రాంతంలో ఆర్ఐ, వీఆర్వోలు వచ్చి విచారణ చేపడుతున్న సమయంలో స్థానికుల మధ్య వివాదం తలెత్తడంతో ఎంపిటిసి భర్త కాల్ చేశారన్నారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను నమోదు చేసుకున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి బస్ షెల్టర్ను కూల్చకుండా నిలుపుదల చేయాలని స్థానికులు అధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

30-3pg7exHMNWJQE f.qxd:30-3pg7exHMNWJQE f.qxd 01/01/01 7:26 AM Page 1



# సీమలో వేడి పెంచుతున్న అధినేతల ప్రచారాలు

## - సిఎం జగన్, చంద్రబాబుల మధ్య డైలాగ్‌వార్

**కడప బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త:** రాయలసీమను వేదికగా చేసుకుని సీఎం జగన్, మాజీ సీఎం చంద్రబాబునాయుడులు శ్రీకారం చుట్టిన ఎన్నికల ప్రచారాలు రోజురోజుకు వేడి పెంచుతున్నాయి. ఇద్దరు నేతల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఒకరిపై మరొకరు తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. దీంతో ఎన్నికల వర్గం వేడి పుట్టిస్తోంది. ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కడప జిల్లా నుండి ఎన్నికల శంఖారావం పూరించారు. ఇడుపులపాయ నుండి బస్సుయాత్ర ప్రారంభించారు. ఆరోజు ప్రొద్దుటూరులో మేమంతా సిద్ధం పేరుతో తొలి బహిరంగ సభ నిర్వహించారు. మొదటిరోజే సీఎం జగన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో సీఎం జగన్మోహన్‌రెడ్డి బస్సుయాత్ర సాగుతోంది. వైఎస్‌ఆర్‌సీపీకి రాయలసీమ పెట్టని కోటలా ఉంది. పార్టీ ఆవిర్భావం నుండి సీమ ప్రజలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఆదరిస్తున్నారు. ముఖ్యంగా 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీ క్లీన్ స్వీప్ చేసింది. రాయలసీమలోని నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలో ఒక్క ఎంపీ సీటు కూడా టీడీపీ గెలవలేదు. ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 52 అసెంబ్లీ స్థానాలకు గాను 49స్థానాలను వైఎస్‌ఆర్‌సీపీ కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఈ సారికూడా అదే స్థాయిలో సత్తా చాటాలని జగన్ ప్రయత్నిస్తున్నారు. అయితే గత ఫలితాలను పునరావృతం కావడం ఈసారి అంత సులభం కాదు. పేదల అభ్యున్నతి, వారి సంక్షేమమే తమ అజెండా అంటూ సీఎం ప్రచారంలో దూసుకుపోతున్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఇచ్చిన ఉద్యోగాలు, రైతులను ఏ విధంగా ఆదుకున్నారన్నది కూడా సభల ద్వారా ప్రజలకు వివరిస్తున్నారు. మళ్లీ తమకే అధికారం అందించాలని, పొరపాటు జరిగితే పథకాలు ఆగిపోతాయని ప్రజలకు గుర్తు చేస్తున్నారు. చంద్రబాబు కూడా అదే స్థాయిలో ఎన్నికల ప్రచార జోరును కొనసాగిస్తున్నారు. గత బుధవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మదనపల్లెలో ప్రజా సంకల్పయాత్ర పేరుతో బహిరంగ సభ నిర్వహించి ఎన్నికల సంగ్రామానికి శంఖారావం పూరించారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో చంద్రబాబునాయుడు ప్రచారం సాగుతోంది. గత ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని చూసిన చంద్రబాబు ఈసారి సొంత జిల్లా చిత్తూరుతో పాటు మిగిలిన సీమ జిల్లాల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని పట్టుదలతో మరింత కసిగా ప్రచారం చేస్తున్నారు. బాబు సభలకు జనం భారీగా వస్తుండడంతో మరింత జోష్‌తో ముందుకు వెళ్తున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ మరింత ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన మద్యం, ఇసుక పాలసీని లక్ష్యంగా చేసుకుని పదునైన విమర్శలు చేస్తున్నారు. ఉద్యోగులకు, మహిళలకు హామీల వర్షం కురిపిస్తూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని భరోసా కల్పిస్తున్నారు. జగన్, బాబుల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. సీమ జిల్లాల్లో రెడ్డి సామాజికవర్గం ప్రాబల్యం అధికంగా ఉన్నప్పటికీ ఒకట్రెండు మాత్రం టీడీపీ కులాల వారే అధికారంగా ఉన్నారు. రెండు పార్టీలు సీట్లను నామమాత్రంగానే కేటాయించారు. రాష్ట్రంలో రోజురోజుకు ఎండ వేడితో పాటు ఎన్నికల ప్రచారం మరింత వేడిని పెంచుతోంది.

## చీపురుపల్లి టిడిపిలో పెల్లుబికిన నిరసన

### జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన నాగార్జున

**గరివిడి (విజయనగరంజిల్లా), మార్చి 29 ప్రభాతవార్త:** చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియోజకవర్గ ఇన్‌చార్జి కిమిడి నాగార్జునకు టిక్కెట్టు అదిష్టానం కేటాయించకపోవడంతో నాగార్జున జిల్లా అధ్యక్ష బాధ్యతలు, నియోజకవర్గ ఇన్‌చార్జి పదవికి రాజీనామాలు చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం చీపురుపల్లిలో గల ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తన రాజీనామా నిర్ణయాన్ని వెల్లడించారు. పార్టీని నమ్ముకుని ఐదేళ్ళు పోరాటం చేసి, పార్టీ బలోపేతానికి ప్రయత్నించిన తనకు అదిష్టానం క్షవరం చేసిందని ఆవేదన ఆయన వ్యక్తం చేశారు. నాగార్జునతో పాటు నియోజకవర్గ పరిధిలో గల గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం, గుర్ల మండలాల టీడీపీ అద్యఓఉలు సారేపాక సురేష్‌కుమార్, రౌతు కామునాయుడు, తాడ్డె సన్యాసినాయుడు, చనమల మహేష్, జిల్లా బీసీ సెల్ అద్యఓఉడు మాజీ ఎంపిపి పైల బలరాం, దన్నాన రామచంద్రుడు తదితరులు పార్టీ పదవులకు రాజీనామా చేశారు. వీరితో పాటు అనేక మంది నాగార్జున వెంటే నడుస్తామని వెల్లడించారు. కాగా నాగార్జున మాట్లాడుతూ త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని కిమిడి స్పష్టం చేశారు. తన పెదనాన్న, కిమిడి కళావెంకటరావుకి మద్దతు విషయంలో తాను దూరంగా ఉంటానన్నారు. ఐదేళ్ళ పార్టీ బాధ్యతలు నిర్వహించిన తనకు పార్టీ గుర్తించక పోవడం బాధగా ఉందన్నారు. కళావెంకటరావు ఎచ్చెర్లలో పోరాటం చేశారు.

తాను చీపురుపల్లిలో చేశానంటూ తన పదవులకు రాజీనామా చేశానంటే పెదనాన్నకు మద్దతు ఇస్తానని ఎలా చెప్పగలమన్నారు.



సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

# తాడేపల్లి ప్యాలెస్ బద్దలు కొట్టి జగన్‌ను తరిమేందుకు ప్రజలు సిద్ధం !

## కావలి ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు

**కావలి (నెల్లూరు), మార్చి 29 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో తాడేపల్లి ప్యాలెస్‌ను బద్దలు కొట్టి జగన్‌ను తరిమేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరికలు చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణ ట్రంకురోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం మండుటెండలో జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు తనదైన శైలిలో జనాన్ని ఉత్సాహపరుస్తూ జగన్‌పై అవినీతి ఆరోపణాస్త్రాల్ని సంధించారు. ఒక వైపు ఉక్కపోస్తున్నా మండుటెండలో తరలివచ్చిన జనాన్ని చూసి కావలి జనసముద్రం ఉప్పొంగిదంటూ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. రాష్ట్ర ప్రజానీకం మే 13న రౌడీయిజానికి చెల్లుచీటి చెబుతున్నారన్నారు. జూన్ 4న రాక్షస రౌడీ పాలన అంతంతో పాటు తాడేపల్లి ప్యాలెస్‌ను ప్రజానీకం బద్దలు కొడుతుందన్నారు. కావలి ఎమ్మెల్యే వైసిపి అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మన టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డే సరైన మొగుడన్నారు. అందరివాడు, అజాతశత్రువు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆయన రాకతో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులందరూ గెలుస్తున్నారన్నారు. కావలి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా చేసి పెట్టుబడులు వెనక్కి వెళ్లే విధంగా సర్వనాశనం చేశాడన్నారు. అభివృద్ధి గాలికొదిలేసి అరాచక పాలన సాగించారన్నారు.

**యువతకు పెద్దపీట వేస్తా...**

తెలుగుదేశాన్ని ఆదరించి గెలిపించిన వెంటనే ఈ రాష్ట్రంలో యువతకు పెద్దపీట వేస్తానని అనడంతో సభలో యువకులు కేరింతలు కొట్టారు. జాబ్ రావాలంటే బాబు రావాలన్నారు. తెలుగుదేశం హాయాంలో విద్యా వ్యవస్థను తేజోమయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. త్రిపుల్ ఐటి, ఐఎస్‌బి వంటి మేటి విద్యాసంస్థల్ని తీసుకొచ్చిన ఘనత తనదేనన్నారు. ఎన్టీఆర్, తన పాలనలో 12 డిఎస్సీలు వేశామన్నారు. జగన్ ఎన్ని డిఎస్సీలు వేశారో మీరే చెప్పాలని కోరారు. పెద్దపెద్ద ఉద్యోగాలను జగన్ అమ్ముకునే స్థితికి దిగజారాడన్నారు. పెత్తందార్లకు, బడా బాబులకు న్యాయం చేసిన పెద్ద మనిషి జగన్‌రెడ్డి అన్నారు. బడుగు, బలహీన వర్గాలను అదఃపాతాళానికి తొక్కారన్నారు. ప్రతిభ ప్రాతిపదికన పేదోళ్లకు పెద్దపెద్ద ఉద్యోగాలు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఒక్క రూపాయి భారం లేకుండా మొత్తం కాలేజిలకు ఫీజు చెల్లించి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా చేసే బాధ్యత తనదేనన్నారు. హైదరాబాద్‌ను పెద్ద స్థాయిలో తీర్చిదిద్దిన ఘనత టిడిపిదేనన్నారు. ప్రతి పట్టణంలో హైటెక్ కార్యాలయాలు నిర్మించి ప్రపంచ మేటి సంస్థలతో అనుసంధానం చేసి ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పిస్తానన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజల ఆర్థిక స్థితిగతులపై దెబ్బకొట్టిన వ్యక్తి జగన్ అన్నారు. మహిళలకు రక్షణ కరవైందన్నారు. 10 రూపాయలు ఇచ్చి వంద రూపాయలు వసూలు చేస్తున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 9 సార్లు కరెంటు చార్జీలు పెంచారన్నారు. పెట్రోలు, డీజల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయన్నారు. జగన్‌రెడ్డి మాత్రం విలాసవంతమైన భవనాలలో వున్నాడన్నారు. పేదోళ్లను ఆదుకోలేదన్నారు. అన్ని వర్గాలకు అండగా వుంటానన్నారు. వాలంటీర్ వ్యవస్థ కొనసాగిస్తామన్నారు. రాజకీయాలు చేసే వాలంటీర్లకు మాత్రం తగిన శాస్తి వుంటుందన్నారు. వాలంటీర్ల అభ్యున్నతికి కూడా పాటుపడతామన్నారు. జగన్‌రెడ్డి పాలనలో బాబాయితో సహా ఎంతో మందిని పొట్టనపెట్టుకున్నారన్నారు. ఎదురు తిరిగితే పోలీసులు, సిబిసిఐడి చేత అరెస్ట్ చేయించడం, జైలులో వేయించడం, చంపేందుకు కూడా వెనుకాడరన్నారు. రైతుల్ని ఆదుకుంటానన్నారు. ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీరు అందిస్తానన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఆదుకుంటానన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించింది తెలుగుదేశమేనన్నారు. ప్రజల్ని చైతన్యవంతం చేసేందుకే ప్రజాగళం సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సైకో జగన్‌రెడ్డిని తరిమికొట్టాలన్నారు.

**కావలిలో పిల్ల సైకో...**

కావలిలో వైసిపి అభ్యర్థి ప్రతాప్‌రెడ్డి ఓ పిల్ల సైకో అని ఇతని అరాచకాలు అంతాఇంతా కాదని చంద్రబాబు తెలిపారు.

## జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి: చంద్రబాబు

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** వింజమూరు దద్దరిల్లుతోందని,, ఉదయగిరిలో సైకిల్ దూసుకుపోతుంది , ఎవర్నా అడ్డం వస్తే తొక్కుంటూ వెళ్లిపోండి..అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. ప్రజల్ని చైతన్యం చేయటం కోసం మీ అందరిలో ఉండే ఆవేదన, బాధ అర్థంచేసుకుని కార్యోన్ముఖులను చేయటం కోసం నేను వచ్చానని చంద్రబాబు అన్నారు.. శుక్రవారం రాత్రి ఉదయగిరిలో ఆయన ప్రసంగించారు.. రాష్ట్ర దశ, దిశను వచ్చే ఎనినకలు మార్చబోతున్నాయని తెలిపారు.. ఫ్యాన్‌కు తుక్కుతుక్కు చేసి పడేయటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఒక్క చాన్స్ అన్నారని, నెత్తిమీద చేయి పెట్టాడని, బుగ్గలు నిమిరారని, ఇపుడు గుద్దుడే గుద్దుడు ఎవరికీ మినహాయింపులు లేవని స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగాలు లేవని, రానున్నఎన్నికల్లో ఫ్యాన్‌ను ముక్కలు చేసేది యువతే అని అన్నారు. మీ జీవితాలతో జగనప్ ఆడుకుంటున్నారని దుయ్యబట్టారు.

# మంచినీటిని ఇతర అవసరాలకు వాడొద్దు

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

విజయవాడ, మార్చి29, ప్రభాతవార్త ప్రతినిధి: మంచినీటిని ఇతర అవసరాలకు వినియోగించవద్దని ప్రజలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) డాక్టర్ కెఎస్ జవహరరెడ్డి కోరారు. మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇందుకోసం భారీగా నిధులు కేటాయించిందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు మంచినీటి అందించేందుకు పలు ప్రత్యామ్నయ మార్గాలను చేపట్టిందన్నారు. ఆ మేరకు అన్ని స్థాయిల స్థానికసంస్థలకు ఆదేశాలు అందాయన్నారు. బోర్లు బాగుచేయడం, కొత్త బోర్లు వేయడం, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. ఈ అంశాలపై ఆయన మీడియాకు వివరిస్తూ ప్రభుత్వం నీటి ఎద్దడి రానివ్వదన్నారు. దీనిపై అన్ని స్థాయిల అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ఇదే సందర్భంలో ప్రజలు కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలన్నారు. మంచినీటి వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు. మంచినీటికి ఇబ్బంది లేకుండా తగిన చర్యల తీసుకోవాలన్నారు. సమస్య తీవ్రంగా ఉన్న ఆవాస ప్రాంతాలకు ట్యాంకర్లుతో నీటిని సరఫరా చేసే విషయం నిర్లక్ష్యం చేయవద్దని అధికారులను ఆదేశించినట్లు వివరించారరు..మంచి నీటికి ఇబ్బంది అనే సమస్య రాకూడదన్నారు. ఇందుకోసం సిద్ధం చేసిన యాప్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. బెంగుళూరులో తలెత్తిన మంచినీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని వాహనాలు, ఇళ్ళు శుభ్రం చేయడానికి, మొక్కలకు మంచినీటిని వాడొద్దని తెలిపారు.

# మే నెలలోనే విసిల నియామకాలు పూర్తి!

## లోక్‌సభ ఎన్నికల పోలింగ్ అనంతరం సెర్చ్ కమిటీల ఏర్పాటు

## యూనివర్సిటీ నామినీలు కూడా విసి పోస్టుకు దరఖాస్తు

## దాంతో సెర్చ్ కమిటీల ఏర్పాటును వాయిదా చేసిన సర్కార్

### 10 విసి పోస్టులకు 1382 దరఖాస్తులు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతుల(వీసీ) నియామకం మే నెలాఖరులోగా పూర్తి చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించినప్పటికీ.. ఈ నెలలో వచ్చిన సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌తో ఎన్నికల కోడ్ మూలంగా ప్రక్రియ ఆగిపోయింది. తెలంగాణలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉన్నందున.. పోలింగ్ ముగిసిన తరువాత సెర్చ్ కమిటీలను ప్రభుత్వం ప్రకటించనుంది. అనంతరం సెర్చ్ కమిటీ తమ పనిని ముగించి ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సిఫారసు చేసిన అనంతరం వాటిని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కి పంపించనుంది. మే 24తో వీసీల కాలపరిమితి ముగియనుంది. ఈ నేథ్యంలో మే 24 లోపుగాని లేదంటే.. మే నెలాఖరు నాటికి వీసీల నియామకాన్ని పూర్తి చేయడానికి రాష్ట్ర సర్కార్ కసరత్తు చేస్తోంది.

**మే 13 తరువాత సెర్చ్ కమిటీల ఏర్పాటు..**

వీసీల నియామకం కోసం ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సెర్చ్ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటారు. సెర్చ్ కమిటీలో యూనివర్సిటీకి చెందిన నామినీ ఒకరు, యూజీసీకి చెందిన నామినీ ఒకరు, ప్రభుత్వ నామినీ ఒకరితో.. మొత్తం ముగ్గురు సభ్యులు ఉంటారు. సెర్చ్ కమిటీల్లో ప్రభుత్వ నామినీగా.. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న వారే కొనసాగుతారు. ఇక యూజీసీ నామినీలను ఏర్పాటు చేయాలని కోరుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ)కి రాష్ట్ర ప్రభుత్వం లేఖలు రాయాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం తరపున ఇప్పటికే యూజీసీకి లేఖలు రాయగా.. ఏ యూనివర్సిటీకి .. యూజీసీ నామినీ ఎవరనేది ఇప్పటికే ప్రభుత్వానికి సమాచారం పంపించినట్టు తెలిసింది. ఇక మిగిలింది.. యూనివర్సిటీల నామినీల ఎంపిక. వర్సిటీ నామినీల ఎంపిక కోసం ఇప్పటికే 10 యూనివర్సిటీల ఈసీ మీటింగ్స్‌ని కూడా పూర్తి చేశారు. వాటిలో వర్సిటీ నామినీలను కూడా ప్రభుత్వానికి సమర్పించారు. సమస్య ఇక్కడే వచ్చింది. యూనివర్సిటీ నామినీగా పేర్లను పంపించిన వారు కూడా వీసీ పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆయా యూనివర్సిటీల నుంచి వర్సిటీ నామినీలను మార్చి పంపించాలని ప్రభుత్వం యూనివర్సిటీలకు లేఖలు రాసింది. యూనివర్సిటీల నుంచి నామినీల పేర్లు ప్రభుత్వానికి వచ్చాయి. వర్సిటీ నుంచి నామినీలుగా పేర్లు ఉన్న వారు కూడా వీసీ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న విషయాన్ని ప్రభుత్వానికి చెప్పకపోవడంతో.. వారిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు సీరియస్ అయినట్టు తెలుస్తోంది. వీసీ పోస్టుకు నామినీలు కూడా దరఖాస్తు చేసుకోవడంతో సెర్చ్ కమిటీల ఏర్పాటును వాయిదా వేసింది సర్కార్. ఇప్పుడు ప్రక్రియను కొనసాగించడానికి ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. దీంతో మే 13న తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత సెర్చ్ కమిటీలను ప్రభుత్వం నియమించనుంది. సెర్చ్ కమిటీలు ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సమర్పించనుంది.

**మూడు పేర్లను ప్రతిపాదించనున్న సెర్చ్ కమిటీలు..**

వీసీల నియామకం కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. 10 యూనివర్సిటీల్లో వీసీల పోస్టులకు 1382 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ పోస్టుకు 208 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా సుమారు 280 మందికిపైగా ప్రొఫెసర్లు వీసీల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఉస్మానియాకి 193, కాకతీయ 149, పాలమూరు 159, మహాత్మాగాంధీ 157, శాతవాహన 158, తెలంగాణ యూనివర్సిటీ 135, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 66, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 208, జేఎన్‌టీయూ హెచ్ 106, జేఎన్ఏఎఫ్ఏకి 51 దరఖాస్తులు కలిపి మొత్తం 1382 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్రూటీని నిర్వహించిన అనంతరం.. వారిలో అర్హత ఉన్న వారి లిస్టును విద్య శాఖ ఉన్నతాధికారులు ఫైనల్ చేస్తారు. అర్హత ఉన్న లిస్టును ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీ పరిశీలించి.. వారిలో నుంచి ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. సెర్చ్ కమిటీ సిఫారసు చేసిన పేర్లతో గవర్నర్‌కి ప్రభుత్వం ప్రతిపాదనలను పంపుతుంది. ప్రభుత్వం నుంచి గవర్నర్‌కి పంపిన లిస్టులోని ముగ్గురి పేర్లలో ఒకరిని వీసీగా నియమిస్తూ గవర్నర్ ప్రకటించిన అనంతరం.. ప్రభుత్వం వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయనుంది.

# రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలి

## నేడు 11 వామపక్షాల సదస్సు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని వామపక్ష పార్టీలు ప్రజలకు విజ్ఞప్తి చేశాయి. కేంద్రంలోని బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా నేడు(శనివారం) 11 వామపక్ష పార్టీలు రాష్ట్ర సదస్సును నిర్వహించనున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని 11 వామపక్ష పార్టీల నేతలు.. తమ్మినేని వీరభద్రం(సీపీఎం), కూనంనేని సాంబశివరావు(సీపీఐ), పోటు రంగారావు(సీపీఐఎంఎల్‌మాస్‌లైన్), సాదినేని వెంకటేశ్వరరావు (సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), జేవి చలపతిరావు(సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ), గాదగోని రవి(ఎంసీపీఐ(యు)), ప్రసాదన్న (సీపీఐఎంఎల్), రమేష్ రాజా(సీపీఐఎంఎల్ లిబరేషన్), జానకి రాములు(ఆర్ఎస్‌పీ), సీహెచ్ మురహరి(ఎస్‌యూసీ(సీ), బి సరేందర్‌రెడ్డి(ఫార్వర్డ్‌బ్లాక్ )లు విమర్శించారు. బీజేపీ మతోన్మాదంతో ప్రజల దృష్టిని పక్కదోవ పట్టిస్తోందని మండిపడ్డారు.

బీజేపీ మతోన్మాద విధానాలను ముందుకు తెస్తోందని.. నియంతృత్వ విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రల్లోని గవర్నర్ వ్యవస్థను తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటూ ఆయా ప్రభుత్వాలను పడగొడుతోందని వామపక్ష పార్టీల నేతలు మండిపడుతున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈడీ, ఐటీ దాడులతో ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని, రాజ్యాంగ విరుద్ధంగా పౌరసత్వ సవరణ చట్టం-2019(సీఏఏ)ను తెచ్చిందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, మతోన్మాద, కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ నేడు హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్టు 11 వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీలు ప్రకటించాయి.

# టెట్‌కు 13,163 దరఖాస్తులు

## కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ

## ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరణ

## మే 20 నుంచి జూన్ 3 వరకు పరీక్షలు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024కి సంబంధించి ఈ నెల 27 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 13,163 దరఖాస్తులు వచ్చినట్టు టెట్-2024 కన్వీనర్ రాధారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు పేపర్-1కి 5030, పేపర్-2కి 6817 దరఖాస్తులు రాగా.. రెండింటికి 1316 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. మొత్తంగా శుక్రవారం సాయంత్రం వరకు 13,163 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. అయితే ఫీజు చెల్లించిన వారు 13,551 మంది ఉన్నట్టు పేర్కొన్నారు. శుక్రవారం ఒక్క రోజు పేపర్-1కి 152, పేపర్-2కి 234 దరఖాస్తులు కాగా.. రెండింటికి 44 దరఖాస్తులు రాగా మొత్తం 430 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం 469 మంది ఫీజు చెల్లించారు. దరఖాస్తులను ఈ నెల 27 నుంచి స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 10 వరకు స్వీకరించనున్నారు. ఈ నెల 22న టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. టెట్ పరీక్షను మే 20 నుంచి జూన్ 3 వరకూ కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. టెట్-2024 ఫలితాలను జూన్ 12న విడుదల చేయనున్నట్టు ప్రకటించింది.

## సీట్ల కేటాయింపులో న్యాయం చేయాలంటూ

# ఢిల్లీలో మాదిగల నిరసన ప్రదర్శన

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల సీట్ల సర్దుబాటు విషయంలో మాదిగలకు అన్యా యం చేస్తు న్నదని ఆరోపిస్తూ తెలం గాణ మాదిగ సంఘాల నాయకులు, కార్య కర్తలు శుక్రవారం ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్య కర్తలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.



ఎఐసిసి కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న మాదిగలు

ఈ సందర్భంగా మాదిగ సంఘాల నాయకులు వరప్రసాద్, సురేందర్ సన్నీ, చంద్రశేఖర్, ఉపేందర్, గోవిందరావు మాట్లాడుతూ పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ సీటు అధిష్టానం మార్చి గజ్జల కాంతంకు కేటాయించాలని, అలాగే వరంగల్ ఎంపి సీటు, కంటోన్మెంట్ అసెంబ్లీ సీటు మాదిగలకు కేటాయించాలని, కంటోన్మెంట్ సీటు పిడమర్తి రవికి ఇవ్వాలని డిమాండ్ చేశారు 18 లక్షల మంది ఉన్న మాలలకు కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు కేటాయించి, 80 లక్షల మంది ఉన్న మాదిగలకు తక్కువ సీట్లు కేటాయించడం అన్యాయమన్నారు. తక్షణమే ఎఐసిసి అధిష్టాన వర్గం మాదిగలకు న్యాయం చేయాలన్నారు.

# రాష్ట్రంలో జోరుగా వాహనాల రిజిస్ట్రేషన్లు

## కొత్త కోడ్‌లను కేటాయిస్తున్న రవాణా శాఖ అధికారులు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త :** తెలంగాణలో వాహనాల రిజిస్ట్రేషన్లు జోరుగా సాగుతున్నాయి. ఇటీవలి కాలంలో కొత్త వాహనాల కొనుగోలు భారీగా పెరిగింది. తెలంగాణలో ఇప్పటికే బైకులు, కార్లు, లారీలు, ఆటోలు, ట్రాలీలు ఇలా అన్ని రకాలు కలిపి 1.50 కోట్ల వాహనాలు ఉన్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే దాదాపు 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి. తెలంగాణలో ఇవి తిరుగుతున్నప్పటికీ పాత వాహనాల రిజిస్ట్రేషన్లకు కొత్త నిబంధనలు వర్తించకపోవడంతో ఆయా వాహనాల యజమానులు వాటిని ఏపీ పేరుతోనే కొనసాగిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 ఏళ్లపాటు రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్లను అప్పటి ప్రభుత్వ నిర్ణయం మేరకు టీఎస్‌గా చేసింది. అయితే, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో టీఎస్ బదులు టీజీగా మార్చేందుకు క్యాబినెట్ ఆమోదం మేరకు రవాణా శాఖ అధికారులు టీజీగా మార్పులు చేశారు. తాజాగా అమలులోకి వచ్చిన కొత్త కోడ్‌లను వాహనదారులకు కేటాయిస్తున్నారు. రవాణా శాఖ అధికారుల సమాచారం ప్రకారం... రాష్ట్రవ్యాప్తంగా రోజుకు దాదాపు 10 వేల కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. వీటికి తెలంగాణ రవాణా శాఖ అధికారులు జిల్లాల వారీగా కొత్త కోడ్‌లను కేటాయిస్తున్నారు. వీటి ప్రకారం...ఆంగ్ల ఆల్ఫాబెట్ ఆదిలాబాద్ కోడ్ టీజీ 01 గా, కరీంనగర్ టీజీ 02గా, హనుమకొండ టీజీ 03గా, ఖమ్మం కోడ్ టీజీ 04గా ఉంది. అలాగే, నల్గొండ కోడ్ 05గా, మహబూబ్‌నగర్ 06, రంగారెడ్డి టీజీ 07, మేడ్చల్ టీజీ 08గా ఉంది. ఇక రాజధాని హైదరాబాద్‌లో ప్రతీ రోజూ భారీ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని రవాణా శాఖ అధికారులు హైదరాబాద్‌కు టీజీ 09, 10, 11, 12, 13, 14 కోడ్‌లను కేటాయించారు. సంగారెడ్డి కోడ్ జీటీ 15, నిజామాద్ టీజీ 16, కామారెడ్డి కోడ్ టీజీ 17, నిర్మల్ టీజీ 18, మంచిర్యాల టీజీ 19, కుమురం భీం టీజీ 20గా ఉంది. జగిత్యాల టీజీ 21గా కొనసాగుతోంది. వరంగల్ టీజీ 24, జయశంకర్ భూపాలపల్లి టీజీ 25, మహబూబాబాద్ టీజీ 26గా కొనసాగుతుండగా, జనగాం టీజీ 27, భద్రాద్రి కొత్తగూడెం టీజీ 28, సూర్యాపేట టీజీ 29, యాదాద్రి భువనగిరి టీజీ 30గా ఉంది. నాగర్‌కర్నూల్ కోడ్ టీజీ 31, వనపర్తి కోడ్ టీజీ 32, చివరగా గద్వాల్ జిల్లా వాహనాల రిజిస్ట్రేషన్‌కు కొత్త కోడ్‌గా టీజీ 33 పేరుతో రవాణా శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు.

# మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్



జోగిపేటలో నిర్వహించిన బిఆర్ఎస్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

## స్వార్థపరులే పార్టీని వీడుతున్నారు

## వంద రోజుల పాలనతో విసిగిపోయిన ప్రజలు

## పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటాం: మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

**జోగిపేట, మార్చి 29, ప్రభాతవార్త:** మోసపూరితమైన, అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయటం చేతకాక వందరోజుల్లోనే ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని అసెంబ్లీ మాజీ సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవాం జోగిపేటలో నిర్వహించిన అందోలు నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్‌ను ఓడించటం చేతకాక అలవికాని హామీలిచ్చారని, ఆ హామీలను ఎట్లా అమలు చేయాలో వారికి తెలియటంలేదని విమర్శించారు. అధికారం చేపట్టగానే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్‌రెడ్డి, వందరోజులు దాటుతున్నా ఇంకా ఎందుకు రుణమాఫీ చేయటంలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో రైతులకు కష్టాలు మొదలయ్యాయన్నారు. బూటకపు హామీలతో తెలంగాణ ప్రజానీకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. ఇకపోతే కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాలకోసం పార్టీని వీడుతున్నారని, అలాంటివారితో పార్టీకి జరిగే నష్టమేమీ లేదని స్పష్టం చేశారు. తమది ఉద్యమ పార్టీ అని, తెలంగాణ కోసం ఉద్యమం చేసిన నిజమైన ఉద్యమకారులు ఇంకా తమ పార్టీలోనే ఉన్నారని, వారే తమ పార్టీ బలమని ఆయన పేర్కొన్నారు. ఇకపోతే జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులిద్దరూకూడా ఇప్పటికే పార్లమెంటు సభ్యులుగా గతంలో ఉన్నప్పటికీ ఈప్రాంత అభివృద్ధికి చేసిందేమీలేదన్నారు. తమ పార్టీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపిస్తే బోధన్, బాన్సువాడ, అందోలుల మీదుగా రైల్వేలైను ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు జహీరాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీలో కొనసాగుతున్నానని, తాను ఇక్కడి స్థానికుడినని, తనను గెలిపిస్తే ప్రధానంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనపైన దృష్టి పెట్టడంతోపాటు జహీరాబాద్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టి వంద రోజులుకూడా కాకముందే రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్మెన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, మాజీ డిసిసిబి జిల్లా ఉపాధ్యక్షులు పి.జైపాల్‌రెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కాశీనాథ్, లింగాగౌడ్, ఎంపిపి బాలయ్య, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14